
ఆంధ్రసచిత్రవార
పత్రిక

13-5-66




Roopkala
రేఖా & మురళీ ఆర్ట్స్
పద్మనాభం
పొట్టి ప్లీడరు
రచన భమిడిపాటి రాధాకృష్ణ
సంగీతం కోదండపాణి...
స్టూడియో ప్రసాద్
వాహినీ రిలీజ్
దర్శకత్వం K హేమాంబరధరరావు * నిర్మాత B పురుషోత్తం.
VIJAVA

ఉత్తరాలు

కథలు

'మలుపు తిరిగింది' కథలో మాధవ్ ఎమ్. ఏ ఫస్టు క్లాసులో, యూనివర్సిటీ ఫస్టు వచ్చినట్లు వ్రాసేరు. కాని రీసెర్చికి అప్లయిచేస్తే ప్రొఫెసరు తరమినట్లుగా వ్రాసేరు. యూనివర్సిటీ ఫస్టువచ్చిన వాళ్ళకే రీసెర్చిలో సీటు దొరక్కపోతే ఇంకెవరికి దొరుకుతుంది. వ్రాయడములో పొరపాటయినా అవవచ్చు. లేకపోతే వ్రాసేటప్పుడు ఆలోచించకుండా ఏదో విధముగా కథ అని వ్రాసి అయినా వుండవచ్చు లేదా డిగ్రీల విషయము, యూనివర్సిటీ విషయము తెలియకపోయి యుండవచ్చును.

శ్రీశాంతి (జె కె. పూర్)

* రచయిత అశోక్ ప్రస్తుతం అనంతపూర్ కళాశాలలో లెక్చరర్ గా ఉంటున్నారు। సం॥

* * *

1—4—66పత్రికలో 'కరివేపాకు' కథ గురించి, జె. గోవిందచౌదరిగారు (బళ్ళారి) వ్రాసిన ఉత్తరం చదివిన తర్వాత ఈ ఉత్తరం రాయాలి అనిపించింది. కేవలం సాహిత్యభావం గురించే ఆయన కథలు చదువుతా రనుకుంటాను. కరివేపాకులోవున్న రుచీ ఆరోగ్యం సంగతి ఆయనకు తెలియదని అనుకుంటాను.

శ్రీరంగం శివాజి (నాగపూర్)

* * *

'పిచ్చుకగూడు' అనే కథ చాలాబాగుంది.

పి. హెచ్. కాంత (బొంబాయి)

సీరియల్

కరుణ సీరియల్ మొదటినుంచి చాలా రసవత్తరంగా నడిపిస్తున్నారనడంలో సందేహంలేదు కాని రచయిత రాసిన లేక కల్పించిన కొన్ని యూనివర్సిటీకి సంబంధించిన విషయాలు, సంఘటనలు చదివిన తరువాత ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేకపోయాను.

మిగతా విషయాలు ఎలా ఉన్నా విద్యార్థుల విషయంలో రచయిత వ్రాసిన కొన్ని సంగతులు అసహజంగా ఉండి, యూనివర్సిటీతో పరిచయంలేని పాఠకులకు యూనివర్సిటీ విద్యార్థులమీద సదభిప్రాయాన్ని కల్గించేలాలేవు. ఎవరైనా ఆడవాళ్ళు హాస్టలుకు వచ్చినపుడు ఎవరా అన్న కుతూహలంతో చూడడం సాధారణంగా జరిగే విషయమే. అంతేకాని వాళ్ళు వెళ్ళిన తరువాత అమాంతంగా గదిలోకి చొరబడి వాళ్ళకున్న బంధుత్వం తెలియకుండానే, ఉన్న బంధుత్వాన్ని చెబుతున్నా కూడా అసభ్యంగా ప్రవర్తించినట్లు చిత్రించడం చాలా అసహజంగా ఉండడమే కాకుండా, సాధారణంగా అలాగే జరుగుతుంది కాబోలు అనిపించేలాఉంది. ఇలాంటివి చాలా అసాధారణంగా జరిగే విషయాలు అసలు జరగవనే కూడా చెప్పవచ్చు. చాలా కొద్ది కాలంలోనే 'ఏరా' అని పిలిచే స్నేహితులు యూనివర్సిటీలో మన్మథకి ఏర్పడ్డం కొంచెం ఆశ్చర్యం కలిగిస్తుంది.

చాలా చిన్న విషయమైనా ఇంకో విషయం కూడా వ్రాయదల్చుకున్నాను మెస్సు బెల్లు ఇవ్వగానే (ఇప్పుడు బెల్లు ఇవ్వడమనే పద్ధతిలేదు) మెస్సుకి విడిగా వెళ్లే విద్యార్థుల్ని 'క్రీముకోసం వెళ్లే భోజన ప్రియులు' అని వివరించారు అసలే 'గడ్డి'లా ఉండే భోజనం చల్లారితే ఎలా తినడమా అనే బాధ తప్ప ఆ హడావిడికి కారణంలేదు. వారినందరినీ భోజనప్రియులని ఇక్కడ ఎవరూ అనరు.

సోమూరి రమణ (ఆంధ్ర విశ్వవిద్యాలయం)

కవిసమయాలు

హాస్యాస్పదంగా వున్నదంటున్నారే 14—1—66 పత్రికలో శ్రీకాకుళంనుంచి అధ్యాత్మరామంగారట. నేను ముఖ్యంగా వైజ్ఞానిక విషయాలు చెప్పదలచుకునే సమయంలో శాస్త్ర విషయాలకు భిన్నమైన కవిత్వాన్ని కవులేవి విమర్శ చేయదలచుకున్నానట కవులు ఊహాగానాలు మానేరటా, ఆ యోగవాలను ప్రమాణంగా తీసుకొని ఆ కవుల జాతికి సోదా చేసే గుణము తక్కువ అని అనడము హాస్యాస్పదమట.

నేను కవి సమయాలలోఉన్న వైజ్ఞానికవస్తువు తప్పు అన్నానని 21—12—65 నాటి గాథ చదివిన వారందరికీ తెలుస్తుంది వైజ్ఞానికగాథాశాలలో విజ్ఞాన వస్తువును గురించేకాని, కవుల విమర్శకు గాని మరి యొక విమర్శకుగాని తావులేదని నాకు బాగా తెలుసును. ఆ కవుల సమయాలలో వైజ్ఞానిక వస్తువుయొక్క మట్టమును ఇంతవరకే అని సూచించడమే నా ఉద్దేశము.

కవుల ఊహాగానాలు వారి భావనకీ, అలంకారాలకీ సంబంధించివుంటే వాటితో మన వైజ్ఞానిక గాథలకు ఏ సంబంధమూలేదు. వారి ఊహాగానాలు వైజ్ఞానిక వస్తువును అరాబు చేసేంతవరకే మన ప్రమేయము. నేను మన శాస్త్రజ్ఞులకు 'సోదాచేసే గుణము, తక్కువ అన్న అభిప్రాయం లోని శాస్త్రజ్ఞులు, వారిని గురించికాదు, ఈ కవి సమయాల్ని (హాస్యంగా) చెప్పినది 'మన' అంటే ఇంగ్లీషు విద్య నేర్చిన రామన్, సహ్నకర్, బోసు, చంద్రశేఖర్‌వంటివారుకాదు. మరి అధ్యాత్మరామంగారు చెప్పిన చరకుడు, సుశ్రుతుడు, మన శాస్త్రములను రచించిన శాస్త్రకారులు వారిలో వాదములను నిజమా కాదా అని చేసిన సోదాలు అంటే అవి శిరోధార్యములే. వాటిని గురించి తెలపమని అధ్యాత్మరామంగారిని కోరుకుంటున్నాను.

కె ఆనందరావుగారట సప్త సముద్రాలూ కవుల ఊహాగానలే అనడంలో నేను పొరబడ్డానన్నారు. పొరబాటుకి అతీతుడనని నేననుకోడములేదు, అనములేదు అయితే సప్త సముద్రాలు కవుల వూహాలలోనివేగాని వాస్తవంగాభూమిమీదవికావనుకోడంలో పొరబాటేమిటో నాకు తెలియలేదు సప్త సముద్రాలన్నవి ఏవో గమనిస్తే పొరబాటు వాదికాదని ఆనందరావుగారికి తెలుస్తుంది. సురసముద్రము, దధి సముద్రము, ఇక్షు సముద్రము, ఇత్యాది— అప్పటికి ఎవరుగా కనబడ్డ ద్రవా—సముద్రాలు ఎక్కడివి?

ఇక, మనకు కనబడే సముద్రాలు కాగూడదా అంటే లేమా? భూమి సప్తద్వీపాలుగా వున్నదని, ఒకద్వీపాన్ని చుట్టి ఒక సముద్రమూ తర్వాత ఇంకొక రింగు లాంటి ద్వీపమూ, దాన్ని చుట్టి ఇంకొక సముద్రమూ ఆ తరవాత ఇంకో ద్వీపమూ, ఇలాగ సప్త సముద్రాలున్నాయన్న వూహలోది సప్త ద్వీపాలా, సప్త సముద్రాలా ప్రశంస ఆ వూహాలు తోసి, విరేసి, ఇప్పుడు భారత దేశానికి చుట్టుపట్లవున్న సముద్రాల్ని, ద్వీపాన్ని ఆసముద్రాలుగా, ఆ ద్వీపాలుగా అన్వయించడానికి యత్నము చేశారు పండితులు ద్వీపములంటే సముద్రముదాటి వేరే భూమి అని అనుకోవాలన్నారు. సముద్రములంటే ఇంతవరకూ తేలలేదు. ఆ వూహాగానాలు ఆధునిక విజ్ఞానములో వ్యర్థాలు


—"డాక్టర్"

వ్యాసాలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో (8—4—66) ప్రచురించిన సుప్రసిద్ధ నటుడు అక్కినేనిగారి వ్యాసమును చదివితిని.

వారు నేను అమెరికాలో లేనప్పుడు కొందరు మిత్రులు "మామధ్య" స్పర్థలు పెంచారన్నారు. "మామధ్య" అంటే అర్థమేమిటి?

ఇక వారు ఆంధ్రులు తమకు సరియైన గౌరవ మివ్వలేదని వారిని ఎత్తిపొడిచారు. అమెరికా వెళ్ళి వచ్చింతర్వాత లవి


In a man's world
MONARCH
LUXURY TALC
FOR MEN
J.K. Helene Curtis

ఉత్తరాలు

తులు బ్రహ్మరథం పట్టారని, ఆంధ్రులు సన్మానాలు చేయలేదని వారి అభిప్రాయం గాబోలు? ఆంధ్ర ప్రేక్షకుల అభిమానమే లేకుంటే ఆయన చిత్రములు ఇంత ప్రజాదరణ పొంది ఉండెడివా? ఈ విషయం చెప్పేటప్పుడు కొంచెం లోతుగా ఆలోచించి ఉండవలసింది

ఇక హైదరాబాదు వచ్చినందుకు కారణాలలో మొదటిది పిల్లల చదువు ఇందుకు మద్రాసులులో తెలుగు స్కూల్స్ లేవా? తెలుగు మాస్టర్లు లేరా? తెలుగు ముక్కలే చెప్పించాలనుకుంటే హైదరాబాద్ కేరావాలా?

ఎం సోమసుందరం (అనంతపురం)

* * *

8—4—66 సంచికలో ప్రచురించిన వి భారతి గారి లేఖ చూశాను శ్రీమతి భానుమతిగారిని నేను తప్పుగా అర్థంచేసుకొన్నట్లు వారు వ్రాశారు కాని సన్మానసభలో శ్రీమతి భానుమతి అన్నమాటలు తప్పనిగాని, గర్వంచేత ఆమె ఆమాటలన్నారని గాని నేను వ్రాయలేదు పుద్దేశంకూడా అదికాదు.

తనఉద్దేశాలను తనకు నచ్చిన మాటలలో వ్యక్తపరచే స్వేచ్ఛ ఆమెకువుంది. అయితే వినేవారిలో కొందరికి ఆమాట అనకుండా వుంటే బాగుండేది అనే అభిప్రాయం కలగటం సహజం మరి 'లోకో భిన్నరుచి ' కదా! అట్టివారిలో నేను కూడా ఒకణ్ణి. ఆమెఅన్నమాటల నుంచి అర్థం విడదీవ్వాపోగానానికి ఎందుకు తాపీయాలి? తరువాత ఆమె ఒకవిలేకరికి విశదపరచిన అర్థాన్ని బట్టి ఆమాడిన పదజాలంలో తప్పక మార్పు చేయవలసి వుంటుంది. "నేను సినీపరిశ్రమలో చేసిన కృషికి రాష్ట్రపతి ప్రకటించిన 'పద్మశ్రీ' బిరుదు కన్న అకాడమీ వారు గ్రంధానికిచ్చిన బహుమతిని ఒకవిధంగా మిన్నగా భావిస్తున్నాను" అని అన్నట్లయితే ఆమె భావం మనకు తేలిగ్గా బోధపడేది

అకాడమీవారి బహుమతి ఇతోధికకృషికి తనకు ఆత్మస్థైర్యం యిచ్చిందని వారు తమ అభిప్రాయం వెలిబుచ్చారు అయితే ఒవార్డులు ఒకరంగంలో విశేషకృషిచేసి సంపూర్ణతసిద్ధించిన వారికా లేకపరిపూర్ణత కోసం ఇతోధికశ్రమ చేయుటకు ఆత్మస్థైర్యం కల్పించటానికా అన్నది ఇక్కడతేలని ప్రశ్న.

ఆమె 'గ్రంధానికి' వచ్చిన అకాడమీ ఒవార్డుల పైఅంతకుముందే విమర్శ చెలరేగిన దృష్ట్యా 'పద్మశ్రీ' ప్రసక్తి లేకుండ తన సన్మానసభకు తగినరీతిని సమాధానం చెప్పిన బాగుండెడిదని నేను ఇప్పటికీ భావిస్తున్నాను ఇందులో నేను ఆమె మాటలను తప్పుగా అర్థంచేసుకున్నట్లు కాకపోవటం లేదు

టి వి ఎస్ రావు.
కర్నూలు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

స్థాపకులు,
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 13–5–66

పరాభవనామ సం॥ వైశాఖమాసం బహుళ॥ అమావాస్య

సంపుటము 58 సంచిక : 37

స్థాపిత మూ:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

క్రొత్త రేట్ల ననుసరించి 14–1–1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	19 25
6 మాసముల చందా	9 62
3 మాసముల చందా	4.80

వచ్చేవారమే!



"శ్రీపా [illegible] పంచిపోరా!"
శ్రీమతి జమునతో గోష్ఠి

మనలో మాట

'ముద్దమందార' కొత్త సీరియల్ ప్రారంభమవుతున్నది వారం! రచయిత శ్రీ భూపతి మాపాకులు పరిచితులే. వీరు వ్రాసిన కొన్ని కథలతోబాటు 'సాఫల్యం' అనే పెద్ద కథను కూడా లోగడ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించాము.

* * *

'నాగాలాండ్' స్థితిగతులను వివరిస్తూ, అక్కడి వాస్తవ పరిస్థితులను యీ వారం ఢిల్లీ లేఖలో శ్రీ శ్రీకృష్ణ వ్రాశారు. ఆయన వ్రాసిన అంశాల ప్రాముఖ్యత దృష్ట్యా ఎక్కువ పేజీలను ఈ వారం 'ఢిల్లీ లేఖ' కోసం కేటాయించటం జరిగింది.

* * *

గత వారం ప్రారంభించిన 'పస్పిటి వీధుల్లో కన్నీటి జల్లులు'—సచిత్ర వ్యాసశీర్షిక రెండవ భాగం యీ వారం చదువవచ్చును. ఈ వారం యిచ్చిన అంకెలు విశ్వసనీయ వర్గాల ద్వారా సేకరించినవే

* * *

ఈ వారం ముఖచిత్ర సుందరి సంధ్యారాణి 'తేనె మనసులు' చిత్రంతో వెండితెరకు పరిచయం అయింది. అందుకు సంబంధించిన సచిత్ర వ్యాసాన్ని 50, 51 పేజీల్లో చూడవచ్చును.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: నూతన తార సంధ్యారాణి

శ్రీకృష్ణ

ఆదిమ జాతుల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం!

ఈమధ్య జరిగిన మూడు రైలు ప్రేలుడు ప్రమాదాలూ న్యూఢిల్లీలో నెలకొని వున్న స్వయం సంతృప్తిని సమూలంగా కదలించివేశాయి. మిజోతెగలలోని తిరుగుబాటు, దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టిలో, అణచబడింది. ఆదివాసులకు, వాళ్ళ పరిపాలకుడైన బస్తర్ మహారాజుకూ పాఠం చెప్పబడింది. నాగాలపై పోరాటం జరపాలన్నది ప్రస్తుత కోర్కె. స్వాతంత్ర్యం లభించిన పందొమ్మిది సంవత్సరాల అనంతరం, పదిహేడు రిపబ్లిక్ సంవత్సరాలు గడచిన తర్వాత యిలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. మరోవైపు సిక్కులకు స్వయం నిర్ణయాధికారం ఉండాలని మాస్టర్ తారాసింగ్ కోర్కె. 1961 జనాభా లెక్కల ఆధారంగా జరిగే పంజాబ్ విభజన ప్రజా సంబంధమైనదిగా ఉంటుందని సర్దార్ కపూర్ సింగ్ అన్నారు. ఢిల్లీ స్టేట్‌లో, కాశ్మీరీ ముస్లిం పిహార్ ముసా క్ మహమ్మద్ ప్రతిరోజూ తాకశిరికల్లోకి తొంగిచూడటంలో సఫలీకృతుడయ్యాడు. ఆయన వెనుక ఉన్న పెద్దతల చౌధురి బ్రహ్మప్రకాష్ నారాయణ్.

ఇదంతా భయవిహ్వలత్వానికి, రాజ్యాంగ విరుద్ధమైన విధానాలకు చేయూతకాదు. జాతీయ సమైక్యతను సుప్రతిష్ఠం చేయటానికి దోహదం యిది. ఉదాహరణకు అసలు జాతీయ సమైక్యత ప్రచారం ఆవశ్యకత అవసరం ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. లేక ఈ ప్రశ్నను మరోవిధంగా కూడా వేసుకోవచ్చు. అసలు అస్సాంలోని ఆదిమజాతుల వారిమధ్య తిరుగుబాటు ఎందుకు వచ్చాయి. మధ్యభారత్‌లోని ఆదివాసులలో చెలరేగిన కలతలకు కారణం ఏమిటి?

సూక్ష్మంలో చెప్పాలంటే కాంగ్రెస్ పాలకులు పదిహేడు సంవత్సరాలూ వాళ్ళ బలాన్ని పెంచుకోటంలోనో, కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న వారి వ్యతిరేకులను నిర్మూలించే కార్యక్రమంలోనో తీరికలేకుండా ఉన్నారు. భారతదేశంలో ఉన్న ఈ జాతుల ప్రజల సమస్యలను పట్టించుకోడానికి వారికి చాలా తక్కువ వ్యవధి ఉండిఉంటుంది.

గత సంవత్సరంలో మరణించిన వెరియర్ ఎల్విన్ యాభై సంవత్సరాల క్రితమే మధ్యప్రదేశ్‌కి వచ్చి స్థిరపడిపోయారు. ఆయన ఈ తెగలవారి భాషను బాగా నేర్చుకొని వారిని సానుభూతితో అర్థం చేసుకొని, ఆ జాతికి చెందిన యువతినే వివాహం చేసుకుని వాళ్లకు మరింతసన్నిహితుడయ్యాడు. ఆయన 1959లో "ఇండియన్ నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఆ పుస్తకం ప్రస్తుతం 'నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజన్సీ' అని పిలవబడుతున్న ప్రాంతం ప్రజల సమస్యలకు సంబంధించిన, 1900 సంవత్సరంనుంచీ గల సాహిత్యంలోని భాగాల సమీకరణే. ఈ పుస్తకంలో ఉదహరించినవన్నీ భారతీయేతరుల అభిప్రాయాలే.

ఒకప్పుడు జె. హెచ్. హట్టన్ అనే ఐ. సి. యస్. అధికారి ఒకాయన ఉండేవాడు. ఆయన ఉద్యోగంలో చేరిన తొలి సంవత్సరాలలో నాగాలాండ్ సరిహద్దుగా ఉన్న ఈశాన్య సరిహద్దులకు పంపబడ్డాడు. 1931లో సెన్సస్ కమీషనర్‌గా నియమించి ఆశ చూపినదాకా ఏ విధమైన ప్రలోభమూ ఆయన్ను అక్కడనుంచి కదిలించలేకపోయింది. నాగాలను గురించి ఆయన కొన్ని గ్రంథాలను వ్రాశారు. ఆయన తన నివేదికనే కాకుండా భారతదేశంలోని రకరకాల జాతులమధ్య గల సంబంధ బాంధవ్యాలను చర్చిస్తూ రూపొందించిన ఒక నివేదికను కూడా సవరించి ప్రచురించారు. ఈ క్రింది అంశాలు దానిలోనుంచి గ్రహించినవే—

ప్రాచీన నాగరికతను రూపుమాపటానికి, నవ నాగరికతను ఆ ప్రజలలో నాటుకునేలా చేయడానికి చాలాకాలం పట్టింది. నవ నాగరికత ప్రభావం వారిపై పడటం వాళ్ళ నిర్మూలనకే జరిగిందనటం అతిశయోక్తి కాదు.

ఈ జాతులవారికి మోటార్ హారన్ ప్రాణాపాయకరమైన ధ్వనిలా ఉంటుంది. వాన వాలను, లెక్కలనుబట్టి చూస్తే వాళ్ళు హిందూమతంలో కలవటానికి ఆసక్తిని కనబరచటం తెలుస్తుంది. క్రమంగా వారు హిందూమతంలో కలవటానికి ఆసక్తిని కనబరుస్తున్నారంటే సాంఘికంగా ఉన్నతమైన స్థాయిని పొందాలనే. కానీ ఎంతవరకూ సాధ్యమైనదన్నదే సందేహం. గొండాలు, సొంకాలు మొదలైన జాతుల వారికి గుర్తింపు కూడా లేదు. వాళ్ళు ఆదిమ తెగల జాబితాలో కూడా చేర్చబడలేదు. రాష్ట్రం అంతటా వారు అంటరానివారుగానే భావింపబడుతున్నారు. చాలా జిల్లాలలో హిందువులతో కలిసిపోయి, హిందూ సాంప్రదాయాలను పాటిస్తున్న కోలీలు క్రుంగిపోయిన తరగతిలో చేర్చబడ్డారు. అవన్నీ వాళ్ళ సంఖ్యాబలం ఎక్కువగావున్న జిల్లాలే. పరాన్లు, వోజాలు, నాగార్చిలు కూడా రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతంలో అపవిత్రులుగానే పరిగణింపబడుతున్నారు.

గత అర శతాబ్దంనుంచీ స్థానికంగా ఉన్న ఈ జాతులు తమ ప్రాముఖ్యతను కోల్పోవటం ప్రారంభం అయింది. మార్పిడి జరగటం పూర్తవుతున్న దేశంలోని ఇతర ప్రాంతాలలోనే, యిప్పుడిప్పుడే మార్పిడి ప్రారంభం అవుతున్న కొండ ప్రాంతాలలో కంటే, అధికంగా వారు గ్రామ పెద్దరికాన్ని పోగొట్టుకోడమే సంచలనాన్ని కలిగించే విషయం. అదే నిష్పత్తిలో వారి సంఖ్యకూడా తగ్గిపోయింది. సెటిల్‌మెంట్ రికార్డులలోని సంఖ్యలనుబట్టి చూస్తే సాత్‌గర్‌లో 1868లో గ్రామపెద్దలు 87

శాతం ఆదిమజాతులవారే। ప్రస్తుతం వారు 79 శాతం ఉన్నారు. మిగతా అయిదు ఏస్టేటులో 1868వ సంవత్సరంలో 22శాతం గ్రామ పెద్దలు దేశీయ ప్రాంతాలవారు కానీ 1911లో 12శాతం మాత్రమే రికార్డు చేయబడింది. దీన్నిబట్టి ఈ తొందరపడైన రీతిలో పూర్వ నివాసుల సాంఘిక పలుకుబడిపై చూపిన ప్రభావాన్ని తెలియపరుస్తుంది. అరణ్య ప్రాంతాలతో దగ్గరి సంబంధం ఉన్నవారికే దీని ప్రాముఖ్యత బాగా అర్థం అవుతుంది. ఇలా గ్రామ పెద్దరికం యితరుల హస్తగతం కావటంవల్లనే 1820, 1831లో జరిగిన కోల్ తిరుగుబాటులకు దారి తీసింది. ఈ పరిస్థితి బిలాస్‌పూర్‌లో క్రమ క్రమంగా విపరీతమైన వ్యతిరేకతకు, ఖాన్‌లా కాందిశీకులపై అయిష్టతను ప్రదర్శించడానికి కారణభూతమైంది. ప్రస్తుత సెంట్రల్ ప్రావిన్సెస్ ప్రభుత్వపు మెల్‌ఘాట్ జిల్లాలోని అరణ్య ప్రాంతంలో ఉన్న పల్లెలను తక్కువ డ్యూటీ ప్రాంతంగా చేయటంతో ఈ సమస్య పరిష్కరింపబడింది.

రెంటారీ విధానం ఉన్న ప్రదేశాలలో, శికాలాలో మద్యం ఎక్కువ ధర అమ్ముతుంది. అధిక ధరలలో లభ్యం అయ్యే ఈ ప్రభుత్వ మద్యం ఈ జాతులవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఉత్సవాలలో పెళ్ళిళ్ళలో మద్యం వాడటం ఈనాటికీ కూడా వారి ఆచారంగా ఉంది.

ఇక నాగాలను గురించిన కొన్ని వివరాలు:—

అడవులు, ఖనిజసంపద, వ్యవసాయభూములకు సంబంధించినంతవరకూ చాలా కొద్దిగా స్వాధీనం చేసుకోడం జరుగుతున్నది, అసలు లేకపోవచ్చుకూడా. కానీ భవిష్యత్తులో ఆ భూముల స్వంతదారులనుంచి ప్రభుత్వం బద్ధమైన పద్ధతంటూ ఏమీలేదు. ముఖ్యంగా సేమాలు, ఆవోలు వారి వారి ప్రాంతాలనుంచి వెళ్ళి తేయాకు తోటలో పని చేసారు. వారి యిళ్ళ పన్నులు కట్టుకోడానికి తగిన ధనాన్ని సంపాదించడంకోసమే వారు అలా వెళ్ళి పని చేసారు. మగవారితో ఎక్కువమంది ఆడవారు వెళ్తారు. అలా వెళ్ళినప్పుడు యువతులు వ్యభిచారంలోకి దిగుతారు. వ్యభిచారంవల్ల జీవితాన్ని తేలిక మార్గంలో గడపవచ్చునని వాళ్ళీ వృత్తికి దిగుతారు. వాళ్ళకు తమ ప్రాంతాలలోని నీతి నియమాలకూ మైదాన ప్రాంతంలోని దుర్భాషలకూ గల తారతమ్యం తెలియకపోవటమే యిందుకు కారణం. నాగరికత అభివృద్ధి చెందిన ప్రాంతాలలో దుర్భాషలు కూడా నాగరికత లక్షణాలే! దుకాణాల్లో అమ్మే నానా రకాల చెత్తను కొనటానికి, తమ కత్యంత ప్రియమైన పరిశుద్ధం

నాగరికతతో కలిసిపోయిన అపనీతి !

ఎక్సైజు విధానంవల్ల, మద్యనిషేధం క్రమంగా అమలు జరగటంతో డ్యూటీ రేటు పెరిగి మెల్‌ఘాట్‌లోని పేద కోర్కూ నివాసుల నిత్యావసరమైన మద్యం వారి ఆర్థిక సోమతను మించి పెరిగిపోయింది. తత్ఫలితంగా బేతూల్ సరిహద్దులో ఉన్నవారు ఆ జిల్లాలోని తక్కువ డ్యూటీ దుకాణాలనుంచి ప్రభుత్వ మద్యాన్ని దొంగ రవాణాచేయటం జరిగింది. గత సంవత్సరం ఒక తక్కువ డ్యూటీ దుకాణానికి రెండు మూడు మైళ్ళ దూరంలోని నొపల్లెలో నివసిస్తున్న వందమందికి ప్రభుత్వ మద్యం దొంగ రవాణా చేసినందుకు 25 రూపాయలనుంచి 50 రూపాయలవరకూ జరిమానాలు విధించబడ్డాయి. ఈ జరిమానాలు చెల్లించడానికి ఆ పల్లె ప్రజలు తమ ఆవులను, పశువులను అమ్మటమో లేక ఎక్కువ వడ్డీలకు ఋణాన్ని తేవటంవల్ల వారు బీదవారై పోవటం సంభవించింది. ఈ పరిస్థితిని హైకోర్టుకు విన్నవించటంవల్ల ఆ జరిమానాలు 5 రూపాయలనుంచి 10 రూపాయలవరకు తగ్గించబడ్డాయి. ప్రస్తుతం వాటిని తీసుకొని తనయిష్టం వచ్చినట్లు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అలా తీసుకున్న భూములకు నష్ట పరిహారం యివ్వాలన్న బాధ్యత కూడా ప్రభుత్వానికి ఉండదు.

మైదాన ప్రాంతాలలో ఈ కొండజాతుల వారిని పనిలోకి తీసుకోడంలో ఒక క్రమ చేయబడిన మద్యాన్ని కొనటానికి మగవారు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేసారు. గుంపులు గుంపులుగా ఈ తేయాకుతోటలో పనిచేయడానికి వెళ్ళే ప్రజలకు మంచి ఆదాయమే ఉంటుంది. ఎక్కడో చిన్న చిన్న కంట్రాక్టర దగ్గర పనిచేసే వారికితప్ప చిన్న కంట్రాక్టర దగ్గర పనిచేసే కూలీల్ల



తమ కోర్కెలను విన్నవించడానికి ప్రధానిని న్యూఢిల్లీలో కలుసుకున్న నాగారాణి

మోసానికి గురవుతుంటారు. వాళ్ళు ఈ విషయంలో కోర్టులచుట్టూ తిరగటానికి అవి దరిదాపుల్లో ఉండవు, అంతులేకుండా పడే వాయిదాలకు అధిక వ్యయం జరుగుతుంది. పరిస్థితులు కూడా వారికి వ్యతిరేకంగా ఉంటాయి. ప్రభుత్వం ఈ వ్యవహారాలను త్వరగా పరిష్కరించలేకపోవటంతో వాళ్ళకు సహజంగా దానిపై గౌరవం తగ్గుతుంది.

మణిపూర్‌కు బండ్లుపోయేమార్గం వేసిన తర్వాత వ్యభిచారం బాగా ఎక్కువైంది. తూర్పు అంగమిలలో కొంతవరకూ తప్పించి అది నాగా, కుకీలఆచారంకాదు. కొన్నితెగలలో పెళ్లికిముందు ఆడపిల్లలు తమ ప్రియులకు అన్ని రకాల అవకాశాలనూ ఇస్తారు. కాని ధనార్జనకోసంచేసే ఈ వ్యాపారానికీ దానికీ చాలా తేడా వుంది. కొండ ప్రాంతాలకు ఈ బండ్లు వెళ్లే రోడ్డుమీదుగా వచ్చే విదేశీయులు తరచుగా అమ్మాయిల్ని కోరుతుంటారు. ఎక్కడైతే ఒక వస్తువుకి గిరాకీ ఉంటుందో అక్కడ సరఫరా ఏర్పాట్లు కూడా చురుకుగా జరుగుతాయి. కొంతమంది యువతులు బండ్లు నిలిచే స్థలాలక్కవెళ్ళి బండ్లను తోలేవారికి తమను తాము అర్పించుకొంటారు.

బండ్లు నడిచే ఈ మార్గం వేయటం

న్యూఢిల్లీ లేఖ

వల్లనే వ్యభిచారం ఎక్కువ అయిందని పెద్ద ప్రచారం జరిగింది. కోహిమాలో బ్రహ్మచారులైన విదేశీయులు, వాళ్ళకుతోడు అస్సాం రైఫిల్స్‌కి చెందిన సైన్యంలోని పెళ్లి కాని యువకులు, వీళ్ళు కాక వాళ్ళ వాళ్ళ పల్లెలకు దూరంగా ఉద్యోగాలు చేస్తున్న నాగా యువకులు వ్యభిచారం అభివృద్ధి కావటానికి బలమైన కారణం. దీనివల్ల, జాతి, మతం, ఆచారాలు లేని ఒకరకమైన జనాభా పెరుగుతున్నది. ఈ సమస్య పరిష్కారం అతి క్లిష్టమైనది. తల్లిదండ్రులతో పోట్లాడిన ప్రతి నాగా కన్యా భయంకరమైన వ్యాధులతో, దుఃఖంతో అంతం అయ్యే ఈ జీవితంలోకి అడుగు పెట్టటానికి మూటా ముల్లె సర్దుకుని బయల్దేరుతుంది.

వాళ్ళకిచ్చిన ఆ రకమైన విద్యమంచి కంటే చెడుకే ముఖ్యంగా దారితీసింది. కొంతమంది నగవారుమాత్రం ఈ చెడు ప్రభావం తమపై పడకుండా చూసుకుని మంచి నాగాలుగా ఉండగలిగారు. అలా ఉన్న వాళ్ళు చాలా కొద్దిమంది. సామాన్య జీవితానికి తగినట్లు వ్యక్తిని రూపొందించేది విద్య అని చాలా తక్కువమంది నాగాల అభిప్రాయం. సామాన్య జీవితాలకంటే ఏదో ఉన్నతమైన దానిని ప్రసాదించేదే విద్య అని చాలామంది నాగాల అభిప్రాయం. ఒకప్పుడు చెప్పినట్లు ప్రభుత్వోద్యోగం అంటే "తిని కూర్చునే ఉద్యోగం" అని, విద్య నభ్యసించటంద్వారా అది తనకు లభ్యమవుతుందని ప్రతి నాగా జాతి వ్యక్తి అభిప్రాయపడ్డాడు. స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులను పెట్టటంలోని ఉద్దేశ్యం విద్య పూర్తయిన తర్వాత ప్రభుత్వం తనకు ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుందనే ఆశతో అన్న విషయం కూడా వెల్లడయింది. కాని ఫలితంమాత్రం చదువుకున్న యువకులలో సగభాగం నిరుద్యోగులుగా, తమ తమ అభిరుచులకు తగిన ఉద్యోగం కోసం నిరంతరం ఎదురు తెన్నులుచూస్తూ ఉండటమే. ముఖ్యంగా ఆవోల విషయంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. చాలా కొద్ది మంది విద్యావంతులైన అంగమీలు వ్యాపారంలోకి దిగారు. సాధారణంగా ఫలితాలుమాత్రం తీవ్రంగానూ నిరాశాజనకంగానూ ఉంటాయి. తమ విద్య తమ కేదో పెద్ద లాభాన్ని చేకూర్చి పెడుతుందనే ఉద్దేశంతో విరివిగా అప్పు చేస్తారు.

విదేశీ వస్త్రధారణ ప్రభావం బాగా వ్యాపిస్తున్నది. ప్రభుత్వంలోని కొన్ని శాఖలు ఆ వస్త్రధారణను అంగీకరించడంవల్ల, మిషనరీల ద్వారా ఈ వస్త్రధారణ ప్రాముఖ్యతను పెంచుకున్నది. ఆకర్షణీయమైన వస్త్రధారణ విద్యతోబాటు నాగాల మనస్సులో బాగా నాటుకుంది. దీనివల్ల విపరీత పరిస్థితులు ఏర్పడతాయి. అనర్థాలకుతోడు ఆర్థిక వ్యయం కూడా జరుగుతుంది. అస్సాంలోని వాతావరణానికి ఈ వస్త్రధారణ సరిపోదు కనుక వ్యాధుల విస్తరణకు అవకాశం ఉంది.

బ్రిటిష్ వారి హయాంలో జరిగిన ఆదిమ జాతుల పునరుద్ధరణ ప్రయత్నాలకు కారణం భారతదేశాన్ని మరీ విభజించడానికి పన్నాగం అని కాంగ్రెస్‌వారు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పాలకులు ఈ జాతులవారి హక్కులను కాపాడటానికి ఏం చేశారన్నదే ప్రశ్న. ఆనకట్టలు కట్టబడి

(56వ పేజీ చూడండి)

రచయితలకి మనవి


1—4—1966 తర్వాత వ్రాత ప్రతులని తిప్పి పంపే విషయమై కొత్త పద్ధతిని అవలంబించవలసి వస్తున్నది. 1—4—1966 వరకూ మా కార్యాలయం చేరే వ్రాత ప్రతులతోబాటు తగు మాత్రం తపాలా బిళ్ళలు జత పరచినట్లయితే తిప్పి పంపే ప్రయత్నాలు ఎప్పటిలాగే జరుగుతాయి.

1—4—1966 తర్వాత మా కార్యాలయానికి చేరే వ్రాత ప్రతులతోబాటు రచయిత(త్రు)లు తమ పేరు: చిరునామాతోబాటు తగు మాత్రం తపాలా బిళ్ళలు అతికించిన కవరులు పంపాలి. ఆ తేదీ తర్వాత ఇటువంటి (సెల్ఫ్ ఎడ్రెస్డ్ ఎన్వలప్స్ విత్ పోస్టేజ్) కవరులతోబాటు వచ్చిన వ్రాత ప్రతులే తిప్పి పంపటం జరుగుతుంది.


ఉత్త తపాలా బిళ్లలు జతపరచి పంపరాదు!

రచయితలు ఈ నిబంధనని గమనించి ఎప్పటివలె మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.

సంపాదకుడు,
ఆంధ్ర సచిత్ర వార పత్రిక.



అశోక్ మెహతా అమెరికా పయనం
మార్గమంతా తుఫానులే!
పన్నుల భారం
మీ పన్నులు తగ్గిస్తాం
పన్నుల తగ్గింపు
మిత్రవాదులు
అతివాదులు
కమ్యూనిస్టుల కలయికకు ప్రయత్నాలు - వార్త!
ఒక చెయ్యి లావుగావుంది!
ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టులు
కొన్ని ప్రాంతాలలో కమ్యూనిస్టుల సామర్థ్యాన్ని ఇటీవలనే శ్రీ బ్రహ్మానంద రెడ్డి సందేహించారు



బేలూరు ఆలయ ముఖద్వారం

బేలూరు-హళేబీడు

వ్యాసరచన: సరాణి

ఫొటోలు: శ్రీ ఎమ్. ఎస్. ఎన్. రావు

మైసూరు రాష్ట్రంలోవున్న శిల్పకళా కేంద్రాలలో బేలూరు—హళేబీడు సువిఖ్యాతమయినవి. ఇవి రెండూ హాసనజిల్లాలో ఒకదాని కొకటి దగ్గరలో ఉన్నాయి. హాసననుండి ఈ ప్రదేశాలకు వెళ్ళటానికి బస్సు సౌకర్యముంది.

హొయసల యుగానికి చారిత్రికంగా రాజకీయంగా ఎటువంటి ప్రాముఖ్యత ఉండేదో మామూలు ప్రజలు పట్టించుకోరు. కాని వారికి హొయసలయుగం ఒకందుకు మాత్రం బాగా జ్ఞాపకం ఉంటుంది. ఈ హొయసలుల కాలంలోనే ఈనాడు సువిఖ్యాతమయిన బేలూరు హళేబీడుల్లోని దేవాలయాలు నిర్మించబడ్డవి.

చాలా కాలం క్రితం ఒక జైనుడు, తపస్సు చేసుకుంటున్న ఒక 'ముని' మీదికి పెద్ద పులి దుముకబోవటం చూశాడట. "హొయ్‌సాల!" అని ఆముని అరవటంతో ఇతను వాటుతీసి పులిని చంపివేశాడుట! ఆ ముని ఇతనిని దీవించటంతో ఇతను రాజు అయినాడు. అతని వంశానికి 'హొయ' లేక 'హొయ్' సాల అనే పేరు వచ్చిందట. చోళులకు రాష్ట్రకూటులకు మధ్యనున్న హొయసల రాజ్యానికి చరిత్రలో ప్రాముఖ్యత వచ్చింది. చాళుక్యులకు సామంతులుగా ఉన్న హొయసలులు ఆ రాజుల బలం క్షీణించిన తర్వాత స్వతంత్రంగా చాలా బలవంతులయ్యారు. పెద్ద పులిని చంపిన 'సాల' రాజుకి మరొక పేరు 'వృకాయు' అని కొందరి అభిప్రాయం. ఇతనికి 'రజమల్ల పెరుమాన్ అడి' అనే బిరుదు ఉండేది.

హొయసల రాజులకి 'బేలూర్' (లేక వేలాపుర), 'హళేబీడ్' (ద్వారసముద్ర) రెండూ రాజధానులే.

ఈ వంశంలో మంచి కీర్తి సంపాదించుకున్న వారు బిట్టిదేవుడు (బిట్టిగ) ఇతడే విష్ణువర్ధనుడు. ఇతడు స్వతంత్రుడయిన రాజుగా పేరుపొందిన హొయసల వంశాన్ని బాగా స్థిరపరిచాడు. శ్రీ రామానుజాచార్యులు చోళుల హింసని భరించలేక కర్నాటక దేశం వెళ్ళినప్పుడు విష్ణువర్ధనుని ఆస్థానానికి వచ్చి ఉన్నాడనీ, ఇతనికి అంతవైష్ణవ మతానికి మార్చాడని చెప్తుంటారు. కాని విష్ణువర్ధనుడు చోళుల సామంతుడుగా శివాలయాలని కూడా కట్టించాడు. ఇప్పటికి జైనుడుగా ఉన్నప్పటికీ బ్రాహ్మణులని ఆదరించాడు.

నేడు అందరూ చూసి ఆశ్చర్యపోయే హళేబీడ్ గుడికి గోపురం లేక విమానం లేదు. అయినప్పటికీ ఆ గుడి శిల్పవైభవం అందరిని విభ్రాంతులని చేస్తుంది. ఈ గుడికి వాడిన రాయి చెక్కినప్పుడు మెత్తగా ఉండి, క్రమంగా గట్టిపడే గుణం కలదిట. ఇక్కడి స్తంభాలమీద ప్రత్యేకంగా కనిపించే శిల్ప చాతుర్యానికి కారణాలలో ముఖ్యమయినది వాటిని 'లేత్' (Lathe) మీద తిప్పే ఏర్పాటు అప్పటి శిల్పులు కనిపెట్టటమేనని ఒక విమర్శకుడు అన్నాడు.

"అభినయాలు, వైఖరులు మంచి కదలికని చూపించినా, మొత్తంమీద శిల్పం చలన రహితంగా స్వాభావికమయిన చైతన్యం లేకుండా ఉంటుంది. చెక్కడాలతో మంచి నైపుణ్యం కనిపించినా, వాటిలో విలువయిన కళాజీవనం లేదు" అని ప్రఖ్యాత చరిత్రకారుడు శ్రీ ఎస్. కె. సరస్వతి అన్నారు. మామూలు జనానికి కూడా హళేబీడ్ గుడి శిల్పాలు చూస్తూ ఉంటే 'మొహం మొత్తినట్లు' అనిపించక తప్పదు!



హళేబీడులోని శిల్పం

బేలూరు హాళేబీడు

హొయిసళ విష్ణువర్ధనుని కళాభిమానానికి నిదర్శనం ఈ రెండు దేవాలయాలు. బేలూరులో ఉన్నది శ్రీ చెన్న కేశవస్వామి ఆలయం. హాళేబీడులోనున్నది లింగాకార ఈశ్వరుడు. విష్ణువర్ధనుని కాలంలోని శిల్పకళా చైతన్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి ఈ నక్షత్రాకార దేవాలయాలు.

ఈ రెండు ప్రదేశాల్లోనూ శిల్పకళా సంపదతో నిండినఆలయాలు ఇంకా ఉన్నాయి. హాళేబీడులో జైన బస్తీలు ఉన్నాయి.

హాళేబీడులోవున్న నంది విగ్రహంఅందంగా చెక్క బడింది. నంది మెడలోని మువ్వలు నిజమయిన మువ్వలేమో అనిపించేలా ఉంటాయి. హాలేబీడులో గుడిచుట్టూరా చాలా అందమయిన చెక్కడాలున్నాయి. రెండు వరుసలు అశ్వసేననే చెక్కారీ శిల్పులు. ఇది కాక ఇక్కడ చతుర్ముఖి, బ్రహ్మ, గోవర్ధన గిరిధారి మొదలుయిన శిల్పాలున్నాయి.

అందంలో, శిల్పాల సంఖ్యలో, వాటి వైవిధ్యంలో హాళేబీడును మించుతుంది బేలూరు. ఇక్కడి ఆలయంలోని శిల్పాల సౌందర్యాన్ని చూసి ఆనందించాలేగాని వర్ణించలేం. ఆలయం చుట్టూ ఎన్నో విధాలయిన నృత్య భంగిమలలో, ఏదో ఒక అపూర్వమయిన భావాన్ని చూపుతున్న అందమయిన విగ్రహాలున్నాయి. దర్పణసుందరి, త్రిభంగి శుకభాషిణి మొదలయిన ఆకర్షణీయమయిన విగ్రహాలు శిల్ప శాస్త్ర సమ్మతంగా చాలా అందంగా ఉన్నాయని శిల్పశాస్త్రం తెలిసిన వారు అంటారు. ప్రతి చిన్న విషయాన్ని అతి శ్రద్ధతో చెక్కారు. చిన్న తేలు, కోతి, వేలిగోరు కూడా చాలా నిపుణతతో చెక్కారు.

ఇక్కడి మోహినీ విగ్రహం, శాస్త్రాలలో స్త్రీ అవయవ నిర్మాణం ఎలా ఉండాలని నిర్ణయించారో ఆ కొలతల ప్రకారం చెక్కబడిందని అంటారు. గర్భగుడిముందున్న మంటపంలోని స్తంభాలు చాలా బావుంటాయి. మనిషి రాతిని ఎంత అందంగా మలచగలడో అన్ని విధాలలోనూ ఇక్కడ రాతిని మలిచాడనిపిస్తుంది. మంటపంలోని ప్రతి స్తంభానికి తలవైపున నృత్యభంగిమలలోనున్న విగ్రహాలు నాట్య కళా విశారద అయిన మహారాణి శాంతలాదేవి చేసిన నృత్య భంగిమల నాధారంగా చేసుకుని మలిచారని అంటారు. ఈ విగ్రహాలలో అందం అపూర్వమయినది. ఈ విగ్రహాల చేతులకు ఉన్నగాజులను కదిలించవచ్చును. మరికొన్నిచోట్లలో విగ్రహాలకు వున్న హారాలలోని పూసలనుండి దారం దూర్చవచ్చునట. అంత నైపుణ్యంతో రాతిని తమ ఉలిస్పర్శ మంత్రంతో అపూర్వమయిన అందాలవీడుగా రూపొందించారు హొయసలయుగపు శిల్పులు. ఈ శిల్పుల నిపుణతకు మరో చిహ్నం బేలూరిలోని ఆలయావరణలోని ముఖ్య ద్వార గోపురానికి దగ్గరలోనేవున్న స్తంభం. ఈ స్తంభాన్ని గరిమనాభిసూత్ర ప్రకారం ఒక చిన్న మొనను మాత్రం భూమికి ఆన్చి నిలబెట్టారు. ఆకాలంలోని శాస్త్ర పురోభివృద్ధికీ శిల్పుల నైపుణ్యానికీ ఆశ్చర్య పడక తప్పదు.

ఇక్కడి శిల్పాల అందాన్ని, ఆలయాల ప్రాముఖ్యతనూ, వివరించలేము. అది చూసినప్పుడు కలిగే ఆనందం వర్ణనాతీతం. ఎలాగయినా ప్రతివారు తప్పకుండా జీవితంలో కనీసం ఒక్కసారయినా చూడాల్సిన ప్రదేశాలివి. ●



బాధ అనేది మాకు ఒక సమస్య...చూడండి మేము మీకు ఏవిధంగా సహాయపడతామో!

పరిశోధన: 'ఆస్ప్రో' యొక్క పరిశోధనా సంస్థలోని ఒక పరిశోధనా దళానికి నేను ఉపదేశకుడను. బాధను ఆపుజేయడానికి మంచి పద్ధతులను కనిపెట్టుట మా పని. ఈ విషయమును గురించి ఏకాగ్రతతో ప్రపంచమంతటా పరిశోధనలు జరుపుతున్న అగ్రగణ్యమైన పరిశోధనా సంస్థలలో మేము ఒకరము. నొప్పిని నివారించుటకు నేడు శ్రేష్ఠమైన క్రొత్త మార్గము 'ఆస్ప్రో' ఫార్ములా అని మేము తెలుసుకొన్నాము

ఇటీవల అమెరికా ప్రభుత్వమువారి అధ్వర్యమున జరిగిన పరిశోధనలు 'ఆస్ప్రో' బాధను త్వరితముగను, నిశ్చితముగను పోగొట్టుటకు చురుకైన పాళ్లు కల్గిన బాధానివారిణిగ తేటతెల్లము చేయుచున్నవి. అందుచేతనే ప్రపంచమంతటా డాక్టర్లచేతను, ఆసుపత్రులలోను ఇది వాడబడుతోంది.

బాధ అంటే ఏమిటి? మెటాబొలిక్ ఉత్పత్తులు, దేహము వాటిని తీసుకొని పోగలిగే కంటే హెచ్చు వేగములో, స్నాయువులలో కూడుకొని చేరి పోవడంవల్ల మరుగుపడిన వాపు కలుగుతుంది. దానితో నరములకు ఒత్తిడి కలిగి బాధ కలుగుతుంది.

'ఆస్ప్రో' ఎలా పనిచేస్తుంది: 'ఆస్ప్రో' దేహములో వెంటనే యిమిడి, వాపును, నరముల మీద ఒత్తిడిని తగ్గించి నొప్పిని వెడలగొడుతుంది.

'ఆస్ప్రో'ను ఈ వ్యాధులకు వాడండి: నొప్పి • తలనొప్పి • ఒంటి నొప్పి • పంటి నొప్పి • కీళ్ల నొప్పి • జ్వరముతో కూడిన జలుబు • ఫ్లూ • కీళ్ల నొప్పులతో గూడిన జ్వరము.



మోతాదు:

పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే తిరిగి వేసుకొనండి


పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహా ప్రకారము వాడండి.

A.G 3 66 TEL

'ఆస్ప్రో' నొప్పిని వెడలగొడుతుంది!

వైజ్ఞానిక్ గాథాశతి-60

వెసాలియసు -వధ-



"నాదగ్గర ఎనాటమి (శరీరనిర్మాణ శాస్త్రము) నేర్చుకుని వీడు నాకే పంగ నామాలు పెడుతున్నాడు. పదిహేను శతాబ్దాలకాలము నిరాఘాటంగా వచ్చిన గేలెన్ మహర్షి వ్రాతలు తప్పట! వీడు మానవదేహాల్నన్నిటినో కోసి చూసినప్పుడు తొడయెముక నిటాగ్గా వున్నదటా, కుక్కలకు వలె వంకరగా లేదట!''

"వెసాలియసు తన పుస్తకంలో కూడా బొమ్మ అలాగే వేశాడు సార్. పంచమ ఛార్లెసు సార్వభౌముడికి అంకితము చేశాడు. తప్పయితే పీక తీసెయ్యరూ? అయితే బొమ్మ రాసినవాడేమైనా తప్పు రాశాడేమో! వాడి దృష్టి, ఆబొమ్మల వెనక వేసిన ప్రకృతిదృశ్యాల మీదికి పోయి, తొడయెముక వంకరగా వేస్తే వెనక చిత్రంలోది కప్పబడి పోతుంది అని—''

"కాదులే స్టీఫెన్ డికాల్కర్ అజాగ్రత్తవాడు కాడు. టిషియన్ చిత్రకారుడి పెద్ద శిష్యులలో ఒకడు. కొన్ని చిత్రాలు టిషియన్నే వ్రాశాడేమో కూడాను, చాలా బాగున్నాయి.

"అయితే అన్ని జంతువుల్ని శస్త్రము చేసి గెలెన్ మహర్షి నిర్ణయించిన ఎముకల రూపాన్ని వెసాలియసు తారుమారు చేశాడేమి సార్? కింది దవడ యెముక మనది ఏకాండి యెముకటా, కుక్కకీ చిన్న జంతువులకీ లాగ జమిలికాదట. నొక్కి చూసుకుంటే ఆమాట నిజమేనేమో అనిపిస్తోంది. చూసే వ్రాసి ఉంటాడా అని''

"చూసే ఉండొచ్చు. మొన్న మనము చూచిన పుర్రెకు అలాగే వుందీ, మ్యూజియములోని యెముకలూ అలాగేవున్నాయి.''

"అవుననుకొండిసార్. ఆ దవడ యెముకతో తీరిందా? ఛాతీలో నిలువుయెముక ఎనిమిది భాగాలు కాదట మూడు భాగాలట. ఇవన్నీ చూసే రాశాడంటారా?''

"వాడికి ఆపెంకితనం వుందిలే. నేనొకవాడు పాఠము చెపుతూంటే, మంగలి ఒక శవశరీరాన్ని కోసి చూపిస్తున్నాడు. అది మూడో లెక్చరు వెసాలియసు విన్నది. గబగబా టేబిలుదగ్గరకు వచ్చి, మంగలిని తోశేసి, తాను కోసి బయటబెట్టాడు కండరాలు నరాలూను. వాటన్నిటినీతాను బాగా పరిశీలించినట్టే చేశాడు. పేడువా విశ్వ పరిషత్తు వూరికే ఇస్తారా ఆచార్యత్వాన్ని?''

"అయితే సార్, వెసాలియసు రాతల్ని బట్టి గేలెన్ వ్రాతలు తప్పులే నంటారా?''

"అంతమాట నేననలేను. మహానుభావుడు గేలెన్ క్రీస్తుకి తరవాతి రెండో శతాబ్దంలో రాశాడు. అంత కంటెపూర్వగ్రంథమేదీ? తన కాలంవరకూ వైజ్ఞానికులు సేకరించిన వస్తువంతా చేర్చుకున్నాడు. మానవశరీరం దొరకకపోయినా చిన్నజంతువుల కళేబరాలెన్నో కోసి పరిశీలించాడు.''

"సార్, వెసాలియసు, 'మనిషి నిర్మాణం తెలియడానికి మనిషి శరీరాన్నే కోసి చూడాలి గాని జంతు శరీరాల్నిబట్టి నిర్ణయించకూడదూ, గేలెన్ తప్పు అదే' అంటున్నాడు సార్!''

"ఏడిశాడు! గేలెన్ తప్పులెంచేపాటివాడావీడు? ఆయన వ్రాసినది పదిహేను వందల సంవత్సరాల నాటి సంగతి. ఈ నడిమి శతాబ్దాలన్నిటా మనవారు సన్నటి లాగులు నిటాగ్గా కుట్టించి తొడుక్కుని వుంటారు. సహజంగా తొడయెముకలు వంపుదీరే వుండినా, అందంకోసం వేసుకునే దుస్తులవల్ల తిన్నగా తీరి వుంటాయి.''

అని వాదించాడు వెసాలియసుకు పారిసు నగరములో శరీర నిర్మాణ శాస్త్రము చెప్పిన ప్రొఫెసర్ జాకొబస్ సిల్వియసు. తొలిశతాబ్దాలలో గేలెన్ మానవ శరీరమును భేదించి చూడ వీలుకాక జంతు శరీరాలను బట్టి మానవ శరీరాన్ని ఊహ చేసి వర్ణించాడు. భేదించకుండానే తెలిసే భేదము, చేతులు ముందుకి ముడుచుకోడమూ, కాళ్ళువెనక్కి ముడుచుకోడమూ ఉన్నదిగా? దాన్ని బట్టైనా చెప్పవచ్చును గదా మానవునికి జంతువులతో భేదమున్నదనీ? అయితే ఆశతాబ్దము వరకూ పూర్వ గ్రంథాలలో వున్నదే నిజము.

"చూసి కనుక్కున్నదే బోధించాలిగాని, గేలెన్ చెప్పేడని చూసినదానికి విరుద్ధంగా చెప్పడమేమిటీ? అసందర్భము. ప్రత్యక్షమే విజ్ఞానానికి ప్రమాణంగాని శాస్త్ర వాక్యముకాదు.'' అని ముక్తకంఠంగా చెప్పేడూ వెసాలియసు. అలాగ బోధించాడు. విజ్ఞానాన్ని అవలోకనాధారము అని ప్రకటించి ఆచరణలో పెట్టిన వైజ్ఞానిక త్రిమూర్తులు — వెసాలియసు డేకార్టిసు, గెలీలియో. వారికాలములో సత్యాన్ని వంగదీసే వైనాసరే, శాస్త్రవాక్యాలికి జోహారు చెయ్యక పోవడముతప్పు

తప్పన్నరాన్నా. ముగ్గురూ శాస్త్ర ప్రామాణ్యాన్ని ఖండించే ప్రత్యక్షసాక్ష్యము దొరికినప్పుడు ఈసాక్ష్యమే ప్రమాణమని ఉద్ఘాటించారు.

వెసాలియసు మానవశరీరాన్ని కోసి, చూసి, రొమ్ము పంజరపు పక్కఎముకల ఎడమవైపూ, కుడివైపూ సమసంఖ్యలోనే వున్నాయి అని చెపితే, మతాధికారులు "భగవంతుడు ఆదాము పక్కయెముకను ఆతడు నిద్రలోనున్నప్పుడు తీసి అవ్వను

వైజ్ఞానిక గాథావళి

చేసినట్లు పవిత్ర గ్రంథంలో స్పష్టంగా రాసి వుండగా అవక్కున్న యెముకలు ఒకటి తక్కువగా ఉండక సమంగా ఎలాగుంటాయి"? అని ఎదురు ప్రశ్నించారట వెసాలియసు రాతల్ని!

గెలిలియోను లాగే వెసాలియసునీ మతాధికారులు బాధలు పెట్టారు. పాపం విర్క్తాహంతో తాను రాసిన గ్రంథాలుకొన్ని తగలబెట్టేశాడటా, ఉపాధ్యాయవృత్తి వదిలిపెట్టి వైద్యవృత్తి స్వీకరించాడటా. సర్వదా లవకారము చెయ్యడానికి వేచివున్నమతాధికారుల కుంత్రాలవల్ల జెరూసలేముకు బలవంతయాత్ర చేశాడటా, ఒకద్వీపంలో ఆకలివల్ల జబ్బుచేసి చచ్చిపోయాడట. ఆతని భౌతికకాయము మాయమైనా, విజ్ఞానానికి అవలోకనమే ముఖ్యప్రమాణమన్న ఆయన ప్రతిభ ఇప్పటిదాకా మీదగానూ జ్యోతిగా వెలుగుతూన్నదీ, ఇంకా వెలుగ గలదు. ●



మౌల్వీ నసీరుద్దీన్ ఒకసారిపుప్పి పంటితో విపరీతంగా బాధపడుతున్నాడు. గుడ్డ చుట్టబెట్టుకుని మూలుగుతూ మూడు రోజులు ఇంట్లోనే పడుకున్నాడుకాని, పన్ను పీకించుకోడానికి మాత్రం ఇష్టపడలేదు. పన్ను పీకించుకోవడం అంటే ఆయనకు చెప్పలేని భయం.


అంతలో ఆయన దగ్గిరకు ఒక స్నేహితుడు వచ్చాడు. మౌల్వీ అవస్థను చూచి ఆయన సలహా ఇవ్వకుండా ఉండలేకపోయాడు.

"ఆ పన్ను పీకించెయ్యకూడదుటయ్యా. ఇంత బాధ పడకపోతనూ? అందులో అంత భయపడవలిసిన దేముందీ? నా నోట్లోనే కనక అటువంటి పుప్పిపన్నువుంటే తక్షణం పీకించి పారేద్దును"

దానికి మౌల్వీ ఇల్లా సమాధానం ఇచ్చాడు.

"అవును. నీ నోట్లోనే కనక అం పుప్పిపన్నువుంటే నేనూ తక్షణం పీకించి పారేద్దును." ●

మౌల్వీ నసిరుద్దీన్ — కథలు
శ్రీ మహీధర నళినీ మోహన్



మౌల్వీ నసీరుద్దీన్‌కి ఎప్పుడో ఒకప్పుడు పడిసిధిలో జగడం అయింది. రాజభటులు మౌల్వీని పట్టుకుని కాజీ దగ్గరకు తీసుకువెళ్ళారు. అంతకు కొద్ది రోజులు ముందరే మరేదో నేరానికి మౌల్వీ 'అదాలత్' కి వచ్చి ఉండటం కాజీకి గుర్తు వచ్చింది.

"ఏమయ్యా! నీకు సిగ్గులేదూ? ఇది అప్పుడే రెండోసారి నువ్వు ఇక్కడికి రావడం' అని మందలించాడు కాజీ.

"అందులో విశేషం ఏముందీ?" అన్నాడు మౌల్వీ అమాయకంగా.

"పెద్దమనిషి అయిన వాడికి ఇక్కడికి రావలసిన పని ఉండదని నీకు తెలియదూ?

మౌల్వీ వినయంగా ఇల్లా అన్నాడు.

"తమ మాట కాదనలేను. నేను ఇక్కడికి రావడం ఇది రెండోసారి మాత్రమే తమరు ప్రతిరోజూ దయచేస్తూ ఉంటారుకదూ!" ●

కర్త-కర్మ-క్రియ!

విహారి & శాలివాహన



మళ్లీ టైం చూసుకున్నాడు మధుసూదనం. ఆరూ పదిహేడైంది.

ముసలివాని శౌర్యంవలే, సాయంసూర్యుని ప్రతిభకూడా తగ్గి, కిరణాలు చిన్నబోతున్నై.

'గమ్యాన్ని బారెడుదూరంలో ఉంచుకుని గూడా ఆ దూరాన్ని అధిగమించటానికి అంత జాప్యం చేస్తాడెందుకో ఈ ముసలి సూరన్న' అనుకున్నాడు మధుసూదనం.

వీధి చివరికి చూస్తున్నవాడల్లా వెనుదిరిగి ఇంటివైపు చూశాడు. గడియ పెట్టబడిన తలుపుకు తాళం వ్రేలాడుతోంది. వరండావరకూ వెళ్లి కిటికీలోనుంచి లోపలికి చూశాడు. టేబులుమీద పుస్తకాల సంచీలేదు. వెంటనే వెనుదిరిగి వచ్చి ఇంటిముందు అటూ ఇటూ పచార్లు చేయడం మొదలెట్టాడు.

ఉమ యింకా ఎందుకు యింటికి చేరుకోలేదో అతనికి అర్థంకాలేదు. అతనికెందుకో భయం భయంగావుంది. మనసులోని దిగులు పరికొంచెం లావైంది.

తను ఎన్నోసార్లు చెప్పేడు స్కూలు మూసేయగానే ఇంటికి చేరుకోమని. ఉమ మాట్లాడదు. నవ్వుతుంది. అందంగా, తీయగా చిలిపిగా నవ్వుతుంది. 'తల్లిపోలిక' అనుకున్నాడు.

'ఆనవ్వులోనూ, రూపంలోనూమాత్రమే' అని సవరించుకున్నాడు. అంతకుమించి ఉమ తల్లినిపోలటం అతని కిష్టంలేదు.

ఉమ స్కూలునుంచి రావడం క్షణం ఆలశ్యమైతేచాలు మనసుకు పిచ్చెత్తినట్లుగా వుంటుంది. ఎందుకో అతనికి అర్థంకాదు. కాని, కారణం కనిపెట్టాలని ఆలోచిస్తే మాత్రం అతని కనిపిస్తుంది. 'దీనికంతటికీ కారణం సరోజ' అని.

మధుసూదనానికి మొహం ఎఱ్ఱబడింది. సరోజ జ్ఞాపకం వచ్చి, ఆమెమీద కోపంతో ఉడికిపోయాడు.

''నాన్నా! నాన్నా!!'' మధుసూదనం తేరుకున్నాడు. ఎదురుగా కూతురు. అసిగింట

నుంచి తను ఎదురు చూసిన ఉమ.

"వచ్చావా ఉమా! నా పిచ్చి ఉమా! ఇవాళ ఇంత ఆలశ్యం చేశావేం తల్లీ" ఉమను దగ్గరకు తీసుకుని, ఆమె వీపును చేత్తో నిమిరాడు ఆప్యాయంగా.

ఉమ మాట్లాడలేదు. తండ్రి తనసలా దగ్గరకు తీసుకున్నప్పు డెందుకో బెరుకుగా ఉండిపోతుంది. బహుశః తల్లి జ్ఞాపకం వస్తుందేమో

ఉమ మాట్లాడకుండా సంచీలోని తాళం చెవిని వెదికి తండ్రిచేతి కిచ్చింది. మధుసూదనం తాళంతీసి లోపలికి నడిచాడు, ఉమ భుజంమీద చేయివేసి నడిపిస్తూ.

* * *

ప్రొద్దుటినుంచి తలుపులు మూసి ఉంచటంవల్లగాబోలు ఇంట్లోకి అడుగు బెట్టగానే వెచ్చని ఆవిరి కొట్టింది మధుసూదనానికి. 'గుంయ్' మంటూ ఈగల లాంటి దోమలు అతని మొహంముందుకు వచ్చి స్వాగతం పలికాయి. ఇంట్లోనుంచి మాగుడు వాసనవచ్చి అతన్ని చుట్టి వేసింది.

మధుసూదనం లైటు వేశాడు. గది అంతా వెల్తురుతో నిండిపోయింది. గదిలో సామానంతా చిందర వందరగా వుంది. నడుస్తుంటే కాళ్ళక్రింద యిసుక గరగర మంటోంది. మధుసూదనం గట్టిగా నిట్టూర్చాడు.

ఉమ తండ్రివైపు చూసింది. మధుసూదనం యింకా యింటి పరిస్థితిని పరికిస్తూనే ఉన్నాడు. ఉమ పుస్తకాల సంచిని టేబులుమీదపెట్టి, క్రిందపడి వున్న పుస్తకాల్ని, గ్లాసుల్ని తీసి, ఎక్కడి వాటి నక్కడ పొందికగా అమర్చింది. చీపురు తీసుకుని గదినంతా శుభ్రం చేసింది.

మధుసూదనం అప్పటికి వూపిరి పీల్చుకో గలిగేడు.

తండ్రి ముఖం ప్రసన్నం కావడం ఉమకు కొండంత సంతోషాన్ని కలిగించింది. నోరు విప్పి మాట్లాడటానికి కొంచెం ధైర్యం వచ్చింది. "ఇవాళేందుకో సీత రాలేదు నాన్నా" అంది.

"రేపు రానీ నాన్నా. మాన్పించ వేస్తాను. తిక్క కుదుర్తుంది."

* * *

తండ్రిమాటలకి ఉమ బిక్కమొహం వేసింది. అది చూసి మధుసూదనం "పోనీలేమ్మా. దిగులెందుకు, మరోమనిషి దొరక్కపోతుందా మనకు. లేకపోతే...చెప్పా పెట్టకుండా పనికి రావడం మానేస్తుందీ! ఇబ్బంది పడిపోతామని తెలీదూ?" అన్నాడు.

"ఏదో ఇబ్బందివల్లనే రాలేకపోయుంటుంది నాన్నా!" అనేసి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది ఉమ.

మధుసూదనానికి తెలుసు. ఉమకు సీత అంటే ప్రాణమని. సీతను పని మనిషిగా కాకుండా ఒక ఆత్మీయురాలిగా, ఉమ భావిస్తుంది. సీతగూడా ఉమని ఆప్యాయంగా చూసుకుంటూ, ఇంటిపనిమనిషిగా కాకుండా ఇంట్లోని ఒక వ్యక్తిగా మసలుతుంది. పదేళ్ళు నిండని ఉమను యజమానురాలిగానూ గౌరవిస్తుంది. స్నేహితురాలిగానూ సహాయం చేస్తూ అండగా ఉంటుంది. శ్రేయోభిలాషిగా సలహా లిచ్చే సీతను ఉమ తల్లిరూపంలో చూస్తుంది. మధుసూదనానికి తెలుసు వాళ్ళ అనుబంధం. వారిద్దరూ అలా దగ్గరగా వుండటం తన అంతస్తుకు గౌరవ హీనమని అప్పుడప్పుడు అనుకున్నా, వారి అనుబంధాన్ని అతనెన్నడూ విడదీయాలను కోలేదు. అలా అనుకోక పోవడంలో అతని స్వార్థం లేకపోలేదు. పసితనమనే తెల్లని మేలిముసుగులో నుంచి ప్రపంచాన్ని చూసి అర్థం చేసుకోవలసిన వయసు ఉమది. తనకు తెలియని, తెలుసుకోతగిన విషయాలెన్నో తల్లిదగ్గర నేర్చుకోవలసిన వయసది. తల్లికాకపోతే తల్లిలాంటిమరో తల్లిదగ్గర ఉమకా అవకాశం లభించిందికదా అని సమాధానపడేవాడు మధుసూదనం.

అలా తను సమాధానపడినా అప్పుడప్పుడూ ఉమతల్లిని తలపోస్తున్నట్లని పిస్తుందతనికి. తన ముద్దులకూతురు తల్లికోసం బెంగపెట్టుకుంటుంది. అప్పుడతనికి బాధ కలుగుతుంది.

తనబాధకు కొలమానమేది లేదా కాదూ?

"ఉమా!" ఏదో జ్ఞప్తికి వచ్చి పిలిచాడు మధుసూదనం.

"ఆ" ఉమ పలికింది లోపల్నుంచి. పలికిన ఆమెకంఠం వణికింది. మధుసూదనం ఆదుర్దాగా అక్కడకు వచ్చాడు. ఉమ నోమూలగా గువ్వలా కూర్చుని వుంది.

"ఏమిటమ్మాయ్"

ఉమ నవ్వింది. "చన్నీళ్ళ స్నానంచేసి వచ్చాను నాన్నా. అందుకని..... చలి......"

"పిచ్చిపిల్లా" మధుసూదనం నవ్వు కున్నాడు. ఇప్పుడు తనూ స్నానంచేయాలి, ఎలా?

సరోజ అలవాటు యిది. అర్ధరాత్రి అయినా, పిడుగులతో వర్షం పడుతున్నాసరే అందరూ స్నానం చేయాల్సిందే.

సీతవుంటే వేన్నీళ్ళ పైకెత్తితే ఆ అలవాటుగా. ఉమ, తనూ స్నానంచేసేవాళ్ళు.

ఇవాళ సీత రాలేదు. అయినా ఉమ ఆ అలవాటును మానలేక పోయింది. ఆ అలవాటు తల్లినేర్పింది. అంటే ఉమతల్లిని మర్చిపోలేదన్నమాట. మరి తను? తనుసరోజను మర్చిపోగలడా? కుమార్తె ముద్దుమాటల్ని మర్చిపోగలడా? కాని... ...కాని....సరోజ మర్చిపోగలదు తనను, ఉమను మర్చిపోగలదు. మర్చిపోయింది కూడా.

"స్నానం చేసిరా నాన్నా" ఉమ పిలుపుతో ఉలిక్కిపడ్డాడు మధుసూదనం. ఉమ పరికిణీ, జాకెట్టూ తొడుక్కుని, తలదువ్వు కుంటోంది. అద్దంలోనుంచి ఉమ మొహం కనిపించింది. గభాలున చూస్తే సరోజ మొహమేమో ననిపిస్తుంది. సరోజ మొహంచూసి సరిగ్గా సంవత్సరమైంది. ఒక్కసారైనా చూసి వెళ్ళిందా? కనీసం ఓ ఉత్తరం ముక్కైనా వ్రాసిందా? ఊహూఁ సంతరం. సంతంసెగ్గాలి. బ్రతుకులేమైతే తనకేం?

"స్నానానికి వెళ్ళలేదేం నాన్నా? నీకూ చలివేస్తుందా?" ఉమ నవ్వింది.

"అబ్బే లేదమ్మా. నాకు చలేమిటి" అంటూ పెరట్లోకి నడిచాడు మధుసూదనం.

వెన్నెలలేని చీకటిరేయి చిక్కగా, నల్లగా ప్రియురాలికళ్ళకాటుకలాగా ఆవరించివుంది.

ప్రక్కభాగంలోని రమణయ్యగారు అప్పుడే వచ్చారు లావుంది, వారు షెడ్‌లో పెడుతున్నారు.

మేడ పైభాగంలోని దంపతులు ఏవో కబుర్లు చెప్పుకుంటూ పకపకలాడుతున్నారు.

ఆవాతావరణంలోని మధుసూదనం బాధ

కర్త–కర్మ–క్రియ!

...సులో ముల్లు గుచ్చుకుంది.

"నాన్నా!" ఉమ అతన్ని పిల్చింది.

"ఏమ్మా"

"ఈ పూటకూడా గోపాలంచేత క్యారియర్ తెప్పించనా?"

క్షణం మౌనంగావుండి అన్నాడు మధుసూదనం "తప్పేదేముందమ్మా? తెప్పించు" ఒకరిమీద ఆధారపడితే జీవితం యింతే అనుకున్నాడు మధుసూదనం సీత రాకపోవడంవల్ల తనకెంత ఇబ్బంది కలిగిందీ రోజు! పాపం గోపాలం మంచివాడుకాబట్టి ప్రొద్దుట అడగంగానే క్యారియర్ తెచ్చిపెట్టి పుణ్యంకట్టుకున్నాడు. ఈ పూట కూడా తెచ్చిపెట్టకపోతాడా? టవలుతో వళ్లు తుడుచుకుంటూ అనుకున్నాడు మధుసూదనం.

మధుసూదనానికి సరోజగుర్తు వచ్చింది మళ్ళీ. గోపాలాన్నిగురించి అనుకున్నప్పుడల్లా సరోజ గుర్తువస్తుంది. తనకప్పుడప్పుడు అనుమానం కలుగుతూవుంటుంది. తనకంటెగోపాలం తెలివిగల వాడేమోనని. గోపాలంభార్య గవర్నమెంటు హాస్పిటల్లో నర్సుగా పనిచేస్తోంది. గోపాలమే డి. యం. వో. గారి కాళ్లావేళ్లాపడి భార్యకు ఉద్యోగమిప్పించాడని చాలామంది అనుకుంటారు. మరితను? అదృష్టవ్య గోపాలం తెలివి కలవాడా లేక.........

"నాన్నా" ఉమపిలుపు అతని ఆలోచనల్ని త్రెంపివేసింది.

ఉమక్యారియర్‌తీసి రెండుపళ్ళేలలోనూ అన్నంవడ్డించింది. మధుసూదనం కూర్చున్నాడు. అన్నం అంతా మెదాపిండి ముద్దలావుంది. కూరలు ఏకూరలయిందీ చెప్పలేనంతగా రూపాన్ని,రుచినీ పోగొట్టుకున్నై. మరి సంవత్సరం నుంచి తాను ఆరగిస్తున్న ఆహారం ఇవే.

తన కిష్టమైనవిధంగా వంటచేసి ప్రక్కన కూర్చుని కొసరి కొసరి తినిపించే సరోజ రూపం అతనికళ్ళకు కట్టింది.........ఈ హోటలు మెతుకుల్ని తనే తినలేక

పోతుంటే పాపం ఉమ ఎలా పొట్టనింపు కుంటోందో.........

ఉమచేయికడుక్కుంది. మధుసూదనం మనసు చివుక్కుమంది. "అప్పుడే చేయి కడుక్కున్నావేం, ఉమా ?"

"సహించలేదునాన్నా. స్కూల్లో ఇవాళ పిల్లలందరికీ టీపార్టీ చేశారు."

మధుసూదనం కొంతవరకు మనసును కుదుటపర్చుకున్నాడు. తను కూడా భోజనం ముగించుకుని లేస్తూ "ఏమిటీ విశేషం స్కూల్లో" అనడిగేడు.

ఉమ గిన్నెల్ని ఒకదానిమీద ఒకటి పర్దుతూఅంది. "మావెంకటరత్నం మేష్టారు లేరూ, ఆయన్ను గుంటూరు ట్రాన్స్ఫర్ చేశారు. అందుకని....."

"అలాగా. అరే పాపం. చాలామంచివాడ మ్మాయ్, ఎందుకువేసేరో అంతదూరం" కుతూహలాన్ని కనబరిచేడు మధుసూదనం.

"ఆయన భార్యకి ఉద్యోగం వచ్చిందిట నాన్నా అక్కాళ్లో"

ఉమ సమాధానానికి మధుసూదనం గతు క్కుమన్నాడు.

పక్కమీద పడుకున్నాడేగాని మధు సూదనానికి నిద్రపట్టలేదు. ఏవేవో ఆలో చనలు. ఏవేవో స్మృతులు దోమల్లాగానే సవారీ చేస్తున్నాయి.

కొంతమందికి ఇష్టమైన పనులు మరి కొందరికి అయిష్టాన్ని గలిగిస్తై. ఎదుటి వారిపనులు మనకు అయిష్టంగా తోచి నప్పుడు మన అయిష్టతను వ్యక్తంచేసి వారిని ఆపన్ను చేయనివ్వము. కాని అయిష్టతను మనం వ్యక్తం చేయలేకపోయినా, లేక మనమాటను వారు లెక్కచేయకపోయినా మనసుకు కష్టం తప్పదు. ఇరువురికీ సామరస్యం కుదరనప్పుడు, సర్దుకపోదామని అనుకోటం లొంగిపోవడమేమోనని భావించి నప్పుడు దారులువేరుకాక మానాయా?

"ఎల్లుండి నుంచి శలవులునాన్నా!" ఉమ దుప్పటి కప్పుకుంటూ అంది. మధుసూదనం విన్నాడు. విని ఓక్షణం ఏమీ మాట్లాడలేదు. ఉమ ఆసంగతి ఎందుకు చెప్పిందో అతనికి అర్థమైంది. శలవుల్లో నైనా అమ్మనోకసారి చూసిరావాలని ఆపసిదానిఆరాటం. అమ్మను చూడాలంటే శలవు రానక్కర్లేదని ఆపసిహృదయానికి తెలీదుపాపం. శలవులు లేవందువల్లనే కాదుగా సరోజ ఇక్కడకురానిది. కాని.....

"నాన్నా!"

"ఆ విన్నానమ్మా"

ఉమ ఇక మాట్లాడలేదు. కొంచెంసేపు అటూఇటూ మసిలి నిద్రపోయింది.

మధుసూదనం గంటసేపు ఆలోచించాడు. ఇలాంటి గంటలు ఇదివరకుఎన్నో ఆలోచించాడు. సంవత్సరం నుంచీ ఆలోచిస్తూనే వున్నాడు కాని సమస్య తెగటం లేదు. తను ఏమీచేయలేక పోతున్నాడు. ఒకసారి ఏర్పడిన భావనల్ని, వెలిబుచ్చిన అభిప్రాయాల్ని కాదని ఇప్పుడు రాజీపడలేక పోతున్నాడు. కాలం తనకనుకూలంగాకలసి రాకపోతుందా అనే ఆశాభావంతోనే ఇంత కాలం గడిపేడు.

"అమ్మా! అమ్మా!!"

ఉమ కలవరించింది. అతనిగుండెల మీద సమ్మెటతో కొట్టినట్లైంది. మధుసూదనం నిట్టూర్చేడు.

అతనికి తెలుసు అది కలవరింతేఅయినా పసిహృదయం లోనుంచి పైకుబికిన ఆవేదనని.

అతనిమనస్సు ఉమను వదలి సరళవైపు ప్రయాణించింది.

* * *


సరోజ ఇంటికొచ్చేసరికి చాలా పొద్దుపోయింది. అలా ప్రొద్దుపోయి ఇంటికి రావడం ఆమెకుబాగా అలవాటయింది. ఇటీవల రంగరాజమ్మగారితో స్నేహం కలిసిన తర్వాతనే ఆమె ఇలా ప్రొద్దుపోయి ఇంటికిరావడం. రంగరాజమ్మగారు కలెక్టరు గారి సతీమణి. 'మహిళామండలి' అధ్యక్షురాలు. మరి ఆవిడ కూర్చోబెట్టి మాట్లాడుతుంటే కాదని ఎలారాగలదు సరోజ మాత్రం? అదీగాక ఆవిడమాట్లాడుతుంటే సరోజకు హాయిగా తీయగా జాతిసర్పానికి నాగస్వరం వూదినట్లుగా వుంటుంది. వాక్చాతుర్యముతో బాటు మాట్లాడుతూనే ఎదుటి వారి హృదయాల్లోని నిగూఢమైన రహస్యాల్ని ఇట్టే చదివేయగల నేర్పు రంగరాజమ్మ గారికి వుందని సరోజకుతెలుసు.

రమణమ్మగారికి ఇవన్నీ తెలీవు. ఆమె తెలుసుకున్నదల్లా ఒకటే, వ్యర్థమైన కబుర్లతోకాలాన్ని వృథాచేస్తూ సరోజ ఆలస్యంగా ఇంటికి వస్తోందని.

సరోజ వచ్చి రాగానే కుర్చీలో కూలబడి కణతల్ని చేతివ్రేళ్లతో నొక్కుకుంటూ కూర్చోటం గమనించింది రమణమ్మ గారు.

"ఏమిటే అలావున్నావ్. వొంట్లో బాగోలేదా" అని అడిగింది కూతురుకు దగ్గరగా వచ్చి.

సరోజ తలపైకెత్తి చూసింది "ఏమీ



లేదమ్మా! తలనొప్పిగా వుంది అంతే"

రమణమ్మగారికి కూతుర్ని దెప్పటానికి అవకాశం దొరికింది సరోజఅంటే ఆవిడకి ఎంత అభిమానమున్నా, ఇటీవల ఎందుకో, సరోజ ప్రవర్తన ఆమెకు అసంతృప్తిని కలిగిస్తున్నది అయినా ఆవిడ ఏమీ మాట్లాడదు మాట్లాడినా, తన మాటకు విలువవుండదని ఆమెకుతెలుసు

"గంటలతరబడీ కబుర్లుచెప్పుకుంటూ కూచుంటే తలనొప్పేం ఖర్మ, కొంత కాలానికి పిచ్చికూడా పుడుతుంది" అంది

మరోసమయంలో ఐతే తల్లితోవాదనకు దిగి, తనేమీ అనవసరమైన కాలయాపన చేయుడంలేదని ఆమెను నమ్మించేదేగాని, ఇప్పుడు అందుకు తలపడదలుచుకోలేదు సరోజ శరీరమంతా చితుకగొట్టి నట్లు నొప్పులుగావుంది మనసుకు విసుగ్గా వుంది. అందుకని తల్లికి సమాధానం చెప్పకుండానే మాటసుమారుస్తూ "కుమార్ నిద్రపోయాడా" అని అడిగింది

"నిద్రపోక ఎంతసేపని కూర్చుంటాడు వాడుమాత్రం. నీకోసం ఎదురు చూసి చూసి ఇప్పుడే పడుకున్నాడు" అంది రమణమ్మ గారు.

"ఆకలవుతోంది అన్నంపెట్టు, స్నానం చేసివస్తాను" సరోజ లేచింది

"తలనొప్పిగా వుందంటూ ఇప్పుడు స్నానం చెయ్యకపోతేనేం?"

తల్లిప్రశ్నకు జవాబు చెప్పకుండానే సరోజ మౌనంగా అల్మారులోని సబ్బుపెట్టెను తీసుకొని స్నానాలగదికి వెళ్లింది

"నామాట ఎందుకు వింటావులే నీవు" అంటూ వంటగదికి దారి తీసింది రమణమ్మ గారు.

రమణమ్మగారు రెండు కంచాల్లోనూ అన్నం వడ్డించింది అది చూసిన సరోజ మొదట ఆశ్చర్యపోయింది. ఆయనగారు లేరు గదా మరి రెండో కంచం ఎవరికి అనుకుంది. అంతలోనే తన ఆలోచనకు తనే నవ్వుకుంది. ఇలా పొద్దుపోయిన రోజు తనతోపాటు తల్లి కూడా వడ్డించుకుంటుంది

సరోజకు భర్త జ్ఞాపకం వచ్చాడు. తామి

కర్త-కర్మ-క్రియః!

ద్దరూ ఆవిధంగా ఎదురెదురుగా కూర్చుని భోంచేసిన రోజులు జ్ఞప్తికి వచ్చాయి

"కూర్చోవేమే నిల్చుని అలాచూస్తావేం? అంది రమణమ్మగారు, ఒక కంచాన్ని ముందుకు లాక్కుంటూ

ఆలోచనల్ని విదిలించుకుంటూ కూర్చుంది సరోజ "నీ వింకా అన్నం తినలేదూ?" అని అడిగింది తల్లివైపు జాలిగా చూస్తూ పాపం, ఆవిడసలే రోగిష్టి మనిషి అప్పుడప్పుడూ రక్తపుపోటు వస్తూ వుంటుంది ఇంటెడు చాకిరి మీద పడటంతో ఆవిడ మరీ నలిగినట్లు కనిపించింది సరోజకు

"కూతురికి అన్నం పెట్టకుండా ఏతల్లి అన్నం తింటుందే" అన్నది రమణమ్మగారు సరోజ ముఖంలోకి చూస్తూ

చెళ్లున కొట్టినట్లయింది సరోజకు ఉమ గుర్తుకు వచ్చింది ఎలా వుంటుందో, ఎలా చదువుకుంటుందో, తను దగ్గర లేకపోవడంవల్ల ఎన్ని ఇబ్బందులు పడుతోందో ననిపించింది అంతలోనే తల్లి మాటల్లోని వ్యంగ్యం స్ఫురించి అవమానంతో కుచించుకపోయింది తలవంచుకుని అన్నం ముద్దను నోట్లో పెట్టుకుంది

"నాకు తెలీక అడుగుతానుగానీ, ఎన్నాళ్లీ పంతాలు? ఊహ తెలుస్తున్న పిల్లల్ని చెరొకరు అట్టే పెట్టుకుని ఎవరి దారిన వాళ్లు ఉద్యోగాలు చేసుకుంటూ, వూళ్లేలుతుంటే ఆపిల్లల మనసులు విరిగిపోవూటే?"

సరోజ తల్లివైపు చూసింది కోపంగా రమణమ్మగారు తలదించుకుని అన్నం కలుపుకుంటోంది. క్షణంసేపు ఇరువురు మాట్లాడలేదు సరోజకు అన్నం తినాలనిపించలేదు. కాని తినకుండా లేచిపోతే తల్లి బాధపడుతుంది ఆమె కూడా తినకుండా లేస్తుంది

"అయితే, కాపురం చేసుకోటం కంటే నీకీ వుద్యోగం చేసుకోవడమే హాయిగా వుందా?"

సరోజ ఇక సంహించలేకపోయింది "నీకెన్నిసార్లు చెప్పేను ఆ విషయాల్ని కదపవద్దని? ఎవరి బాగోగులు వాళ్లు చూసుకోగలరు. నీవేం వుద్ధరించ నక్కర్లేదు" అనేసి చేయి కడుక్కుని లేచి వెళ్లింది

"ఎవరి బాగోగులు వాళ్లు చూసుకోవడమే కాదు, మరొకరి బాగోగులు చూడవలసిన అవసరం కూడా మీకు వుంది. మనస్పర్థలతో మీ జీవితాల్ని మీరు పాడు చేసుకున్నా, పిల్లల మనసుల్ని కలుషితం చేసి, వాళ్ల భవిష్యత్తును పాడుచేసే హక్కు మీకు లేదు" ఆవేశంగా అంటున్న రమణమ్మ గారి మాటలు సరోజకు వినిపించకపోలేదు.

కళ్లు మూసుకుని పడుకుంది సరోజ. ప్రపంచమంతా స్వార్థంతో నిండినట్లు తోచింది ఆమెకు ఆ స్వార్థంతో ప్రతి వ్యక్తి ఒకే కోణంలో నుంచి చూడటం, ఆలోచించటం జరుగుతుంది తాము మారకుండానే తమ కనువైన విధంగా మారమని ఇతరులను వత్తిడి చేస్తుంటారు

సరోజ అది సహించలేదు అందుకే ప్రపంచమంటే ఒకవిధమైన అసహ్యం కోపం ప్రబలిపోయాయి ఆమెలో ఆకోపాన్నీ అసహ్యాన్నీ ప్రదర్శించే మార్గం తోచక పిచ్చెత్తినట్లు అనిపిస్తుందామెకు కసిదీరేలా ఏడుద్దా మనిపిస్తుంది కాని అదీ చేయలేక పోయేది ఇప్పుడూ అదే అవస్థకు లోనైందామె

ప్రక్కకు తిరిగి పడుకుంది సరోజ. అవతల చిన్న మంచంమీద కుమార్ నిద్ర పోతున్నాడు నిద్రలోనే నవ్వుతున్నాడు. ఎందుకోమరి వాడు నెలరోజుల నుంచీ నిత్యం అడుగుతున్నాడు "అమ్మా నాన్న గారు ఎప్పుడు వస్తారే", "అక్కయ్య ఏం చేస్తుంటుందిప్పుడు", "నాన్నగారు ఇహ రానేరారా" అని తనేం సమాధానం చెప్తుంది?

'అల్లుడికి ఇష్టం లేనప్పుడు నీవెందుకే వుద్యోగం చేయడం?' అనే తల్లి ప్రశ్నకు ఏం సమాధానం చెప్తుంది?

"భార్యాభర్త లిద్దరూ ఒకే వూళ్లో వుంటూ ఉద్యోగాలు చేసుకోటానికి ప్రభుత్వం సదుపాయాలు చూపెడుతూంది కదా! మరి మీ వారొక చోట, మీరు మరోచోట ఉద్యోగం చేయడమేమిటి? మీరేదో దాగు

న్నట్లున్నారు. నిజం చెప్పండి. నా చేతనైన సాయం చేస్తాను'' అనే రంగరాజమ్మ గారికి ఏం సమాధానం చెప్తుంది?

తను ఎవరి ప్రశ్నకూ జవాబు చెప్పలేదు. చెప్పగలిగినా ఎందుకు చెప్పాలి? తను వుద్యోగం చేయడం ఆయన కెందు కిష్టం వుండక పోవాలి అనే తన ప్రశ్నకు ఎవరు సమాధానం చెప్పేరు? ఆడది అయినంతమాత్రంచేత ఉద్యోగం చేయకూడదని ఎక్కడా లేదే? అదేం తప్పుడు పని, హీనమైన పనీకాదే! డిగ్రీలు పుచ్చుకుని వాటికి 'ఫ్రేం' కట్టించి గోడకు తగిలించుకోడమేనా చదువుల సార్థక్యం?

"నీవూ వుద్యోగం చేస్తే, పిల్లల పోషణ, ఇంటి వ్యవహారాలు ఎవరు చూస్తారు?'' తను వుద్యోగం చేయటానికి ఆయన అభ్యంతరం అదే ఐతే, అందుకు తాను సమాధానం కూడా చెప్పింది. "మా అమ్మ వున్నది. అందరికీ పెద్దదిక్కుగా వుంటూ అన్నీ సర్దుకపోతూ వుంటుంది. ఒక్కడి సంపాదన మీదే అందరూ ఆధారపడి, అన్ని అవసరాలనూ గడుపుకోలేక, అవసరానికి ఆదుకునేందుకు పది కాసులు వెనుక వేసుకోలేక, చాలీచాలని ఇరుకు జీవితాలు గడిపే కంటే, అవకాశం వున్నప్పుడు భార్యాభర్తలిరువురు ఉద్యోగాలు చేసుకుంటే తప్పేం వుంది? కుటుంబ నిర్వహణకు నా వుద్యోగం ప్రతిబంధకమైనప్పుడు, దాన్ని తప్పకుండా రిజైన్ చేస్తాను'' అని. "నీ వెన్నైనా చెప్పు. నీవు వుద్యోగం చేయడం నా కిష్టం లేదు.'' అర్థం లేకుండా, తగిన కారణం చూపకుండా చెయమన్న ఏ పనినీ తను చేయలేదు. అసలా ఆలోచననే హర్షించదు. ఉద్యోగంలో చేరటానికే నిర్ణయించుకుంది.

"ఇలా వెళ్లవలసి వస్తుందని నేను వూహించనైనాలేదు. అనుకోకుండా ఈ వూరు నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారు. వెళ్లక తప్పదు.'' ఇవే ఆయన మాటలు ఆరోజు. తను వుద్యోగంలో చేరవలసినది ఆరోజే. ఆయన మాటలు తనను ఎంతగానో కృంగదీశాయి. తనకు తెలుసు, ఆయన కావాలని ఒదిలీ చేయించుకున్నారని, తను ఆయన సలహాని పాటించి, వచ్చిన వుద్యోగాన్ని తిరస్కరించనందుకు శిక్ష కాబోలు, ఆయన

అలా బదిలీ చేయించుకుని పారిపోవటం. పట్టుదలల్ని పెంచుకుంటూ తమ పట్టు విడవని వాళ్లంటే తనకు గిట్టదు. అందు కనే, ఆ కోపంతోనే అనేసింది "మీరు కోపం వచ్చి వెళ్లినాసరే నేను వుద్యోగంలో చేరడం మానను. మా అమ్మ కష్టపడి చదివించిన యస్సెల్సీ తెచ్చిపెట్టిన వుద్యోగం యిది" అని.

ఒకరి సమాచారాన్ని మరొకరికి అందజేస్తూ దేశాని కంతటికీ వెన్నెముక లాంటి డిపార్ట్‌మెంటులో ఉద్యోగం దొరికినందుకు తనకు చాలా ఆనందం కలిగింది. అయితే తన ఆనందాన్ని పంచుకోటానికి భర్త చేరువలో లేనందుకు విచారమూ కలిగింది. ఉత్తరం ద్వారానైనా తన ఆనందాన్ని ఆయనతో పంచుకోవాలనుకుని వ్రాసింది కాని దానికి సమాధానం రాస్తారో లేదో సమాధానం రాయకపోతే తన అభిమానం ఎంత దెబ్బతింటుంది? అది తను సహించలేదు. అందుకే వుత్తరాన్ని పోస్ట్ చేయలేదు.

సరోజ లేచి టైం చూసింది. పదిన్నర దాటింది. ఈ రోజెందుకో మనసు గతాన్ని పునశ్చరణ చేసుకుంటోంది. అందుకు మనుషులు కూడా దోహదం చేస్తున్నారు. రంగరాజమ్మగారు అడిగిన ప్రశ్న చెవుల్లో గింగురుమంటోంది. జవాబుగా తను చెప్పిన కథంతా విని విషాదంగా నవ్వింది ఆవిడ. "చాలా విచారంగా వుంది సరోజాదేవి? ఈ రోజుల్లో కూడా ఇంకా అలాంటి వాళ్లు వున్నారంటే అది మన దురదృష్టమనే అనుకోవాలి. కాని మనం లొంగిపోకూడదు. మన ప్రయత్నం మనం చేయాలి తప్పదు. పెద్దల కోసం కాకపోయినా పసికందుల కోసమైనా తప్పదు. త్వరలోనే పిల్లవాళ్లి మరచి మీ దంపతులు నాకు విందు చేయాలి" అని నవ్వుతూ భుజం తట్టింది. తన మనసుకు తాత్కాలికంగానైనా వూరట కల్గినట్లైంది.

రంగరాజమ్మగారి మాటలు ఒక సందేశాన్ని ధ్వనింపజేశాయి సరోజకు. అప్పుడు 'తల్లి మోహం చూడకుండా తనయ, తండ్రి మోహం చూడకుండా తనయుడు ఎన్నాళ్లు

కర్త-కర్మ-క్రియ

వుండగలరు? అలా వారిని వేరు చేసే హక్కు తల్లిదండ్రులకుందా?' అనుకుంది సరోజ.

సరోజకు మనసంతా చీకాకైపోయింది. ఏదో వెలితి తన నిత్యజీవితంలో కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. ఆ వెలితిని పోగొట్టుకోవాలి. కాని మార్గం ఏమిటి? తను వుద్యోగం మాత్రం వదులుకోకూడదు ఇప్పట్లో.

ఏవేవో ఆలోచిస్తుంటే మనసు సుషుప్తిలోకి జారిపోయింది.

* * *

"ఉమా! నేవెళ్తున్నానమ్మా. ఒక్కదానివీ జాగ్రత్తగా వుండు తల్లీ ఇంట్లోనే. ఈ రోజు సాయంత్రం మీ స్కూలు ఎక్కడో విచారించి అవసరమైన సదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తాను. రేపట్నుంచీ నీవు బడికి వెళ్లుదువుగాని. వెళ్లిరానా మరి? కొత్తవూరు, కొత్త చోటని భయమేమీ లేదుకదా!"

"భయమేం లేదునాన్నా. వెళ్లిరా" ఉమ నవ్వును తెప్పించుకుంటూ అంది.

ఉమ లేత పెదవుల మీద వెలిగిన చిరునవ్వు సగం ధైర్యాన్నివ్వగా వడివడిగా అడుగులు వేసుకుంటూ ఆఫీసుకు నడిచాడు మధుసూదనం. దారిలో కనిపించే కొత్త కొత్త మొహాల్ని అలవోకగా చూస్తూ, 'ఈపూట టైంలేదు తర్వాత నిదానంగా పరిచయం చేసుకుంటాను' అన్నట్లుగా చూస్తూ నడుస్తున్నాడు. మలుపు తిరగంగానే కనిపించిన మనిషి, అతన్ని అడుగు ముందుకు వేయనివ్వలేదు. మధుసూదనం నోట మాటరాక అలాగే నిలబడిపోతే, నిలువెత్తు మనిషినీ పూర్తిగా తడిపింది చెమట.

సరోజ! తన అర్ధాంగి!! ఉమ తల్లి!!!

మధుసూదనాన్ని చూసిన సరోజ కూడా అలాగే ఐపోయింది.

"నీవు ఇక్కడి కెందుకు వచ్చావ్?"

"మీరెందుకు ఇక్కడికి వచ్చారు?" ఇరువురి ప్రశ్నలలా ఢీకొన్నై.

నిండు సంవత్సరంపాటు ఎడబాటును సహించి, నడిరోడ్డు మీద ఒకరికొకరు తారసిల్లిన ఆ దంపతులు అంతకంటే ఎక్కువ మాట్లాడుకోలేకపోయారు. వారి కన్నులు మాత్రం వాటి భాషలో స్వేచ్ఛగా మాట్లాడుకున్నై.

సరోజను చూడగానే మధుసూదనానికి ఇంటి దగ్గర ఒంటరిగా వున్న ఉమ గుర్తు వచ్చింది. తనకోసం పరితపించే కుమార్ కనిపించాడు.

సరోజకు అనిపించిందొక్కటే. 'ఉమ, కుమార్ తనకి రెండు కన్నులు. వారిద్దరినీ విడదీసే హక్కు తమ దంపతులలో ఎవరికీ లేదు. కలిసివచ్చిన ఈ సమయాన్ని, సదవకాశాన్ని పోనీకూడదు. ఏదో పరిష్కారం కుదరాలి' అని.

"ఆఫీసుకు వేళైంది..." మధుసూదనం కదలబోయాడు.

"నేనూ ఈ రోజే జాయిన్ కావాలి. అనుకోకుండా ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేశారు"

మధుసూదనం ఆశ్చర్యంతో చూశాడు. ఇటు తనకు, అటు సరోజకు ఉన్న వూరి నుంచి ఇక్కడికి, ఒకేసారి ట్రాన్స్‌ఫర్ జరగటం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

"అంతా గందరగోళంగా వుంది నాకు. సరే పద" అని కదలబోతున్న మధుసూదనంతో "సాయంత్రం ఇక్కడే కన్పించండి ఐదింటికి. ఇంటికి వెళ్దాం" అంది సరోజ సజలాలైన కళ్లతో.

రెండడుగులు నడిచి వెనుదిరిగిన మధుసూదనానికి ఆమె కళ్లలో ఇంద్రధనస్సు కనిపించింది.

ఉమను చూసి కరిగిపోయిన మాతృ హృదయం, కుమార్‌ను చూసి ఆర్ద్రమైన పితృ హృదయం, వొండోరులను చూసి ఆనందంతో పొంగిపోయిన పసిహృదయాలూ, పై శాల్తీలనందర్నీ చూసి కళ్లొత్తుకున్న మరో స్త్రీహృదయం, అజ్ఞాతంగా అందరి హృదయాల్లోనూ చోటు చేసుకున్న రంగరాజమ్మ హృదయం వెన్నెలను చూసి వుప్పొంగిపోయాయి.

వెన్నెల తృప్తిగా నవ్వుకుంది. ●

వైర్ డాల్



తీగబొమ్మ


సుధారాణి

స్త్రీలు ఒకరోజుల్లో అరవైనాలుక్కి పించాలని ఎవరైనా గనుక అంటే నిజమే నేమోనని పిస్తుంది. చేతిలో శక్తి, బుద్ధి లోయుక్తి అవకాశమూ గనుక వుంటే చాలు, చేయలేనిది వుండదు.

గవ్వలతోను, పూసలతోను బొమ్మలు చేయడం మన యిళ్ళలో చాలామంది ఆడ వాళ్ళకు తెలుసు. ఇప్పుడీ కొత్తరకం తీగబొమ్మ (Wire Doll) చేసిచూడండి. మా రు చే సి న బొ మ్మ వినాకే ముద్దు వస్తుంది. ఈ బొమ్మ చేయడానికి కావలసినవి పెద్దఖర్చైనవేంకాదు. మూడు తీగముక్కలు, ఒక క్రరతల, కాస్త దూది, శరీరం రంగు నూలుదారం, కత్తిరింపుల్లో మిగిలిన గుడ్డముక్కలు— అంతే.

“∩” ఆకారంలో ఒకరెండు తీగలను వంచండి. ఒక భుజము చేతులుగానూ, రెండోది కాళ్ళుగానూ వస్తాయి. వాటి రెంటినీ మూడోతీగముక్కతో కట్టండి. మూడోతీగముక్క వెన్నుపాము అనుకో వచ్చు. ఆతీగపై చివర క్రరతలను అమర్చండి, ఇప్పటికి బొమ్మ అసి పంజరం తయారయి నట్టు లెక్క. ఇక ఆతీగ బొమ్మకు కండపట్టించాలి. దూదితో ఏఅవయవానికి ఆ ఆకారం వచ్చే లాగ దూదినిగట్టిగా, బిగువ గా చుట్టండి. అప్పటికి — బొమ్మ సగానికి పైగా అయినట్టె. తరువాత శరీరంరంగు దారంతో ఓపికగా ప్రతి అవయవము చుట్టూ రింగులు రింగులుగా చుట్టండి. ఒకదానిమీద ఒకటిపడకుండా, ఎక్కకుండా చూసుకుంటే చాలు. ఆతరు వాత తలకు కన్ను, ముక్కు, మూతిదిద్దండి. ఆడబొమ్మయితే జుట్టు జిగురుతో (క్లిక్ ఫిక్స్ గాని, గుడ్ఇయర్ ప్లయోబాండ్ కాని) అతికించండి. ఆతరువాత బొమ్మకి మీ ఓపికకొద్దీ దుస్తులు అలంకరించ వచ్చు. జరీ, చమ్కీలతో నగలుకుట్ట వచ్చు. అంతా అయ్యాక, కాళ్ళకు రింగులు పాదాలుగావించి ఒకమేకుతీపి పీఠానికి కొడితే బొమ్మ మీముందు నించుంటుంది. ఇది వైర్ తో చేసినబొమ్మ కనుక చేతులు, కాళ్ళూ, నడుమూ మన ఇష్టంవచ్చినట్లు వంగుతుంది. చేతుల భంగిమలు మనయిష్టం వచ్చినప్పుడల్లా మార్చు కోవచ్చు. ఇదే యీబొమ్మలో ప్రత్యేకత. పాలక్కర అనే క్కరతో యీ బొమ్మలు చేసి లక్క రంగులు పూస్తారు. ఆతరువాత వాటికి వార్నిష్ పూస్తారు.

మన పిల్లలకు మనంకొనే లక్క పిడతల మీది రంగులు యీ లక్కరంగులే. లక్కను కరిగించి అందులో జింక్ పౌడరు కలిపి ఆపాకం జీళ్ళ పాకంలా వచ్చినపుడు అందులో మనకి కావాల్సినరంగు కలిపితే ఆ లక్క ద్రవానికి ఆ రంగువస్తుంది. చల్లారాక అది కడ్డీలుగా చేయవచ్చు. లక్కపిడతలకు లక్కరంగు పట్టాలంటే ఆ పిడత గిరున తిరుగుతూవుండాలి. అలాంటి సాధనాలు యిళ్ళల్లో లేనివారు రాట్నానికి అమర్చి ఆబొమ్మగాని, లక్క పిడతగాని తిరుగు తూంటే లక్కరంగు కడ్డీని నొక్కి పట్టుకుంటే చక్కగా రంగుపడుతుంది. ఆతరువాత మొగలిపట్టను నొక్కిపట్టితే మెరుగు వస్తుంది.



తయారీ విధానం.



వైర్ డాల్ తీగబొమ్మ

ఇదొక నూతన గృహపరిశ్రమ. గృహిణులు చేస్తుంటారట. ఆ బొమ్మలను చుట్టుకొని (వెనక పరుసుగా వుండే లాగ) గ్రీటింగ్ కార్డులమీద అతికించి స్నేహితులకు పంపవచ్చు.

చిన్నచిన్న వైర్ డాల్స్ చేసికూడా కట్టి పంపవచ్చు. పెద్దలువాళ్ళు దెబ్బలాడరు. మైనంతో గానీ, మట్టితోగానీ చిన్నబొమ్మను చేసి దానిమీద ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పోస్తే, అది గట్టి కట్టి మూసగా తయారవు తుంది. ఆనక జమానలో పేపరుముద్దను పోస్తే, ఆనక తీస్తే మూసలోంచి బొమ్మ వస్తుంది. (పేపరుముద్ద 'పేపర్ మెష్' అని బజారులో దొరుకుతుంది) ఆనక ఆ బొమ్మకు రంగులు వేయొచ్చు. ఫోటోలో కనిపించే గ్రీటింగ్‌కార్డులలో యీ మూడు రకాల బొమ్మలూ వున్నాయి. ఇంకో ఫోటోలో మూడుబొమ్మలూ కూడా తీగబొమ్మలే!! వీరరా యింట్లో సునాయాసంగా చేయ గలరు. చేసి చూడండి.

ఇవన్నీ చెప్పినది అవి చేసే ఒకాయన. ఆయనపేరు రెడ్డిపల్లి సత్తిరాజు. అసలు వారు తణుకు—ప్రస్తుతం మద్రాసులో ఆయనకి యీరంగంలో విశేషానుభవం వుంది. పారిస్ కూడా యీ బొమ్మల్ని పంపుతున్నట్లు చెప్పారు. ఫోటోలో బొమ్మకి రంగువేస్తున్నది ఆయన. పక్కన లేచి దగ్గరున్నది ఆయన క్రిందపనివాడు.

సత్తిరాజుగారికి యిదిసొంత వ్యాపారము. తనవ్యాపారం తనకు తృప్తిగా కాలక్షేపంగా వుంటున్నారు. కొంతవరకు ఆనందం వుంది. లాభమూ వుంది.

ఇది వైర్ డాల్ సంగతి. ●

వనితాలోకం

చెల్లాయికి ప్రేమతో... 8

'పి. ఎస్'


చెల్లీ,

నువ్వు నన్ను అభినందిస్తూ వ్రాసిన ఉత్తరం చూసి చాలా సంతోషించాను. నేను ఆశించింది అదే. నీకో గమ్మత్తైన విషయం వ్రాయదల్చాను ఈ ఉత్తరంలో..

ఈమధ్యనేను ఒకరింటికి భోజనానికి వెళ్ళాము. పరిచయస్తులు.ఏదో మర్యాదకి పిలిచారు. సరేవెళ్ళాం. కాసేపు మాటామంతీ అయిన తరువాత భోజనాలకు పిలిచారు. వంటయింట్లోకి.....వంట ఇల్లు విశాలంగానే వుంది. ఒకమూలగా కుంపట్లు, వంటపాత్రలు, అలమరల్లో డబ్బాలు, గిన్నెలూ, గ్లాసులు, పరవాలేదు. నీట్‌గానే వుంది. గృహిణికూడా శుభ్రంగా వున్నది. అందంగా అలంకరించుకున్నది. ఇక ఆవిడ వడ్డన ప్రారంభించింది. ..... ఆవిడ వడ్డన విధానం మాత్రం నీకీఉత్తరం వ్రాయాలనిపించిందన్నమాట. పీటలమీద కూర్చున్నాం కనుక ఆవిడ వొంగి వడ్డించాలి. నిటారుగా నిలబడి పదార్థాన్ని మా కంచాలలోకి జారవిడవడం. అవి చిందడం ఒక్కొక్కసారి అవి చేతులమీదపడి కాలడం. "మీకు కూరవద్దుగా". అనేది ఆవిడ. ఒకవేళ కావాలనుకున్నా మొహమాటపడిపోయి "అక్కర్లేదండి"అన్నాను నేను.

ఆవిడ పులుసు వడ్డనవలన నా వేళ్ళు కాలి నాలుగు రోజులు బాధపడ్డాను. అరా కలితో ఇంటికి వచ్చి కాఫీపెట్టుక త్రాగానంటే నమ్మవు నువ్వు. కానీ ఆవిడ వడ్డన అలాంటిది. రయ్‌మని సుడిగాలిలా ఒకటి పూర్తిగా తినక ముందే రెండో 'ఐటమ్' పట్టుకుని వచ్చి నిలబడేది. ఆవిడపాపం నిలబడింది కదా అని నేను గబగబ తినడమో లేకపోతే ప్రక్కకి నెట్టడమో చేసే దాన్ని. ఆవిడ యిదేం పట్టించుకున్నట్టులేదు. తనపని తను పూర్తిచేసుకుని వెళ్ళేది. నాకు తాతయ్య చెప్పిన కథ జ్ఞాపకం వచ్చింది. ఒకావిడకి నలుగురు కోడళ్ళుండేవారట. ఒకావిడకి విస్తళ్ళు వేసేపని. ఒకావిడకి వడ్డించేపని. మరొకావిడకి విస్తళ్ళు తీసేపని. ఇంకొకావిడకి ఇంకొకపనీ అప్పగించిందట అత్తగారు. సరే నలుగురూ వారివారిపనులు గబగబ చేసుకు పోయారు అతిథులు భోజనం చేయకముందే. అలావుంది ఈవిడ వడ్డన. అసలు వంట చేయడం కన్న వడ్డించడమే ఒక ప్రత్యేకమైన కళ. కొందరు భోజనం పెడుతూంటే తినే వాళ్ళకి చాలాసిగ్గుగా భయంగా,ఇబ్బందిగా వుంటుంది. అలాంటప్పుడు ఏమీ తినలేంకూడా. మరికొందరు వడ్డిస్తూంటే మనకి తెలియకుండానే ఎక్కువ తింటాము. ఆనేర్పు వాళ్ళకుంటుంది. దగ్గరకూర్చుని ఆప్యాయంగా కొసరికొసరి వడ్డిస్తూ, కబుర్లు చెబుతూ వుంటారు కొందరు. మరికొందరు ఇదేదో 'విధి' అన్నట్లు తమవిధినిర్వహణలో లోపం రాకూడదన్నట్లు ఫార్మల్‌గా అడుగుతూ తమకేమీ పట్టనట్లు వడ్డిస్తారు. ఇంకా కొందరు, పైన చెప్పానే 'సుడిగాలి' గారి సంగతి, ఆవిడలా వడ్డిస్తారు. అందరికంటే 'సుడిగాలి' తోనే మరీ యిబ్బంది.

అతిథులకి సహజంగా మొహమాటం వుంటుంది. సిగ్గువుంటుంది. అసలు మనం వాళ్ళని భోజనానికంటూ పిలవడం అదేదో మొక్కుబడిలా ఇంత అన్నం పెట్టి సాగనంపడానికి కాదు. వాళ్ళతో సరదాగా కొంచెంసేపు కాలక్షేపం చేయడానికి గాని. వాళ్ళు రాగానే భోజనానికి సిద్ధం చేయడం, అవికాగానే వీడ్కోలు యివ్వడం ఎలాఉంటుందో ఊహించగలవా? అతిథుల మొహమాటం, సిగ్గు



న్యూయార్క్‌లోని 'ది మ్యూసియం ఆఫ్ మాడర్న్ ఆర్ట్స్' కొన్న శ్రీ ఎస్. వి రామారావుగారి చిత్రపటం. ఒక భారతీయుడిచిత్రం ఈ మ్యూజియం కొనటం ఇదే మొదటిసారి. కొనటానికి 8 మంది నిర్ణేతలు అంగీకరించాలి. శ్రీ రామారావుగారి వ్యాసం, బొమ్మలు కొన్ని ఇంతకుముందు ఆంధ్ర పత్రిక వారపత్రికలోవచ్చాయి,

కనిపెట్టి, కొంచెం చనువుతీసుకుని,హాస్య మాడి అయినాసరే కొసరి వడ్డించాలిగాని "మీకు కూరవద్దుగా", "మజ్జిగలోకి వచ్చారా"? లాంటి ప్రశ్నలు వేయకూడదు.

కొసరి వడ్డించమన్నాం కదా అని ప్లేట్లనిండా పదార్థాలు తీసుకొచ్చివాళ్ల పళ్లాలలో కుమ్మరించడం కాదు. వాళ్లు

చెల్లాయికి...

తినగలిగినంత వరకూ, నీట్‌గా, చక్కగా శుభ్రంగా వడ్డించ గలగాలి. పదార్థాలన్నింటినీ శుభ్రమైన చిన్నచిన్న గిన్నెల్లోకి తీసుకుని, అందులో గరిటవేసుకుని చక్కగా వంగి, నెమ్మదిగా, చిందకుండా, మీద పోయకుండా వెయ్యాలి.

వీలున్నంత వరకూ చేతులు పెట్టడం



తగ్గించాలి. పమిటకొంగు నడుంకి బిగిస్తే, అది ఎగిరి వాళ్ల మొహాలకి కొట్టుకోకుండా వుంటుంది. టేబిల్‌విూద అయితే ఈ ఇబ్బంది లుండవు. వండిన మసిగిన్నెలనే తీసుకుని వచ్చి ఆమసిని మన చేతులకీ నేలకీ పట్టించకుండా వేరే గిన్నెలలోకి తీసుకుంటే బాగుంటుంది. ఇప్పుడు మసి కాకుండానే వంట అయిపోతున్న దనుకో. అయినా గిన్నెలకి మరకలూ అవీ వుంటాయి. వాళ్లు ఏ ఐటమ్ తింటున్నారో కనిపెట్టి అదే వడ్డించాలి. అంతే కాని మరొకటి పట్టుకుని నిలబడకూడదు. నవ్వుతూ వడ్డించాలి. హాస్యమైనా చాలా సున్నితంగా వుండాలి. వ్యక్తిగత విమర్శలు, దూషణ భూషణలగా భోజనాల దగ్గర అసలు పనికి రావు. సరదా అయిన కబుర్లు, రోకాభి రామాయణం చెప్పుకోవాలి అంతే. కోపం, ద్వేషం, జుగుప్స కలిగించే విషయాల ప్రసక్తి తీసుకు రాకూడదు.

అనారోగ్యాలు, జబ్బులసంగతి అంతకన్న వద్దు. మన ఇంట్లో సభ్యులకి భోజనం పెడుతున్నప్పుడుకూడా ఇలాంటి సంగతులు ఎత్త కూడదు. భోజనాల దగ్గర మనకష్టసుఖాలు ఏకరువు పెట్టడం, మరొకరిమీద చాడీలు చెప్పడం, దెప్పడం సాధించడం మంచిది కానేకాదు. భోజనం పెట్టేనంతసేపూ, అతిధికీ గృహిణికీమధ్య ఎలాంటి వివాదాలున్నా ఆవిషయాన్ని యిద్దరూ మర్చి పోవాలి. ఎవరికైనా ఇష్టంగా, సంతోషంగా, ఓపికగా భోజనం పెట్టాలి.

ఫలానా ఆవిడంటే అపర "అన్నపూర్ణ" అనుకోకపోయినా ...వాలేదు గాని "అబ్బో! ఆవిడ చేతిభోజనం తింటె ఆరునెలలు చాలు" అనుకోకుండా వుంటేచాలు. గృహిణి శాంతస్వభావానికి ప్రతిరూపం. అంచేత ఎడ్డ న విషయంలో కూడా మన నేర్పును, ఓర్పును, చాతుర్యాన్ని ప్రదర్శించి అతిధులని మెప్పించాలిగాని వారికి విసుగు కలుగ చేయకూడదు. అవునంటావు కదూ!

నీ
అక్క.


పెరిగే జనాభా। తరిగే పంట। అదే అన్నదాత రైతు ఆవేదన।




అటు ఆకాశాన్ని, ఇటు భూమాతనీ హలానికి పొలానికి శక్తి నిమ్మంటున్నాడు.




దేవతలా రైతుని దీవించారు. దివ్యవరం ప్రసాదించారు।



అదే అదే క్రిషి రూప కల్పన। అన్నివిధాల రైతులకు ఆలంబన।



ఆ కన్నుల్లో ఆనంద దీపాలు। ఆ పొలాల్లో బంగారు కంకులు।



ఇది కథ కాదు, కలా కాదు, ముత్యం లాంటి నిజం। తగిన పరికరాలు లభిస్తే రైతు వీరయోధునిలా జాతినీ దేశాన్ని ఆదు కొంటాడు.

క్రిషి

పవర్ టిల్లర్

పంపు సెట్టు

రైతులకు వరాలు అవి వున్నచోట ధనలక్ష్మి ధాన్యలక్ష్మి తాండవిస్తాయి. రైతే జాతికి ఊత। క్రిషి రైతుకి చేయూత।

క్రిషి ఇంజన్స్ [ప్రై] లిమిటెడ్

రాష్ట్రపతిరోడ్ : : సికిందరాబాద్-3

ముద్ద మందార



భూపతి

(సీరియల్ ప్రారంభం)

"బాబూ :"

వెనక్కి తిరిగినవాడినల్లా ఉలిక్కి పడ్డాను.

"ఆ పువ్వు నాది బాబూ" అందామె.

ఇంతబతుకూ బతికి చివరికి పూవు దొంగగా ఒక ఆడపిల్ల చేతులో పట్టుబడిపోయాను. సిగ్గేసింది. అయినా "ఏదా" అన్నాను బింకంగా. "అవును బాబూ మా మావి చ్చాడు. జారిపడిపోయినట్టుంది" అంది. అవును. కళింగంమీద కూర్చుని, పావు గంట సేపటినుంచీ చూస్తూనే ఉన్నాను. వాళ్ళిద్దరూ గేదెలను కడిగి పాటలు పాడు కుని, కబుర్లు చెప్పుకుని, ఆనందంతో కేరింతాలు కొడుతూ వెళ్ళిపోయారు. ఇహ ఫరవాలేదని నెమ్మదిగా కళింగం దిగి, ఆ పువ్వు తీసుకున్నాను. నా ఖర్మ. ఆ పిల్ల వెనక్కి తిరిగి వచ్చింది. చేతిలో పువ్వు ముంచి, దృష్టి ఆమెమీదకు మళ్ళించి "ఏడీ: మీ మావ నిలా పిలు" అన్నాను. ఆపిల్ల పదడుగులు నడిచి చప్పట్లు చరిచి "మావా : బాబుగారు పిలుస్తున్నారు." అనరిచింది. వాడు పరుగున వచ్చి "దండాలు బాబూ" అంటూ నిలబడ్డాడు.

"నీపే రేమిట్రా" అన్నాను.

"రాములనండి బాబూ"

"నీపేరు ?"

"సివాచెలం"

కొరడాతో వీపున చరిచినట్టయింది. ఉలిక్కిపడ్డాను. వాళ్ళిద్దరూ ఆశ్చర్యపోయి ముఖాముఖాలు చూసుకున్నారు. చేతిలో

పువ్వు వణికింది. "ఈ మందారపువ్వు నాక్కావాలి. ఈ పది రూపాయలు తీసుకో" అంటూ జేబులోంచి పది రూపాయలు తీసి, వాడికి యిస్తూ, "తోటపని చేస్తూ మా తోటలో మీరిద్దరూ ఉండకూడదూ. చక్కగా పాక వోటి వేయిస్తాను." అన్నాను. వాళ్ళ ముఖంలో ఆనందం స్పష్టంగా కనిపించింది. రాములు చేతులు కట్టుకుని, "చిత్తం బాబూ, అంతకన్నా అదృష్టం ఏవుంది ?" అన్నాడు. నేను నవ్వి, "జీతం యిద్దరికీ చేర్చి వంద యిస్తాను. పాకలో ఉండచ్చు. భోజనం గూడా మాదే.... ఏవంటావే" అన్నాను.

"వందే !" అంది సింహాచలం గుండెమీద చెయ్యేసుకుంటూ.

"ఏం ? చాలవా ?" అన్నాను. సింహాచలం గమ్మున లెంపలు వేసుకుంటూ, "ఎక్కువ బాబూ" అంది. "రేప్పొద్దున్నే తమ దర్శనం చేసుకుంటాను." అంటూ రాములు చేతులు జోడించి "శలవు తీసుకుంటాం" అన్నాడు. "మంచిది" అన్నాను పువ్వు వంక చూస్తూ. ఇద్దరూ వెళ్ళి పోయారు.

చేతిలో ముద్ద మందార పువ్వు కేసి చూశాను.

నాలో ఏదో చెప్పలేనంత తృప్తి కలిగింది. సింహాచలం పేరున్నవారందరికీ వెయ్యేసి రూపాయలు బహుమతి యివ్వాలనిపించింది. నా వూహని నేనే మెచ్చుకుంటూ తిరిగి కళింగం మీదకు చేరాను. మనస్సులోకి ఏ వూహా రాకుండా, రానివ్వకుండా వో పావు గంట అలా పువ్వుకేసి ఏకాగ్రతతో చూచి ఆనక నిట్టూర్చి, "ఏకాగ్రత చాలా కష్టసాధ్యం" అనుకుంటూ కళింగం దిగి, కారు కేసి నడిచాను. కారు దగ్గర నిలబడ్డ వో కుర్రాడు "బాబూ ! కారు కావలా చేశాను. వో పైసా యిప్పించండి" అన్నాడు. నాకు వళ్ళు మండింది. "ఛీ .... వెధవా. పైసా లేదు. పాడూలేదు." పో అనరిచాను. వాడు భయపడి, పోయాడు.

మందారపువ్వు పది రూపాయలు పెట్టి కొనడానికి మనసొప్పింది కానీ, వాడికి పైసా అయినా యివ్వడానికి మనసొప్పలేదు. అది మానవత్వం కాబోలు. అయిఉంటుంది.

కారు రాక చూసి, రామయ్య గేటు తెరిచాడు. మందారపువ్వును పట్టుకుని దిగుతుంటే రామయ్య నాకేసి వింతగా చూశాడు. తిన్నగా నా గదిలోకి వెళ్ళి, టేబులుమీద పెట్టాను. మందారపువ్వు నాకేసి దీనంగా చూసింది.

చూసింది పువ్వుకాదు.

సింహాచలం.

అది గతం— అనవసరం కానిజోలనుకున్నాను.

స్నానంచేసి, భోజనాదులు ముగించి, భగవద్గీత చదువుతూ కూర్చున్నాను. భగవద్గీత వో ముక్క చదివినా, గంగాజలం వో గుక్కెడు తాగినా .... ఆ వ్యక్తికి చనిపోయాక స్వర్గం దక్కుతుందని వో సంస్కృతపద్యం అర్థం చెప్పింది. స్వర్గం లభించడం అంత తేలికా !!

కుర్చీలో వెనక్కు వాలాను మడత కుర్చీలో వెనక్కు వాల్లకుండా కూర్చునే వాళ్ళు బహు తక్కువ.

మళ్ళీ తల భగవద్గీతలో ముంచాను. వెంటనే ఆవులింతలు ప్రారంభించాయి. బాగుపడడానికి ఆవులింతలో అడ్డంకు అనే వారు నాన్నగారు. అనడానికిప్పుడాయన లేరు. ఆయన వయస్సులో యిప్పుడు ఉన్న నన్ను అనడానికి నాకు ఎవ్వరూ లేరు. భగవద్గీత మూసి పక్కమీద చేరాను.

ముద్దమందార !!

టేబులుమీది పువ్వులోంచి సింహాచలం నాకేసి జాలిగా చూసింది. మగతగా పట్టే నిద్దను గతం చెరుపుతోంది. నివారించడానికి నా శక్తి చాల్లేదు.

"—రోజులాగే ఆరోజు పొద్దున్నే సింహాచలం పనిలోకి వచ్చింది. గిన్నెలు తోమింది. ఇల్లు వూడ్చింది. కాఫీ కాచి నాకో గ్లాసిచ్చి, తనో గ్లాసు తీసుకుంది. కాఫీ వో చుక్క తాగి "చాలా బాగుంది అన్నాను." సింహాచలం కళ్లు ఆనందంతో వెలిగాయి. "మీ పెళ్లి ఎప్పుడు బాబూ" అంది నవ్వుతూ. "నీ పెళ్ల పుడే" అన్నాను. అంటూ దానికేసి చూశాను. సింహాచలం చూడ ముచ్చటగా సిగ్గుపడింది. దాని తల్లోంచి పువ్వు ... ముద్ద మందార పువ్వు జారి క్రింద పడింది. నేను గమ్మున కుర్చీలోంచి లేచి, ఆ పువ్వు తీసుకున్నాను. సింహాచలం కుడిచేతి చూపుడువేలు గడ్డం క్రింద నొక్కిపెట్టి నోరుజాపి, "హ్యాఁ! అది తల్లో పెట్టుకున్న పువ్వు. ఛీ ... మీ కెందు కది ?" అంది.

నేను మాట్లాడకుండా పువ్వుకేసి చూస్తూ, "కావాలి. అందుకనే కావాలి." అన్నాను. సింహాచలం చీత్కారం చేసి "కావాల్సొస్తే మంచిపూ తెస్తా. అదిట్టా ఇవ్వండి" అంది. నేను సింహాచలం కేసి జాలిగా చూశాను. అది దాని తలలోంచి పడిన పువ్వు గనుకే నా కంత యిష్టం అయ్యింది. ఆ సంగతి దానికేం తెలుసు !

"నీ తల్లోంచి పడ్డ వూవు గనుకే నాక్కావాలి. కొత్తది నా కెందుకు" అన్నాను పువ్వు వాసన చూస్తూ. మందారపువ్వు వాసన రాదు. అథవా వచ్చినా, అది వాసన క్రింద జమ కాదు. నా మాటలకు సింహాచలం సిగ్గుపడి, "పోండి బాబూ, మీకంతా ఏలాకోలవే" అంది. పువ్వు బల్లమీద పెట్టి సింహాచలం చుట్టూ నారెండు చేతులూ వేసి పొదివి పట్టుకుని "నీఅందం నీకు తెలీదు, మందారపువ్వు అందం నీతల్లో చూసేవరకూ నాకూ తెలీదు." అన్నాను. సింహాచలానికి నా మాటల్లో భావం బోధపడకపోయినా నవ్వేసి, "బాగుంది బాబూ" అంది. ఆపైన ఆమెను మాట్లాడనివ్వకుండా నా పెదిమలు ఆమె పెదిమలను మూసేసినాయి.

ఆరోజునుంచి సింహాచలం రోజూ నాకోసం వో మందారపువ్వు తెచ్చి యిచ్చేది. నేనా మందారపువ్వు ఆమె తల్లో పెట్టి, తలలో పువ్వు తీసి టేబులుమీద పెట్టుకునేవాణ్ణి.

ఆరోజునుంచి నాకు ముద్దమందార ఆరాధ్య దైవం.

* * *

మంచంమీద అటూ యిటూ కదిలాను. కళ్లు మంటలెక్కాయి. సూదులతో కళ్ల మీద గుచ్చినట్టు అనిపించింది. కళ్లు నులుపుకుని, తెరిచి చూశాను.

తెల్లవారింది. భళ్లున తెల్లవారింది.

ఒళ్లు విరుచుకుంటూ బల్లకేసిచూశాను. ఉలిక్కిపడ్డాను. రాత్రి టేబులు మీద పెట్టిన పువ్వు లేదు. నా శరీరం కోపంతో

వణికిపోయింది. రామయ్యను పిలిచి, పువ్వే దని గద్దించి అడిగాము. అతను నిలువునా వణికిపోతూ "వాడిలిపోతే .... పారే ...."

"నోర్మయ్" అనరిచి, "ఎక్కడ పారే శావో పోయి పట్టా." అన్నాను. రామయ్య పరుగున వెళ్ళి, పువ్వుతో తిరిగి వచ్చాడు. పువ్వు బల్లమీద పెడుతూ, "బాబూ తప్పయిపోయింది" అన్నాడు చేతులుజోడించి. నా హృదయం ద్రవించింది. నా తొందర పాటుకు సిగ్గు కలిగింది. పదిహేనేళ్ళ మంచి నమ్మకంగా, ఒక్క మాటకూడా పడకుండా పడుచుకుంటున్నవాడు పాపం !!

"పోన్లే రామయ్యా! బాధపడకు. మందార పువ్వు నేను పారెయ్యమంటేగాని ఎన్నడూ పారెయ్యకు .... ఎక్కడైనా నీకు కనిపిస్తే తెచ్చి బల్లమీద పెట్టు" అన్నాను. నాలో ఆవేశం వచ్చినట్టయింది. కళ్ళవెంట నీరు ధారగా కారింది.

రామయ్య భారంగా అడుగులు వేసు కుంటూ వెళ్ళిపోయాడు. నేను విట్టార్చి బాత్‌రూమ్ వైపు వెళ్ళాను. స్నానంచేసి, టిఫిను తిని, కాఫీ తాగి బయటకు వచ్చే వరికి రాములూ, సింహాచలం వచ్చి వాకిట్లో నిలబడి ఉన్నారు. నన్ను చూస్తూనే "దండాలు బాబూ" అన్నారు. మాటిచ్చిన ప్రకారం వాళ్ళ కన్ని సదుపాయాలూ చెప్పి, పాకవేయించుకోవాల్సిన ప్రదేశం చూపి, మేనేజరుతో ఆ విషయం చెప్పి, "ఈ మందార చెట్లను మాత్రం ప్రాణాలకన్నా ఎక్కువగా మీరు చూసుకోవాలి సుమా" అన్నాను.

"మీరు చెప్పాలా బాబూ. మందార పూవంటే దానికి పంచ ప్రాణాలూను" అన్నాడు రాములు. నా కది గిట్టలేదు. "మందార పువ్వు ఒక్కటయినా కోయ డానికి వీల్లేదు. రాలినవి రాలినట్టే రామ య్యకు యివ్వాలి" అన్నాను. వాళ్ళు అయో మయంగా నాకేసి చూసి ఒకళ్ల నొకళ్ళు చూసుకుంటూ, "అలాగే బాబూ! చిత్తం అన్నారు.

* * *

రోజంతా గడిచింది. జీవితంలో "మధ్యాహ్నకాలం" దాటాక అస్తమిస్తున్న

విషయం గ్రహించి, గతం గురించి కాల క్షేపం చేస్తే వచ్చే తృప్తి ... లేక వ్యధా... మరొకప్పుడు రాదన్నాడు ఒక జ్ఞాని.

రోజంతా గడిచి, అర్ధరాత్రి సమీ పించింది. మెలకువ వచ్చింది. కనుక పన్నెం డయ్యి ఉండాలి. నాలుక పిడచకట్టుక పోయింది. లేచి, మంచినీళ్లు తాగాను. దాహం తీరనేలేదు.

నా దాహాగ్ని నీటికి చల్లారేది కాదు. సిగరెట్టు వెలిగించాను. మనస్సు గతంలోకి లాగ నారంభించింది. అదుపులో పెట్టు కుంటే బాగుణ్ణు. పెట్టుకోడం మన చేతిలో లేదు. కాకపోయినా, గతం ఆలో చిస్తే వచ్చే నష్టం లేదు. దోమ తెరలో దూరి, తలగడ క్రింద మంచంలో ఉన్న అరలో దాగిన ఆల్బమ్ తీసుకుని కూర్చు న్నాను.

మొదటి పేజీ.

నేను ... బొమ్మ గుర్రంమీద ఎక్కి కూర్చున్నాను. పాపం .... మోసం తెలియని యని వయస్సు .... ఆ వయస్సులో మిగిలి ఉండిపోతె ... కానీ అది జరగదు. రెండో పేజీ తిప్పాను. బియ్యస్సీ పాసయినకొత్తలో సూటు వేసుకుని తీయించుకున్న ఫొటో... మూడో పేజీ... నేనూ, రాధా .... నాలుగో పేజీలో నేనూ రామం .... అయిదో పేజీలో నేనూ, సుశీలా, రామం.

ఆరో పేజీ !

తిప్పబోతున్న నా చేతి వేళ్ళు వణికాయి. వణికే చేతిని వణికే చేత్తో పట్టుకుని పేజీ తిరగేశాను.

సింహాచలం.

నా కళ్ళు నిశ్చలంగా ఆమెకేసిచూశాయి. నుదుట పట్టిన చెమట తుడుచు కున్నాను.

నోట్లో గడ్డిపరక పెట్టుకొని, నిష్క ల్మషమైన చక్కని ఆనందంతో కిలకి ల్లాడుతున్న సింహాచలం——మిలమిలమెరిసే ఆమె కళ్ళు ... నవయవ్వనం !

అదే నా కొంప తీసింది.

మరో సిగరెట్టు వెలిగించి గతంలోకి జారిపోయాను వద్దనుకుంటూనే .....

అది నా జీవితాన్ని మార్చిన విచిత్ర చరిత్ర.

"—అవి నేను గోపాలపురంలో ఉద్యో గంలో చేరిన కొత్త రోజులు. నేను చేసేది ప్రభుత్వ ఉద్యోగం. ఎక్కడికి వెళ్లమంటే అక్కడకు వెళ్లాలి. వైజాగ్ నుంచి నన్ను గోపాలపురం బదిలీ చేశారు. సముద్రపు ఒడ్డు ఎక్కడుంటే అక్కడికల్లా వెళ్ళ డమే నా ఉద్యోగం.

గోపాలపురంలోనే ఉన్నది ఓ సంవత్సరం కన్నా తక్కువే అయినా ఆ వూరు మాత్రం నా జీవితంలో చెరగని ముద్ర వేసుకు పోయింది.

విశాఖపట్టణం కన్నా గోపాల్‌పూర్ చాలా బాగుంటుందని మిత్రులు, నాతోటి ఉద్యో గులు నన్ను అభినందించి, అదృష్ట వంతుణ్ణి అన్నారు. వంట చేసుకుని తినే అలవాటుండటంవల్ల వంటసామానుతోన గోపాలపూర్ చేరాను. పాతిక రూపాయలకు లంకంత కొంప వచ్చింది. కొండెక్కినంత ఆనందించాను. నిజంగా అదృష్టవంతుణ్ణో అనిపించింది. ఆ వూళ్లో పెద్ద ప్రభుత్వ ఉద్యోగిని నేనే అవడంవల్ల హైస్కూలు హెడ్మాష్టరు ఇంటికి వచ్చి నన్ను పరా మర్శించి వెళ్ళారు. పోస్టుమాస్టరు రోడ్డు మీద కలిసి, తనను తాను పరిచయం చేసుకుని నా స్నేహాన్ని గాఢంగా వాంఛించి నట్టు తెలియజేశాడు.

ఒక్క వారం తిరిగేసరికి వూళ్ళో ఉన్న వాళ్లంతా నాకు చాలా పరిచయస్తు లైపోయారు. ఇరుగు పొరుగు పిల్లలు అస్తమానూ నా చుట్టూ చేరి "వాసు గారూ చేపలు పట్టి మీరేం చేస్తారు? అదేం ఉద్యోగం ? దానివల్ల మీకేం తెలు స్తుంది ?" అని కుతూహలమైన ప్రశ్నలు వేసేవాళ్ళు. నాకు పిల్లలతో కలయిక చాలా సరదా అవడం మూలాన్న తీరికయి నప్పుడల్లా చుట్టుపక్కల వాళ్ళను చేరదీసి అవీ యివీ కొనిపెట్టి, ఆకట్టుకుని కబుర్లు చెప్పి, చెప్పించుకునేవాణ్ణి.



దిన దినానికీ!..
రెక్సోనావల్ల
మీ చర్మ సౌందర్యం అతి
మనోహరంగా పెంపొందుతుంది
రెక్సోనా వాడుటవల్ల మీ చర్మ సౌందర్యం ప్రతిరోజూ కొత్త సొంపుగా వుంటుంది. రెక్సోనాలో నే సౌందర్యకారియైన ప్రత్యేక నూనెల మిశ్రమం 'కేడిల్' వున్నది. రెక్సోనాయే మీ కెంతో ప్రియమైన మనోల్లాసకరమగు పరిమళమును మీ శరీరంపై నిలిపియుంచుతుంది, రోజూ రెక్సోనా వాడండి.
Rexona
GOOD FOR YOUR SKIN
'కేడిల్'తో గూడిన
రెక్సోనా
మీ చర్మానికి
గుణకారి
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

పుష్పమందార

పోతోజా పొద్దున్నే స్నానంచేసి, నోటి కొచ్చిన సినిమా పాట పాడుకుంటూ బట్టలు మార్చుకుంటున్నాను. పక్కవాటా లోంచి వో కోమలకంఠం నా పాటకి చరణం అందుకుని పూర్తి చేసింది. నేనో క్షణం కొయ్యబారిపోయాను. ఇంటిగలవాళ్లకు ఆడ పిల్లలులేరు నాకు తెలిసినంతవరకూ. ఇక పాట నందుకున్న యీ కోమల కంఠ కోమలి ఎవరు !!

అవతలి కోమలి పాట హఠాత్తునాపేసింది. నేను యథాలాపంగా మళ్లీ పాడబోయి, పెద్దమనిషి తరహాగా ఉండదని వూరుకున్నాను. ఇంతలో వో ఆరేళ్లపిల్ల లోపలకు పరుగున వచ్చి, చుట్టూ చూసి, తల వూపి, వెనక్కు తిరిగి వెళ్లిపోయింది.

"పాపా! పాపా" అన్నాను నేను.

పాప ఆగింది.

"మాట, మాటిలారా" అన్నాను నెమ్మదిగా వచ్చింది. "నీపే రేమిటి" అనడుగుతూ బుగ్గమీద చిటికె వేశాను. ఆ పిల్ల మిల మిల్లాడే కళ్లను చక్రాల్లా పెద్దవిచేసి, తిప్పుతూ "నా పేరా .... మరి లత ... హేమలతన్నమాట" అంది. నిజంగా ఆ పాప హేమలతే! బంగారు ఛాయ, చక్కని కళ్లు. భగవంతుడు అందమంతా ఆడవాళ్లకే యిస్తున్నాడు. ఈ పక్షపాతం సృష్టిలోనే ఉంది.

పాప పారిపోయింది.

నేను అద్దం ముందు నిలబడి తల దువ్వుకో నారంభించాను. కోమలి కంఠం మళ్లీ మరింత మనోహరంగా వినిపించింది. నే నలాగే (ధ్రపిభవించేలోగా ఆగిపోయింది. తల దువ్వడు పూర్తిచేసి, భోజనానికి కూర్చున్నాను. ముగించేలోగా రెండు మూడు సార్లు నాలుగేసి అక్షరాల వరకూ పాట రూపంలో వినిపించాయి. చెయ్యి కడుక్కో డానికి పెరట్లోకి వెళ్లేసరికి మళ్లీ వినిపించింది. వెంటనే బాల్చీ తిరగేసి, దానిమీద నిలబడి, అవతల ఇంట్లోకి చూశాను. గోడవతల వారి పెరట్లో మల్లె పందిరి క్రింద వో అందమైనమ్మాయి గ్లాసులు కడుగుతూ పాడుతోంది.

ఇంతలో కాళ్ల క్రింద బాల్చీ టకటక లాడింది. అయినా తెగించి, అలానే నిలబడ్డాను. ఆమె లోపలకు వెళ్లిపోయింది. నే నుస్సూరుమంటూ బాల్చీ దిగాను. ఇంటి గలవా ళ్లింటికి వచ్చిన ఆ పిల్ల వాళ్లకి చుట్టమా, పక్కవా అనే విషయమై ఆలోచించుకుంటూ ఆఫీసుకి వెళ్లి, సాయంకాలానికి ఆఫీసునుంచి అదే విషయం మళ్లీ ఆలోచిస్తూ యింటికి చేరాను. బూట్లు విప్పుకుంటూండగా లత వో పళ్లెం పట్టుకువచ్చి "మా అత్తయ్యిమ్మంది" అంది.

"మీ అత్తయ్యెవరు ?" అన్నాను.


"మా అత్తయ్యా .... మరేం..." అంటూ తల పక్కింటికేసి తిప్పి కళ్లతో చూపించింది. "జానకమ్మగారా" అన్నాను. "అవును. మా అత్తయ్యే" అంది. నేను ఆ పళ్లెం అందుకోగానే లత పరుగున వెళ్లిపోయింది. పళ్లెంమీద మూత తీసి చూశాను. పులిహోర, బొబ్బట్లు, లడ్లు ....వోహో మంచి బేరం తగిలిందే అనుకుంటూ పళ్లెం ఖాళీచేసి వో చెంబుడు మంచినీళ్లు తాగాను. బట్టలు మార్చుకుని, ముఖం కడుక్కుని, తలుపు వేసి జానకమ్మగా రింటికి వెళ్లాను. వీధిలోనే ఆవిడ దర్శనమయ్యింది. "రా నాయనా" అందావిడ. ఆవూరు మొత్తం మీద నన్ను అండి అని పిలవని జంట జానికమ్మగారూ, వాళ్లాయనా.... అంతే.

"ఏమిటివాళ్ల విశేషం? దండిగా తగిలింది నాకు బేరం" అన్నాను కుర్చీలో కూర్చుంటూ. తన చేతి కసలు బొత్తిగా ఎముకే ఉండదని, పొట్టకి తిన్నది గాక పరులకు పెట్టినదే పుణ్యమని ఆవిడ ఉపన్యసించి, అనక, "మా మేనగోడలు పుట్టినరోజివాళ" అంది.

"ఎవరు లతా" అన్నాను.

"అవున్నాయనా" అందావిడ. "పెరట్లో పాటపాడి నమ్మాయి పుట్టినరోజా కాసం దుకు కించవ ద్దాను. ఇంతలో లత "అత్తయ్యా" అంటూ పరుగున వచ్చి నన్ను చూసి, ముచ్చటగా సిగ్గు పడింది.

"ఏయ్! లతా యిలారా" అన్నాను. దగ్గరగా వచ్చింది. రెండు చేతులతో కౌగిలిలో పట్టుకుని, "మరి నీ పుట్టిన రోజని చెప్పకుండా యిస్తే ఎలా" అన్నాను.



జాత కిలకిల నవ్వింది. "నా పుట్టినరోజు పొద్దున్నే అయిపోయింది. తలంటు కూడా అంటుకున్నాగా" అంది.

"వెరిగుడ్" అన్నాను. జానకమ్మగారు లోపలకు వెళ్ళి వో గ్లాసుడు కాఫీ తెచ్చి ఇచ్చింది. "ఎందుకండీ" అంటూనే ఆతిథ్యం పుచ్చుకుంటూ లేచి అందుకుని, "పాపం మీకు చాలా శ్రమ ఇచ్చాను" అన్నాను. ఆవిడ పొందాగా నవ్వింది. ఇంతా తిని ఏమీ మాట్లాడకుండా ఉంటే బాగుండదని, "ముట్టా లొచ్చా రప్పి కుంటాను" అన్నాను. "సరేనయ్యా! మా మేనగోడళ్ళు" అందావిడ. ఇంతలో లత మళ్ళీ వచ్చింది. వస్తూనే "బొబ్బట్లు చాలా బావున్నాయా" అనడిగింది నవ్వుగా నా కుర్చీకి దగ్గరగా వచ్చి నిల బడుతూ, "హాబ్బ... బ్రహ్మాండము.. చాలా బావున్నాయి. అన్నీ తినేశా ననుకో.... పళ్ళెం కూడా తినేద్దా మనుకున్నాను" అన్నాను. "ఎబ్బె! పళ్ళెం తింటా రేవిటి" అంది. "తినరు" అన్నాను. లత మళ్ళీ వెళ్ళిపోయింది. జానకమ్మగారు కూడా దివాన లేచి వెళ్ళిపోయింది. నా కళ్ళు ఆ కోమలిని వెతక నారంభించాయి. ఇంతలో చక్కని ఆకుపచ్చ చీర, పట్టు రవిక తొడుక్కున్న ఆమె పక్క గది లోంచి పెరట్లోకి వెళ్ళిపోయింది. నాకు [illegible]నుంది. ఆమె వాటం చూస్తే ఎక్కడికో వెళ్ళేలా ఉంది. బయట నిలబడితే చక్కగా చూడచ్చునిపించి, కుర్చీలోంచి లేచి, "అయితే నే వెళ్తానండీ" అన్నాను. "మంచిది నాయనా" అంటూ ఆవిడ బయటికి వచ్చి, "ఒక్కడివీ వండుకు తింటున్నావ్. ఏది నా [illegible] అవసరముంటే అడుగు" అంది. "అలాగేనండి" అంటూ బయటపడి, [illegible] వచ్చి వీధరుగుకు ఆనుకుని నిలబడ్డాను.

పది నిముషాల్లో అక్క 'ఆమె' రోడ్డు

ముద్దమందార

మీదకు వచ్చారు. చక్కని చామనచాయ.. నల్లత్రాచు వంటి జడ మూర్తీభవించిన స్త్రీమూర్తి లా ఆమె అతనితో నా ముందు నుంచి వెళ్ళిపోయింది. నేను అరుగు మీద కూలబడ్డాను. నాలో ఏదో అను భూతి కలిగింది. ఆమెను మరోసారి చూడాలనిపించింది. ఇంతలో వాళ్ళిద్దరూ మళ్ళీ వెనక్కు తిరిగారు. నేను లేచి నిల బడ్డాను. ఎరిగ్గా యింటి ముందువరకూ వచ్చారు ఆమె, "బావా! నే నిక్కడుంటా— నువ్వెళ్ళి రుమాలుపట్రా" అంటూ ఆగి పోయింది. లత తల త్రిప్పి లోపలకు వెళ్ళింది 'ఆమె' ఒంటరిగా రోడ్డుమీద నిలబడివుంది. ఆమెకేసి చూస్తున్న నా కళ్ళు—నాకేసి చూసిన ఆమె కళ్ళూ కలుసు కున్నాయి. నా గుండె ఝల్లుమంది. ఏక్షణం లో నవ్వింసేపు నాకేసి చూసి, ఆమె తల వాల్చు కుంది. ఇంతలో లత రుమాలు తీసుకు వచ్చింది. ఇద్దరూ వెళ్ళిపోయారు. వెళుతూ వెళుతూ ఆమె నాకేసి మరోసారి చూసి వెళ్ళిపోయింది. నేను నిట్టూరుస్తూ లోప లకువచ్చి కుర్చీలో కూలబడ్డాను.

మంచమెక్కాంవి లేచాను. చలిగాలి విప రీతం అయ్యింది. మరో సిగరెట్టు ముట్టిం చాను. పొడున్నిద్రకోసం. కమనీయమైన, సుమధురమైన స్మృతులను పోషుచేసుకోడం నా కిష్టంలేదు. సిగరెట్టు పొగ గాలిలో సుడులు తిరుగుతూ పోయింది. మరో దమ్ము లాగి సిగరెట్టుకేసి చూశాను. పెట్టెలోంచి తీసినప్పుడు అందంగా, పొడుగ్గా, గర్వంగా వున్న సిగరెట్టు నగానికి ..., అన అహం కారానికి తనే పశ్చాత్తాపపడుతున్నట్టుగా కనుపించింది. మరో దమ్ములాగి, సిగరెట్టు పారేశాను. మళ్ళీ మంచం చేరా.

(సశేషం)

వారఫలం

13-5-1966 శుక్రవారం మొదలు
19-5-1966 గురువారం వరకు.

మేషం : ఈవారం శుభా శుభ మిశ్రమంగా ఉంటుంది వారం ప్రారంభంలో అన్ని వ్యవహారాలు అనుకూలంగానే ఉంటాయిగాని వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది ఉద్యోగంలో వారం మధ్యలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగానేవున్నా, నిర్లక్ష్యం చేయడం తగదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి దైవ కార్యాలు నెరవేరుతాయి.

వృషభం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు యేవో ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయిగాని మీ వాక చక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు కొన్ని వ్యవహారాల్లో అధికవ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది వారాంతంలో మీ తాలూకు వస్తువు పోయే ప్రమాదం ఉంది ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి రాజకీయవ్యవహారాల్లో అనుకూలవార్తలను వింటారు కుటుంబ సంతోషం లభిస్తుంది

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు

మిథునం : గ్రహబలం అనుకూలంగావుంది. వృత్తిలో యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడంవలన కార్యభారం పెరిగినా, తుదకు అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలరు వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి కొన్ని వ్యవహారాల్లో మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. సంతానానికి సౌఖ్య సంతోషం లభిస్తాయి ఆరోగ్యం బాగానే ఉంటుంది

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

కర్కాటకం వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి వృత్తిలో సాటివారిపోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు వారం ప్రారంభంలో ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది శుభ కార్యాల విషయంలో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి

సింహం : పూర్తిగా నెరవేరేవరకు ఏ వ్యవహారాన్నీ నమ్మడానికి అవకాశంలేదు వృత్తిలో మీ ఎదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాల్లో సమయానికి మిత్రుల సహకారం లభిస్తుంది వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో యితరుల జోక్యంవలన నష్టంవస్తుంది ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉన్నా, శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికిరావు

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి అలంకార వస్తువులు కొంటారు

కన్య : వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును అధికారులవలన జరుగవలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యంవలన ఆలస్యం జరుగుతుంది వ్యాపారంలో ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం తగదు ఉద్యోగంలో ఎదుటివారిదే తప్పు అయినా, మీరే సర్దుకొని పోవలసివస్తుంది రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల అడావుడి పెరగగలదు దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది

స్త్రీలకు—ఉష్ణ సంబంధమైన అనారోగ్యంచేయవచ్చును. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు

తుల : మీ స్వంత వ్యవహారాలు బాగానేఉన్నా, కొంతమంది మిత్రులకు చికాకులు కలగడంవలన మీకు కూడా యిబ్బంది కలుగుతుంది వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది మీరు యిదివరకు జరిపిన వ్యవహారాలవలన యిప్పుడుఆర్థికంగా ఒత్తిడివస్తుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి ఉద్యోగంలో కొంతమంది వ్యక్తులు మీమీద దుష్ప్రచారం చేయగలరు విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం : వృత్తి వ్యాపారాల్లో కొంచెం శ్రమ కలిగినా, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు. వ్యాపారంలో మీకు నష్టం కలిగించడానికి యితరులు చేసే ప్రయత్నాలే మీకు లాభదాయకంగా మారగలవు భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగాచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన కొన్ని వ్యవహారాలను వాయిదా వేయవలసి వస్తుంది ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి

స్త్రీలకు—ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయడం తగదు బంధువులకు సహాయం చేస్తారు.

ధనుస్సు : కొన్నివ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందినికలిగిస్తుంది వృత్తిలో యిదివరకు చేజారిపోయిన అవకాశాలు కూడా తిరిగి లభించగలవు వ్యాపారంలో మీకు ముందుముందు ఉపయోగించగల వ్యక్తులను కలుసుకొంటారు సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి ఉద్యోగంలో సామాన్యమైన పనులకు కూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది మీ ఆరోగ్యం బాగానే ఉన్నా, సంతానానికి అనారోగ్యం చేయవచ్చును.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతోషకరమైనవార్తలను వింటారు.

మకరం : ఆదాయం మాట యెలాగఉన్నా, అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడంవలన అనవసరమైన బాధ్యతను వహించవలసివస్తుంది. అవసరానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. వ్యాపారరీత్యా చేసే ప్రయాణాలు ఫలించవు. స్థిరాస్తి వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలఎత్తవచ్చును. కుటుంబసంతోషం లభిస్తుంది మిత్రులకు సహాయం చేయగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రయాణాలో చనలు చేస్తారు దైవకార్యాలు నెరవేరుతాయి.

కుంభం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకుకూడా లాభదాయకంగా ఉంటాయి. వృత్తిలో సాటివారి పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు శుభ కార్యాల విషయంలో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలకు అనుకోని మార్పులు వస్తాయి శుభమూలంగా వ్యయం జరుగుతుంది.


మీనం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో వ్యయ ప్రయాసలకు గురి కావలసి వస్తుందికాని తరువాత అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. నూతన వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు ఉద్యోగంలో ప్రముఖ పాత్రను వహించగలరు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంఘ సేవికలకు మంచి సమయం.

—మహేష్ ●

హత్య

బి.పి.కరుణాకర్



సెలవురోజువస్తే ఏమీ తోచదు ఎంగేజ్‌మెంట్స్ ఏమీ లేకపోతే గదిలోకన్న ఆఫీసే నయం అనిపిస్తుంది కాలంగడవదు. పండుకుంటే నిద్రరావడంలేదు పెర్రీమేసన్ నవల తీశాను నాలుగు పేజీలు తిప్పేసరికి మెట్లమీద అలికిడైంది తలతిప్పేసరికి శిఖామణి గదిలోకి వచ్చాడు కుర్చీమంచం దగ్గరకులాగి కూర్చున్నాడు, ముందుకు వంగి.

"శ్రీనూ నాకో సహాయం చేసిపెట్టాలి" అన్నాడు.

పుస్తకంమూసి, "ఏమిటి?" అన్నాను.

శిఖామణి రెండు క్షణాలు తటపటాయించి ఎలా చెప్పాలో అర్థంకాక మౌనంగా ఉండిపోయాడు.

"చెప్పు" అన్నాను

"విస్కీ కావాలి" అన్నాడు.

ఉలిక్కిపడ్డాను.

లేచి కూర్చుని సిగిరెట్ వెలిగించాను.

"నిజం?"

"నిజం మనసు బాగాలేదు విస్కీయే కాదు మనస్సు కాసేపు ఈ లోకంనుండి తేలిపోవటానికి, ఏదోనా నన్ను ఇంటాక్సికేట్ చేసేది కావాలి." అన్నాడు.

పుస్తకం బల్లమీద పెట్టి రేడియో ఆన్ చేశాను కరెంటులేదు తిరిగి ఆఫ్ చేశాను. శిఖామణి కనీసం సిగిరెట్ ఐనా ముట్టుకోడు అటువంటివాడికి ఈ ఆలోచన ఎందుకు కలిగిందో నా కర్థం కావడంలేదు.

"ఇది హైద్రాబాద్‌కాదు ఇక్కడెలా దొరుకుతుంది" అన్నాను.

"ఎక్కడేనా సంపాయించాలి"

"శాంత దగ్గర్నుంచి ఉత్తరాలు రావడం లేదా?"

"కాదు. ఐ యామ్ లెస్ వరీడ్ ఎబౌట్ శాంత—ప్లీజ్, నా కోరిక కాదనకు."

"ఇంతకూ ఎక్కడేనా సంపాయించ మంటావ్. అంతేనా?"

శిఖామణి తల వూపి, "ఆ భారం నీది" అన్నాడు.

"ఎలా?"

"కాళిదాసు లేడూ?" అన్నాడు.

శిఖామణి పుస్తకం అటు వైపు చూస్తున్నాడు. సిగరెట్ వెలిగించాను శిఖామణి తలెత్తి సిగరెట్ పొగవంక చూస్తుండిపోయాడు ఫేన్ గాలికి పొగ తిరిగి తిరిగి మాయమైంది

మా ఆఫీసుతో కాళిదాసుకు పని ఉండటంవలన అందులో అతని పే ఎకౌంటు నేనే చూస్తుండంవలన కాళిదాసుతో నాకు పరిచయం అయింది కాళిదాసుకు ముప్ఫైఐదు సంవత్సరాలుంటాయి ఎనిమిది వందల పైచిలుకు అతని జీతం పెళ్ళికాలేదు అతను మా ఆఫీసుకు వచ్చినప్పుడల్లా నా డెస్క్ దగ్గరకువచ్చి చాల ఫ్రీగా మాట్లాడేవాడు. కాని డబ్బున్నవాళ్ళతో, పెద్దవాళ్ళతో మాట్లాడుతుండేప్పుడు ఎందుకో నేరం చేసినట్లు బాధపడేవాడిని. "నువ్వో మా క్వార్టర్స్‌కు వోసారి రాకూడదూ" అనేవాడు. 'వస్తానులెండి' అని చెప్పేవాణ్ణి కాని ఎప్పుడూ వెళ్ళాలనిపించలేదు. కాళిదాసుకు పర్మిట్ వుంది. ఆ సంగతి శిఖామణికి కూడా తెలుసు

గుడ్డలు మార్చుకుని సైకిలు తీసుకుని కాళిదాసు ఇంటికి బయలేరాను. సమయానికి కాళిదాసు ఇంట్లోనే ఉన్నాడు కాఫీ ఇచ్చాడు కొద్దిసేపు పిచ్చాపాటి మాట్లాడి అసలు నేను వచ్చిన సంగతి ఎలా వ్యక్తం చేయాలో అర్థంకాక సందిగ్ధంలో ఉండిపోయాను

కాళిదాసు ఏదో చెబుతున్నవాడల్లా ఆగి, నా ముఖంలోకి పరీక్షగా చూశాడు "ఏమిటి దీర్ఘాలోచంలో పడిపోయావు?" అన్నాడు

"అసలు—మీ దగ్గరకు ఎందుకు వచ్చానో చెప్పమంటారా?" అన్నాను

"చెప్పు" –

"నాకు విస్కీ కావాలి" అన్నాను ఆయన ముఖంలోకి పరీక్షగాచూస్తూ

కాళిదాసు పెద్దగా నవ్వి, "అంతేనా" అన్నాడు.

"అవును"

"చెడిపోతున్నావ్" అని కుర్చీలో చేరగిలబడి "ఏ మేడ్ కావాలి—ఫారెన్ స్టఫ్ ఆర్ ఇండియన్?" అన్నాడు.

"ఏది బావుంటుంది?"

"మునుపు ఎప్పుడూ త్రాగలేదా?"

"ఉహూ" తల అడ్డంగా ఆడించాను.

"అయితే త్రాగకు"

"రుచి చూద్దామని ఉంది—ఒక్కసారికి"

"అలవాటు కాకుంటే మంచిది. అలవాటై చస్తున్నాను—ఈ ఒక్కసారికే అంటున్నావు కాబట్టి ఇస్తాను రెండో సారంటే నావల్లకాదు సరేనా"

జేబులోంచి డబ్బుతీసి "ఏమవుతుంది?" అన్నాను

"ముందు ఆ రూపాయలు నీ జేబులో పెట్టుకో"

"చెప్పండి"

"చెబుతాగాని ముందు నీ డబ్బు నీ జేబులో ఉంచుకో"

డబ్బు జేబులో పెట్టుకున్నాను.

"నువ్వు పూర్తిగా చెడిపోతున్నావోయ్" అన్నాడు నవ్వుతూ

"తిరిగి ఎప్పుడు రమ్మంటారు?"

"రేపు సాయంత్రం రా" అన్నాడు.

"థాంక్స్" చెప్పి బైటకు వచ్చాను గదికి చేరేసరికి శిఖామణి గదిలోనే ఉన్నాడు చేతిలో సిగరెట్ ఉంది. బల్లమీద సిగరెట్ పేకెట్, అగ్గిపెట్టె ఉన్నాయి. ఆశ్చర్యంతో చాలాసేపటివరకు నానోటి వెంట మాట రాలేదు.

"ఏమిట్రా" అన్నాడు శిఖామణి

మంచంమీద కూర్చుని బూట్లు విప్పుకుంటుంటే నా ముందుకువచ్చి. కాయా పండా?" అన్నాడు.

"పండే"

"ఏది?"

"రేపు ఇస్తానన్నాడు"

"ఈరోజు కాదన్నమాట." శిఖామణి నీరుకారిపోయాడు

"అయినా మణీ—ఇదేమిట్రా—ఈ సిగరెట్లు, నాకేం అర్థంకావడంలేదు" అన్నాను శిఖామణి కళ్ళలోకి చూస్తూ.

శిఖామణి బాధగా నవ్వాడు చూపు తప్పించుకుని వెళ్ళి కుర్చీమీద కూర్చుని రేడియో ట్యూన్ చేశాడు. గరగర శబ్దం వినిపిస్తుంది.

ఆ మరుసటిరోజు సాయంత్రం ఆఫీసు నుండి సరాసరి కాళిదాసు ఇంటికివెళ్ళాను. కాళిదాసు అప్పుడే ఎక్కడికో బయల్దేరుతున్నాడు

"తీసుకువచ్చారా?" అడిగాను.

"అరే మర్చిపోయాను డోన్ట్ థింక్ అదర్‌వైస్ రేపు ఉదయాన్నేవచ్చి తీసుకువెళ్ళు. నేనున్నా లేకపోయినా ఇంట్లో కుర్రాడికి చెప్తాను" అన్నాడు

ఆ రాత్రి ప్రొద్దుపోయాక శిఖామణి గదికి చేరుకున్నాడు కళ్ళు ఎర్రగాఉన్నాయి. గుడ్డలు మాసిపోయి ఉన్నాయి గదిలోకి అడుగుపెడూనే "తీసుకువచ్చావా?" అన్నాడు

"రేపు" అన్నాను.

"ఎందుకేమిటి?"

"ఆయన మర్చిపోయాడట."

శిఖామణి గుడ్డలు మార్చుకుని మంచం మీద పడుకుని తెరచిఉన్న కిటికిలోగుండా బైటకు చూస్తుండిపోయాడు. చల్లటిగాలి వీస్తుంది

ఆఫీస్ మేన్యుల్‌లో నా తల మునకవుతుంటే,

"అరె శ్రీనూ" అన్నాడు శిఖామణి.

"ఆ"

"రేపు ఖచ్చితమేకద"

తలూపాను

రెండు క్షణాలు మౌనంగా ఉండి, "చచ్చిపోదామనిపిస్తుందిరా" అన్నాడు.

ఉలిక్కిపడాను.

ఆఫీసు మేన్యుల్ మూసి బల్లమీద పెట్టాను. సిగరెట్ వెలిగించి "దేనికి?" అడిగాను.

"ఈ ఉద్యోగం వదిలిపెట్టి, ఇక్కడ్నుంచి వెళ్ళిపోవాలనిపిస్తుంది. నిజం" అన్నాడు.

"ఏదో జరిగింది. మవ్వేదో ఫీలౌతువావు. చెప్పు ఏం జరిగింది?"

శిఖామణి పెదాలు కదిపి ఏదో చెప్పబోయి ఆగిపోయాడు రెండు చేతుల్తో ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడవసాగాడు.

ఆ మరుసటిరోజు ఉదయం కాళిదాసు

కింటికి వెళ్ళాను. నన్ను చూడగనే "సారీ మాస్టర్. నిన్న పనుల తొందరలో . సాయంత్రం ష్యూర్" అన్నాడు కాళిదాసు నా చేతిలో చేయివేసి సాయంత్రం కాళిదాసు ఇంటికి వెళ్ళాను కాళిదాసులేడు పని కుర్రాడిని అడిగితే తనకు తెలీదన్నాడు గదికి చేరుకునేసరికి శిఖామణి పంతుగా

హాత్

పండుకుని ఉన్నాడు బల్లమీద త్రీస్టార్స్ సీసా ఉంది.

నాలుగు రోజుల తర్వాతనుకుంటాను— ఆఫీసునుండి గదికి చేరేసరికి శిఖామణి బెడ్ ఖాళీగాఉంది. బల్లమీద ఓ చిన్న కాయితం,మడతలుపెట్టి పౌడరు డబ్బా క్రింద ఉంది ఆత్రంగా విప్పాను అక్షరాలు గిజి బిజిగా ఉన్నాయి.

శ్రీనూ!

చెప్పకుండా వెళ్ళిపోతున్నందుకు నన్ను క్షమిస్తా వనుకుదూ అనుకోకుండా జీవితాలు ఎందుకు మలుపు తిరిగిపోతుంటాయో నాకు అర్థం కావడంలేదు ముందు హైదరాబాద్ వెళ్ళి తర్వాత మా వూరు వెళ్తాను. తిరిగి వస్తానో రానో ఇప్పుడు చెప్పలేను...

క్రింద సంతకంలేదు పెన్ పాళీ చిట్లిపోయిన గీతలున్నాయి ఆ ఉత్తరాన్ని ఒకటికి నాలుగుసార్లు చదివాను శిఖామణి హఠాత్తుగా ఎందుకు వెళ్ళిపోవలసివచ్చిందో ఎంత ఆలోచించినా నా వూహకు అందలేదు.

రాత్రి తొమ్మిది గంటలవరకు గదిలో కూర్చున్నాను ఏమీ చేయలేకపోతున్నాను ఏమీ చేయకుండా ఉండ బుద్ధికావడం లేదు. నా ఆలోచనలో శిఖామణి మాటి మాటికి కదులుతున్నాడు. సూయిసైడ్ లాటి ఏకాంతాన్ని భరించలేకపోయాను. గదికి తాళంవేసి సినిమాకు బయల్దేరాను నే వెళ్ళేసరికి ఆట మొదలైంది టికెట్ తీసుకుని మేడ ఎక్కి ఓ మూల కూర్చున్నాను.

ఇంకో ఐదు నిమిషాలలో ఇంటర్వెల్ అనగా నా వెనకాలనుండి మాటలు చిన్నగా వినిపించసాగాయి

"నే నొకడికి హాత్ ఇచ్చాను" అంది ఓ మగ గొంతు.

"దేనికి" స్త్రీ గొంతు సన్నటి ప్రశ్న

"విస్కీ కావాలన్నాడు రేపు మాపు, ఇదో అంటూ తిప్పాను విసుగుపుట్టిరాలేదు"


నవ్వు.

గాజుల గలగల.

వెనకకు తిరిగిచూశాను.

లైట్లు వెలిగాయి

ఆవ్యక్తి కాళిదాసు ఆ క్షణం కాళిదాసు ఎంతో గంభీరంగా ఉండవచ్చు. కాని అతని ముఖంలో కత్తివేటుకు నెత్తురు చుక్కలేదు నేనందుకు నిరుత్తరుణ్ణి కాలేదు కాని, అతని ప్రక్కనవున్న స్త్రీ —శాంత ●



కమ్మని పరిమళముగల
శ్రేష్ఠమైన టాల్కు
పాండ్స్ డ్రీంఫ్లవర్ టాల్కం పౌడర్ వాడి
రోజంతా నిలిచే చల్లదనం, తాజా హాయి
పొందండి
Pond's
Dreamflower talc
స్నానం చేసిన తరువాత పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరు ఒంటినిండా జల్లుకొని చాలాసేపు నిలిచే తాజాతనాన్నీ, సువాసననూ పొందండి...అతి నాజూకైన సువాసనతో కూడిన యీ టాల్కం పౌడరు క్షణంలో చెమటను పీల్చి, ఏ వాతావరణంలోనైనా, రోజంతా ఆహ్లాదకరమైన చల్లదనాన్నీ, తాజాతనాన్నీ చేకూరుస్తుంది! ఇంటిల్లిపాదికీ యీ పౌడరు ఎంతో ఆదర్శమైనది.
Dreamflower talc
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ లో స్థాపితము)
JWT-P-4536



జరిగిన కథ

జీవితంపైనే విరక్తితో ఆత్మహత్య చేసుకోబోతున్న రాధను, రక్షిస్తాడు ఆ ఊరి డాక్టరు వేణు. వేణుకు తన దయనీయ జీవితగాథనంతా వినిపిస్తుంది రాధ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోతుంది స్కూలు ఫైనలు ప్యాసయిన రాధకు ఒక మంచి సంబంధమే అనుకుని, భాస్కరానికిచ్చి పెళ్లి చేస్తాడు అన్న ప్రకాశరావు. అనుకోని విధంగా ఒక ప్రమాదంలో భాస్కరం మరణిస్తాడు. రాధకు అన్నగారింట్లో కూడా ఆదరణ కరువవుతుంది కూతురుని గురించిన బెంగతోనే తల్లి శాంతమ్మ ప్రాణాలు విడుస్తుంది ఆంజనేయులు రాధపై అభాండాలను సృష్టిస్తాడు. రాధను తనవెంట తీసికెళ్లి ఉద్యోగం ఇప్పిస్తానని తీసుకెడుతుంది పార్వతి. వేణు తనను వివాహం చేసుకోవాలని కోరిన సంగతి పార్వతికి చెప్పుతుంది రాధ సంఘికోద్రేకానికిలోనై హద్దుల నతిక్రమిస్తారు రాధ, వేణు. భయపడాల్సిన అవసరంలేదనీ, తానామెను తప్పక వివాహం చేసుకుంటానని చెప్తాడు వేణు

8

రాత్రి భోజనాల దగ్గిర సావకాశంగా కబుర్లు మొదలు పెట్టాడు కృష్ణమూర్తి పాపం అతనికంతవరకు తమ్ముడితో మాట్లాడ్డానికి తీరుబడే కాలేదు

వేణు, కృష్ణమూర్తి, నలుగురు పిల్లలు భోజనాలకి కూర్చున్నారు వంటవాడు వడ్డన చేస్తుంటే, రుక్మిణి నేతిగిన్నె పట్టుకుని నిలబడింది

అన్నపూర్ణమ్మ రాత్రుల్లు భోజనంచేయటంలేదు. పళ్లో పాలో తీసుకుంటుంది అయినా, ఆవాళ ఆవిడ భోజనాల గదిలోకి వచ్చి పీటమీదకూర్చుంది. మాటల సందర్భంలో వేణు పెళ్లి ప్రసక్తవనకూడా పెద్దకొడుకుచేత చేయించు వచ్చునని.

తల్లి అంతర్యం గుర్తించి, "ఏరా ఎప్పుడువెళ్తాం అంటావు పిల్లల్నిచూసుకోడానికి. ఎందుకో ఇక్కడున్న రెండూ చూసుకుంటే అందులో నీకేది నచ్చుతుందో ఆలోచించుకోవచ్చు. సావిత్ర్రికి నాకు ఆడాక్టరుగారి సంబంధం అయితే బాగుంటుందని వుంది. అమ్మకీ, వదినకీ కూడ అదేయిష్టంగా వుంది. అయినా నువ్వు ఆలోచించుకో. వివరాలన్నీ అమ్మ చెప్పే వుంటుంది." అన్నాడు

"ఏదీ చెప్పనిసే నా ప్రయాణంపెని వచ్చాడు అపుడెందుకని నేనూ వూరుకున్నాను ఇప్పుడు నువ్వు చెప్పు అన్నీ ఆలోచించుకుని,మనకి ఫలానిది అనుకూలంగా వుంటుందనిమందే అనుకుంటే అదొక్కటే చూసుకోవచ్చు. లేకపోతే అన్నీచూసుకుని నిర్ణయించుకోవచ్చును."

"నేనిప్పుడే పిల్లల్ని చూడదలచుకోలేదు.మీరెవరికీ కబురుపంపించకండి అనవసరంగా." అన్నాడు వేణు తలొంచుకుని అన్నం కలుపుకుంటూ

అన్నపూర్ణమ్మ తెల్లబోయింది. కృష్ణమూర్తి భార్యమొఖంవంక చూశాడుఇదేవిటన్నట్టు. రుక్మిణి మందహాసం చేసింది ఆ రహస్యమేమిటో తనకి తెలిసిందన్నట్టు.

తరువాత సంభాషణేదో నామమాత్రంగా జరిగింది వేణుచెయ్యి కడుక్కుని లేచిపోయాడు కృష్ణమూర్తి భోజనంపూర్తయినా ఆవిషయం ఏమిటో తేల్చుకోవాలను కున్నట్టు అక్కడే కూర్చున్నాడు పిల్లలంతకుముందే లేచిపోయి ఏదోచదువు కుంటున్నారు

"ఏమిటమ్మాయి ఏడి ధోరణి? మనం అన్నివిధాలా ప్రాకాశకేనా అనేవట్టా దనుకున్నాను" అంది అన్నపూర్ణమ్మ ఆయోమయంగా రుక్మిణివంక చూస్తూ.

"ఏం లేదత్తయ్యా అతనిదృష్టిలో ఎవరో వున్నారేమో. మనం అది కనుక్కోకుండా ఈసంబంధంచూడు ఆ సంబంధం చూడు అంటూంటేఅతనికి చిరెత్తుకొస్తోంది. రేపో ఎపుడో మీరు నెమ్మదిగా అడగండి అతనే చెప్తాడు"

"పోనీ ఆసంగతైనా చెప్పొచ్చుగా మనమేంకాదంటామా? వాడిమాట" అన్నాడు కృష్ణమూర్తి చికాకుగా.......

అతనికి కోపంముక్కుమీదుంటుంది. హృదయం ఎంత నవనీతమో మాటలంత కర్కశంగా వుంటాయి. నవ్వుతూ మాట్లాడుతూనే చికాకు కోపం తెచ్చుకుంటాడు.

"ఏంకోపమో, ఏంలోకమో. అందులో మాత్రం తండ్రి పోలిక బాగ వచ్చింది. పాపం ఆఅమ్మాయికాబట్టి ఎక్కడా మాటపైకి వినబడనీయకుండా నర్దుకుపోతోంది" అంటూంది అన్నపూర్ణమ్మ ఎప్పుడూ ... .

"ఇప్పుడెళ్లి మీరేమీ అడక్కండి. అత్తయ్యాకనుక్కుంటారు నెమ్మదిగ" అని నర్దివేసేసింది రుక్మిణి

వరండాలో తన కోసం వేసిన పక్కమీద పడుకున్నాడు వేణు ఏదో ఆలోచిస్తూ.

కూజాతో నీళ్లు, గ్లాసుతీసుకొచ్చి అత్తగారి మంచందగ్గ రపెట్టి, "మీలమ్మతో ఏదో నా రహస్యం చెప్పాలనా ఇక్కడ చేరావు" అంటూ మరిదినోసారి హాస్యం చేసివెళ్లిపోయింది రుక్మిణి

పడుకున్న కొంచెంసేపటికి మెల్లిగా "అమ్మా" అన్నాడు వేణు

"ఏంబాబు, ఇంకానిద్దర పట్ట లే. అసలు కొంచెం తగిదూ వోరాత్రివేళ వెన్నంటు పట్టేసుకొస్తుంది అంత గాలుంటే." అంది దుప్పటి కప్పుకుంటూ.

వేణు లేచి పానుతక్కలోపెట్టి వచ్చి తల్లిమంచంమీద కూర్చున్నాడు

"నీకు కోడలుగా ఎలాంటిపిల్ల కావాలమ్మా." అన్నాడు ఉపోద్ఘాతంఏమీ లేకుండానే.

"నీకు తెలియదా? పిల్లబాగుండి బుద్ధి

మంతురాలే; మంచి సాంప్రదాయమైన కుటుంబంలో నుండి వచ్చి మన హోదాకు తగినదై వుండాలి ఆపైన నీకు యింకా చదువు సంగీతం కూడ కావాలేమో" అంది కొడుకు వంక చూసినవ్వుతూ.

"మీకందరికీ సమ్మతమైన అమ్మాయి నాకు అంగీకారం కాదంటే మానేస్తారా?".

"అదేం ప్రశ్న? అంత బలవంతంగా నీమెడకు కట్టేదాన్నయితే ఏనాడో చేసివుందును నీపెళ్ళి. సాంప్రదాయం, పరువు మర్యాదా హోదా అవన్నీ మేం చూసుకుంటాం. అవన్నీ అనుకూలంగా వున్న సంబంధాలే నీకు చెప్తున్నాం. నీకుపిల్ల సమ్మతం అయితే మాటయిద్దామని ఇదో ఇన్నాళ్ళూ ఆగాం"

"పోనీ నేనిష్ట పడిన అమ్మాయికి ఆపై వాటిలో కొన్ని లోపిస్తే మీకేమైనా అభ్యంతరం వుంటుందా?"

"నీమనస్సులో వున్నదేమిటో స్పష్టంగా చెప్పువేణూ. వదినిందాకనే అంది ఈ మాట. ఆఅమ్మాయి ఎవరోచెప్పు నేను నీమాట ఎప్పుడు కాదన్నాను లన్నాయి. అయినా పాపం నామాట కెప్పుడూ ఎదురు చెప్పడు. ఇంతకీ ఎవరా అమ్మాయి నీతో చదువుకున్నపిల్లా?" అంది నెమ్మదిగా లేచి కూర్చుంటూ.

"కాదమ్మా, ఈమధ్యనే పరిచయం అయింది. బాధామయ జీవితాన్నుండి విముక్తి పొందేవుడే శ్యంతో ఉత్సాహాతోడు తలపడుతున్న సమయంలో నేనామెను రక్షించాను. ఆమెకి తల్లి దండ్రీలేరు వాళ్ళన్నయ్యా ఒకసామాన్యమైన బడి పంతులు. మనఅంతస్తుకి ఎంతమాత్రం తూగలేరు"

"డబ్బుమాటకేం బాబూ నీకులన్ని విధాల అనుకూలమైన అమ్మాయి అయితే బీదలయింటి పిల్లయినా నాకభ్యంతరం లేదు కాని మిగతావిషయాలు .. కులం గోత్రం సాంప్రదాయం ఇవన్నీ ఆలోచించావా?


అసలామ్మాయికి ఆత్మహత్య చేసుకోవలసినంత కష్టాలేమొచ్చాయి. వాళ్ళన్నయ్య పెదపెత కట్నాలిచ్చి పెళ్ళిచెయ్యలేక పోయాడనా, లేక పోతే ఏమునలివాడికి వా కట్టబెడతానన్నాడనా—ఏమిటికారణం?"

"నీకు కావలసిన కులం గోత్రం సాంప్రదాయంఅన్నీకూడ మనకి తగినవే. ఎటొచ్చి నీకభ్యంతరం అంటూవుంటే అది ఆఅమ్మాయి విషయంలోనే. ఆమె వితంతువు" అన్నాడుతలవంచుకుని.

"వితంతువునా నువ్వు పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నావు." అంది అన్నపూర్ణమ్మ కరించి ఆశీర్వదిస్తావనే ఆశతోనే నేనింత దూరంవచ్చానమ్మా." అన్నాడు తల్లికళ్ళలోకి చూస్తూ.

"ఏమిటిదివేణూ? నాకు మతిపోతుంది నీమాటలు వింటూంటే కొన్నాళ్ళు భర్తతో కాపరం చేసిన పిల్లకి నువ్వెలా మాటయిచ్చావు? ఆసంబంధం చేసుకుంటే నలుగురిలో మనకెంత తలవంపులో ఆలోచించావా?

ప్రతిమనిషికి ఏవో సమస్యలు కష్టాలు



తన చెప్పంను తనె నమ్మలేనట్లు

"అవునమ్మా ఆమె తనజీవితచరిత్రంతా ఏమాత్రం దాపరికంలేకుండా చెప్పింది మూడుసంవత్సరాలు భర్తతో కాపురం చేసింది పాపం ఆమూడు సంవత్సరాలు నరకమే అనుభవించింది ఇక్కడ అన్న గారికి ఆమెలంటే అభిమానమేకాని,వదిన గారుఅనే అనేమాటలు, పెట్టే బాధలు పడలేక ప్రాణత్యాగానికి తలపడింది. నేనామెకిమాటఇచ్చేశానమ్మా. నువ్వుకూడఅంగీ

వురటూనేవుంటాయి. అవన్నీ మనం చక్కబరచగలము?

ఆఅమ్మాయిని ఆకష్టాలలో నుండి తప్పించాలనుకుంటే ఏదైనా శరణాలయంలో చేర్పించుకావలిస్తే కొంత డబ్బు సహాయం చెయ్యి అంతేకాని ఈ యింటికోడలిగా తీసుకొచ్చి మనవంశానికే అప్రతిష్ట తీసుకురాకునాయనా." అంది ప్రాధేయపూర్వకంగా బతిమాలుకుంటున్న ధోరణిలో.

"అలాంటి అప్రమాలలో చేర్పి

చాలిన అవసరం ఏమీలేదు మనం ఏదో ధర్మంచేసినట్లు యింతడబ్బు ఇచ్చినా ఆమె తీసుకోదు. ఆమెకి వ్యక్తిత్వం ఆత్మ గౌరవం వున్నాయి. చదువుకున్నది కూడ ఉద్యోగం చేసుకుని తన బ్రతుకు తాను బ్రతుక గలదు"

"అవును చదువుకున్నదీ బ్రతకనేర్చినదీ కనుకనే నీడబ్బు హోదా అందం చూసి వలవేసింది నువ్వాపిల్ల మత్తులో పడి, కనిపెంచిన తల్లిని ఆమె పరువు ప్రతిష్ఠల్ని నిర్లక్ష్యం చేస్తున్నావు నాకైతే నా అభిమానం గౌరవం అనేవి వుంటే నువ్వాపిల్లని మర్చిపో ఈవివాహానికి నేనెంత మాత్రం సమ్మతించలేను" అంది ఆవేశంతో వూగిపోతూ

కొడుకు ఇటువంటి అనుచితమైన కోరిక కోరాడేమిటా, అనే బాధ ఒకవైపు, కొడుకుతన చేతులలోనుండి జారిపోయి ఆ అప్రతిష్ఠపనికాస్తా చేసేస్తాడేమోననే భయం ఒకవైపు ఆమెని క్రుంగదీశాయి ఇంకమాట్లాడేశక్తి లేనట్లు అలాకళ్ళు మూసుకుని కూర్చుండిపోయింది కొద్ది క్షణాలు.

"నువ్వామెని గురించి అనుకుంటున్న దంతా పొరపాటేనమ్మా వివాహంచేసుకుంటానని నేనుమాట ఇచ్చినాకూడ, 'మీ అమ్మగారి అంగీకారం, ఆశీర్వాదంలేని

నిరీక్షణ

వివాహానికి నేనంగీకరించనని.' నిరాకరించింది అప్పుడే నీదగ్గరకు రావాలనుకున్నాను కాని శలవుదొరకలేదు అయినా నీకెలాంటి అభ్యంతరం వుండదని, నేనిచ్చిన మాట నిలబెట్టుకుంటావని ఆమెకి ఎన్నో ఆశలు కల్పించాను . .. ."

వేణు చెప్పేదిపూర్తికాకుండానే మధ్యలో అందుకుని," ఇంకనేం నా అంగీకారం ముఖ్యమని ఆ అమ్మాయే అందికదా అదేచెప్పు ఆ వూరు వెళ్ళి ఆమాటచెప్పడానికి మొహమాటంగా వుంటే, ఆవెధవ వుద్యోగానికి రాజీనామా ఇచ్చేసేయి ఇక్కడే ప్రాక్టీసు పెట్టుకుందువుగాని. ఇద్దరుకొడుకులు నాకళ్ళముందే వుంటారు. కావలిస్తే ఆఅమ్మాయి పేర నేనే వ్రాస్తాను ఈవివాహం జరగదని." అంది అన్నపూర్ణమ్మ

"లాభంలేదమ్మా. నీకొడుకు ఒక అమాయకురాలి జీవితం నాశనం చేసే దుర్మార్గుడుకావాలనిబలవంతం చేయకమ్మా పరువు ప్రతిష్ఠ, మమకారం బంధుత్వం, వీటన్నింటిని నిర్లక్ష్యం చేసైనా నా మాట నిలబెట్టుకుని నా ధర్మం నెరవేర్చుకునే శక్తి నాకు కలిగేలా ఆశీర్వదించమ్మా" అన్నాడు వ్యధితకంఠంతో.

పసిపిల వాడిలా రెండు చేతులతో తనను చుట్టేసి తలవంచుకుని నిద్రపోయింగా నిశ్శబ్దంగా రోదిస్తున్న కుమారుని చూసేసరికి ఆ మాతృహృదయం ద్రవించి పోయింది. అతనిమాటలవల్ల జరిగింది గ్రహించుకుంది.

చిన్నప్పటినుండి ఎంతో బుద్ధిమంతుడూ సచ్ఛీలుడుగా ఇంటా బయటా కూడ మంచి అనిపించుకున్న తన వేణు అలాంటి క్షణిక వేశానికీ, ఉద్రేకానికీ లోనవుతాడని ఆమె ఎప్పుడూ అనుకోలేదు. అయితేనేం, చేసినతప్పు ఒప్పుకుని, అది సరిదిద్దుకోడానికీ, తన మాట నిలుపుకోడానికి ధైర్యంగా నిలబడుతున్నాడు. అదే సరిఅయిన మార్గంగా తోచింది ఉత్తమ సంస్కారంగల ఆ యిల్లాలికి


"తెలిసింది నాయనా నువ్వు తొందరపడ్డావేమో. అయినా నీవల్ల ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగడానికి వీల్లేదు. ఎలాంటి ఆర్భాటం లేకుండా వివాహం జరిగిపోని, ఆ భగవంతుడు మిమ్మల్ని ఎల్లప్పుడూ కాపాడాలని నేనాశీర్వదిస్తున్నాను" అంది ప్రేమ పురస్సరంగా వేణు తల నిమురుతూ ఆమె కనుకొలకులలో రెండు అశ్రుబిందువులు నిలిచాయి. తృప్తికీ, అసంతృప్తికీ నిర్వచనం చెప్తూ

"జన్మ జన్మలకీ నువ్వే నాకు తల్లివి కావాలని నేనా భగవంతుడిని ప్రార్థిస్తున్నానమ్మా" అంటూ తల్లి రెండు పాదాలు కళ్ళకద్దుకుని వెళ్ళి తన మంచంమీద పడుకున్నాడు అతని హృదయం ఎంతో తేలికయి హాయి హాయిగా ఎగురుతూ ప్రియా సందర్శనార్థం పయనమైపోయింది.

* * *

గేటు తీసుకొని లోపలికి వస్తున్న పోస్టు బంట్రోతుని చూచి అంజి వరండాలోకి వచ్చాడు. ఒక కవరు అతని చేతిలోపెట్టి వెళ్ళిపోయాడు పోస్ట్మాన్.

పై అడ్రసు చూస్తూనే ఆశ్చర్య పోయాడు ఆంజనేయులు. "రాధకి ఉత్తరాలు వ్రాసే వారెవరున్నారు? అన్నట్టు పార్వతితో ఎవరో ఆవిడ స్నేహితురాలుందిగా.



నిరీక్షణ

ఆవిడ దగ్గరనుండి తరచు ఉత్తరాలు వస్తుంటాయని అక్కయ్య చెప్పింది. అయినా వాళ్ళిద్దరూ అస మాను ఏం వ్రాసుకుంటారో! ఏం వ్రాసుకుంటే నాకెందుకు, ఏ గంగలో దిగితే నాకెందుకు?" అనుకుంటూ రాధకి ఉత్తరం ఇవ్వడానికి లోపలికి వెళ్ళబోయినవాడల్లా, మళ్ళీ ఒక అనవసర కుతూహలం కలగడంతో అది విప్పి చదవడానికే నిశ్చయించుకున్నాడు.

తన గదిలోకి వెళ్ళి ఎవరూ రాకుండా తలుపులు కొంచెం దగ్గరగా వేసి నెమ్మదిగా ఉత్తరం విప్పాడు. కింద సంతకం చూస్తూనే అతనిలో ఆశ్చర్యం, ఆగ్రహం, ఆవేశం పొంగిపొర్లాయి.

"ఇన్నాళ్ళు వస్తున్న ఉత్తరాలన్నీ పార్వతి దగ్గరనుండే అని అక్కయ్యా బావ అనుకుంటున్నారు. ఇది ఇంట్లో వాళ్ళతో మహా పతివ్రతలా ఖబురు చెప్తూ ఊళ్ళో అందరితోటి స్నేహాలు చేస్తున్నట్టుంది. ఆవాళ్ళ కాస్త చనువుగా పలకరించబోయేసరికి నన్నెన్ని మాటలంది? నిజమే నన్ను మించిన ప్రియులు బోలెడంతమంది ఉండగా దాని కళ్ళకి నేను కనిపిస్తానా?" అనుకుంటూ ఉత్తరం చదవడం మొదలు పెట్టాడు.

రాధా,

నే నిక్కడికి వచ్చిన దగ్గరనుండీ నీకు ఉత్తరం వ్రాద్దామని అనుకుంటూనే అశ్రద్ధ చేశాను.

ఇక్కడికి వచ్చినరోజు రాత్రే అమ్మకి మన విషయం చెప్పాను. ఆవిడ ముందు అంగీకరించలేదు. చివరికి, నీకన్యాయం జరగడానికి వీలులేదని నిన్ను వివాహం చేసుకోడానికి అనుమతి ఇచ్చింది. ఆశీర్వదించింది. ఆరాత్రి దాదాపు పన్నెండు గంటలదాకా నేను అమ్మ మంచమీదే కూర్చుని ఖబుర్లు చెప్పాను. ఎలాగైతేనేం కోరిక నెరవేరింది కదాఅనే పట్టలేని ఉత్సాహంతో వెళ్ళి పడుకున్నాను.

తెల్లవారగట్ల అమ్మ మూలుగువిని తుళ్ళిపడి లేచివెళ్ళాను. వంటిమీద చెయ్యివేసిచూస్తే ఒళ్ళు కాలిపోతోంది. రెండుమూడుసార్లు తట్టి పిలిచానుకాని అసలు ఆవిడకి స్పృహ ఉన్నట్టే అనిపించలేదు భయం వేసి అన్నయ్యని పిలుచుకొచ్చాను వెంటనే డాక్టరుకి ఖబురువెళ్ళింది.

డాక్టరు వచ్చాడు. ఇంజక్షను మందుల్లో ఏమీ లోపంలేకుండానే జరిగాయి. ఎన్ని చేస్తే యేం, వళ్ళెరుగని జ్వరంతో వారం రోజులు తీసుకుని అమ్మ నిన్న ఉదయం మనల్ని వదిలి వెళ్ళిపోయింది.

నేను శలవుయింకొదిరోజులు పొడిగిస్తున్నాను. ఈ పదిరోజులు అయిపోయాక వస్తాను. నువ్వేమరేం బెంగారుపడకు. అమ్మ అనుమతి ఆశీర్వాదం మనకి ఉండనేఉన్నాయి. వచ్చాక అన్ని సంగతులు మాట్లాడుకుందాం.

నీ,

వేణు.

ఉత్తరం చదివిన ఆంజనేయులు తల పంకిస్తూ, "హాహా. పెద్ద గ్రంథమే జరిగిందన్నమాట" అనుకున్నాడు.

"వీడీ వూళ్ళోనే డాక్టరా, తల్లినడిగి రావడానికి వెళ్ళాడా. కొడుకిలాంటి అప్రాచ్యపు పని చేశాడని తెలిసి ఆ తల్లి కాస్తా గుండె పగిలి చచ్చిందన్నమాట.

ఏమో అనుకున్నాను. రాధ గొప్పవాడినే పట్టుకుంది మొత్తానికి. పది రోజుల్లో వాడొచ్చాక పెళ్ళి చేసుకుని హాయిగా చెట్టాపట్టా లేసుకుని వెళ్ళిపోతారా? అది అలా వెళ్ళిపోతూంటే చూస్తూ వూరుకోడానికి నేనేం అంత చేతకానివాడనా. అది నాకు చేసిన అవమానానికి నేను ప్రతీకారంచేసి తీరుతాను" అని నిశ్చయించుకున్నాడు.

(సశేషం)


కుసుమ-కోమలం
కుసుమం వంటి కోమలం, పూబంతి వంటి సౌందర్యం. హిమాలయా బుకే స్నో వల్ల మీ చర్మ సౌందర్యం అంత మనోహరం! దాని మృదులత మీ చర్మాన్ని మునుపటికంటె అతి కోమలంగా వుంచుతుంది... పట్టు వంటి కోమలం. పౌడర్‌ను ఎంతో చక్కగా అంటి యుంచుతుంది కూడా. ఆ పరిమళమేమో! కోమలం, సౌమ్యం, దివ్యం.
కుసుమం వంటి కోమలం, పూబంతి వంటి సౌందర్యం.....
Himalaya Bouquet Snow
Himalaya Bouquet Snow
...అట్టి మనోహరమైన చర్మసౌందర్యం కోసం
హిమాలయా బుకే స్నో
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన ఉత్పత్తి.

వాశిరాజు ప్రకాశం

సన్నీటి సీమల్లో కన్నీటి జల్లులు

2



యమున...!

మహా నగరాల్లో జీవయాత్ర చేయటం అంటే మహా సముద్రంలో ఎదురీదటంతో సమానం. ఎన్నో సుడిగుండాలు, తుఫానులు దాటుకొంటూ, అడపా తడపా తగిలే తిమింగిలాలను తప్పించుకొంటూ, సొరచేపలను వదిలించుకొంటూ, కాళ్ళకు చుట్టుకొని దేహమంతా అగమ్యం చేసే చిన్న చేపలను సంబాళిస్తూ, ముందుకు వెళ్ళగలిగేవారే, యిలాంటి మహానగరాల్లో ఉండగలుగుతారు.

మదరాసు కూడా అంతే.

ముఖ్యంగా, కొత్తగా వచ్చి అదృష్టాన్ని వెదుక్కొనే యమునలాంటి వారికి యీ నగరం కొత్తల్లో అందంగా కన్నులపండువగా కనిపించినా, రాను రాను యిది అగాధంలాగానే కనిపిస్తుంది. సినిమా ప్రపంచంలో ఉండేవారికి యీ సమస్య మరీ పెద్దది!

"కాలు కదిపితే ఖర్చు. దమ్మిడిలేనిది దమ్మిడీకి పనికిరాం" అంది యమున మాటల సందర్భంలో.


ఆ అమ్మాయి పరిస్థితి సరిగా అంతే అయింది. అనుకొన్నట్లు అవకాశాలా రాలేదు. కేవలం నలుగురూ తెలియటంతోనూ, నలుగురికీ తాను తెలియటంతోనూ సరిపోదు. అవకాశాలు రావాలి. అవకాశాలు వచ్చేవిధంగా పరిస్థితులను మలచుకోవటమేగాక, తనకు ఆ అర్హత వున్నదని నిరూపించుకోవాలి. అప్పటి వరకూ ?

ఉండటానికి యిల్లు ఒకటి ఉండాలి. 'ఇల్లు' అంటే నాలుగు పెంకులు, నాలుగు గోడలూ, రెండు తలుపులు వుంటే చాలదు తారలకు, కాబోయే తారలకు, అలాంటి యిళ్ళు పనికిరావు. వీళ్ళకు 'షో' ఎక్కువ. ప్రచారం ఎక్కువయేకొద్దీ వీళ్ళ యిళ్ళకు వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువవుతుంది. మన యింటికి నలుగురొస్తున్నారంటే, యింటిని శుభ్రంగా ఉంచుకోవాలి. ఆకర్షణీయంగా రూపొందించాలి. ఇదొక ఖర్చు.

ఇక, వచ్చే అతిథులకు, చేయవలసిన అతిథి మర్యాదలు! మన యింటికి ఒక మనిషి వచ్చాడంటే, పూరికనే పంపలేం!

కాని, యమున యీ స్థితిగతుల మేరకు తానుగా చేరుకోలేకపోయింది. అందరిలాగ అందమైన భవంతులో ఆ అమ్మాయి ఉండ(లే)దు. అందువలనే మదరాసునగరంలో ఒక మారుమూలన వుండే 'మురికివాడ'తో కొంత పరిశుభ్రంగా వుండే ఒక యింటిని అద్దెకు తీసికొంది. తనూ, తండ్రి, తల్లి, యిద్దరు చెల్లెళ్ళు అందులోనే ఉంటున్నారు.

ఇల్లు చాలా చిన్నది. ఉండటానికి



...చెల్లికి పాఠం!

రెండు చిన్న గదులు, చిన్నవరండా, చిన్న వంటిల్లుమాత్రం ఉన్నాయి. "ఈ భాగ్యానికే నెలకు నూరు రూపాయిలదాకా అద్దె యివ్వవలసివస్తోంది. మరీ, యిబ్బందిగా వుంది" అంది యమున ఒక సందర్భంలో.

ఇక ఆహారానికి ఎంతో ఖర్చు— భవిష్యత్తు మీద ఎక్కువ ఆశలు పెట్టుకొంటూ, విగ్రహాన్ని, (పర్సనాలిటీని) ఆకర్షణీయంగాను, సున్నితంగాను, నాజూకుగాను ఉంచుకోవాలంటే, ఆహారంలో ఎన్నో నియమాలు పాటించాలి.

"అందువల్లనే రోజుకు కేవలం పళ్ళు తింటానికే రెండు రూపాయిలదాకా అవుతున్నది. ఇక టాయ్‌లెట్ వస్తువులకు నెలకో పాతిక, ముప్పయి రూపాయిలవుతున్నది. డాన్సుమాస్టారికి కొంత, ట్యూషన్ చెప్పే మేష్టారికి కొంత, హిందీ నేర్పే మేష్టారికి కొంత......అన్నీ ఖర్చులే" అంది యమున ఎంతో నిరాశను వ్యక్తం చేస్తూ ?

అయితే, యీ డబ్బంతా ఎలా రావాలి?... అన్నది పెద్ద సమస్య.

మద్రాసుకు వచ్చేవారికి, సినిమాలో చేరే అమ్మాయిలకు ఆదాయం రక రకాలుగా ఉంటుంది!

యమునకూడా నెలకు 5 వందల రూపాయిలదాకా కావాలి, యింటి ఖర్చుకు.,

"ఈ డబ్బంతా మీకు ఎలా వస్తుందో చెప్పటానికి అభ్యంతరం ఏదయినావుందా'! అని అడిగాను....

ఆ అమ్మాయి దీనికి జవాబు చెప్పటానికి కొంత తటపటాయించింది. ఏం చెప్పాలి సమాధానం!

అవును ఆ అమ్మాయికి యీ డబ్బు ఎలా వస్తుంది? తాను దాదాపు నిరుద్యోగిని.ఆమె తండ్రి కూడా ఎక్కడా పనిచేయటలేదు. చెల్లెళ్ళు చిన్న పిల్లలు. ఇక, ఆయింటో ఆదాయం వచ్చే మార్గం ఏమిటి?

"నాకు డబ్బు యితరత్రా వస్తుందండీ. మా వూళ్లో మాకు కొద్దిగా పొలాలున్నాయి. మా చిన్నాన్నగారుకూడా బాగా ఉన్నవారు. నేను చిన్నతనంలో ఆయన చేతుల్లోనే పెరిగాను. నేనంటే ఆయనకు చాలాయిష్టం. ఆయన కొంత పంపుతుంటారు....." అని చెప్పింది యమున.

"మీరంటే చాలా యిష్టం ఉండవచ్చు. ఆయనమటుకు ఎంతకాలం అని పంపుతారు?......మరి, మీరేమీ సంపాదించటం లేదా.......?" అని అడిగాడు యీ విలేఖరి.

"నేనాండీ..... ముందే చెప్పానుగా. పెద్దగా ఏమీ సంపాదించటంలేదు..... మా యింటి ఖర్చులో పదోవంతుకూడా నేను సంపాదించలేకపోతున్నా...." అన్నది. యమున.

యమున తరచుగా వేషాలువేస్తుంది. కానిఆమె నిజమైన (ప్రజ్ఞ వెల్లడయ్యే వేషాలు రాలేదేమో?....

ఇక వీళ్లకు అవకాశాలు రావటం కూడా చాలా చిత్రంగా ఉంటాయి. ఒకో మారు పక్షపాతం, స్వార్థం యిక్కడ బాగా పని చేస్తాయి. చిన్నవారు వేసే వేషాల్లో కూడా రక రకాల తరగతులు ఉంటాయి.

అన్నింటికంటె తక్కువ తరగతివారికి రోజుకు ఐదు రూపాయి లిస్తారు. (మగవారికైతే మూడు రూపాయిలే!....)

పగలల్లా.....అంటే....ఒక కాల్‌షీట్ (12 గంటలు) వేళలో స్టూడియోలో కూర్చోనుండాలి. వీళ్లు కూర్చోటానికి కుర్చీలు—కనీసం చాపలు—కూడా ఉండవు. ముఖ్యంగా దర్బారు సీనులు, ప్రజాసందో



విధి పరిహసించిన తీరానా...!

[ఫొటోలు : ప్రభాకర్]


కాని, ఆమె వేసిన చిన్న వేషాలకు వచ్చే డబ్బు చాలా తక్కువ.

* * *

ఆమెకేకాదు. మదరాసులోవుంటూ, చిన్న వేషాలమీద బతికేవారికి వచ్చే డబ్బు చాలా తక్కువ. వీళ్లను "ఎక్స్ట్రా" లంటారు. ఇంకా మంచి భాషలో చెప్పాలంటే "జూనియర్ ఆర్టిస్టులు" అంటారు. జూనియర్ ఆర్టిస్టుల కొక సంఘంవుంది. కొత్తగా వచ్చినవారు, మొదటినుంచీ ఉన్నవారు కూడా యీ జూనియర్ ఆర్టిస్టుల సంఘంలో సభ్యులుగా ఉంటారన్న

హం సీనుల్లాంటివి వచ్చినపుడు దాదాపు వందమంది కావలిసివుంటుంది కాబట్టి ఎక్కడెక్కడినుంచో వీరందరినీ పట్టుకు వస్తారు.. మేకప్ డిపార్టుమెంట్‌లో పనిచేసే ఏ కుర్రాడో వీళ్లకు రంగేస్తాడు. ముఖానికి రంగు వేయగానే, "ఇక పోయి బయట కూర్చో" అని గద్దించటం జరుగుతుంది.


వీళ్లంతా స్టూడియో ఫ్లోర్ అయినా గడ్డిలోనే కూర్చుని కబుర్లు చెప్పుకొంటూ ఉంటారు. అవతల పెద్ద [illegible] కానే "హాయ్ తండి" అని ఎవరో 'పెద్ద' [illegible]







"ఆంధ్రసచిత్ర వారపత్రిక"లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4"×2", 4"×4" సైజులు ..... ఉంటాయి.



ఉత్తరాలు తెచ్చే ఆనందం ...!

పన్నీటి వీధుల్లో...

షూటింగుకు వెళుతారు అక్కడ సెట్సులో కూడా ఎంతో అవస్థ. ఇటుకాదు అటు అనీ, అటుకాదు ఇటు అనీ తరుముతుంటారు. ఏదో సత్రంలో భోజనాలు పడేసినట్లు వీళ్ల కక్కడా క్రింద మట్టిలో కూర్చోబెట్టి "అన్నాలు" పెడుతారు. వాళ్ల పని కాగానే, ఐదేసి రూపాయలు పారేసి "ఇహ పొండి" అంటారు.

* * *

ఇంత కష్టపడితే, ఈ స్త్రీలకి దిట్టంగా వచ్చేదేమిటి? ఐదు రూపాయిలురావు. ఇక సినిమా వేషాలు వచ్చి వీళ్లను ఏం మెరుగు పరచినట్లు?. నెలకు సరిగా ఇంత వస్తుందనే నియమంలేదు. ఇంతకాలం ఈ ఉద్యోగం ఉంటుందనే ఆశలేదు. పోల్చిచెప్పాలంటే కొన్ని జిల్లాల్లో ఉండే కూలీలకు ఎక్కువ ఆదాయం ఉంటుంది (కొన్ని పొగాకు గ్రేడింగ్ కంపెనీలో ఒక్కో కూలికి రోజుకు పదమూడు రూపాయలిస్తారు)

అదీ, ఇక్కడి భవిష్యత్ తారల పరిస్థితి! ఇంతకంటే కొంచెం పెద్దవేషం వేసేవారికి కొంచెం ఎక్కువ డబ్బులొస్తాయి... సినిమాల్లో మహారాణి దగ్గర 'వింజామర' పట్టుకొని నిలబడేవారికి 25 రూపాయిలిస్తారు కాని, ఆమాత్రం వేషం రావాలంటే, సవాలక్ష సిఫారసులు. సిఫారసు చేసేవారు ఆశించే ప్రతిఫలం ఏమయి వుంటుందో కూడా మనం వూహించుకోవచ్చు

* * *

యమునకు తనవూళ్లో వున్నది మకే త్రం అయినా, ఆ ఉన్నది 6 ఎకరాలేకావటం వలన అది ఎందుకూ చాలదు. దానిమీద వచ్చే ఆదాయం ఇంటి అద్దెకు చాలదు. అందువల్లనే తనూ ఎక్కువ సంపాదించాలని, తండ్రికి, తల్లికీ చేదోడు, వాదోడుగా ఉండాలని యమున తాపత్రయం.

అందుకే ఆ అమ్మాయి నాటకాలు వేసున్నది. అసలు ఆ అమ్మాయి ఈ సినిమారంగంలో కాలిడకముందు ఎంతో ఉత్సాహంతో నాటకాలు వేసుండేది. ఆరోజుల్లో ఆ అమ్మాయి పేరు సరోజిని. అప్పుడు స్టేజి నటి. ఇప్పుడు యమునని. ఆ అమ్మాయి వేసిన నాటకాలు చాలా ఉన్నాయి. దాదాపు 20 నాటకాల్లో వేసింది. ముఖ్య పాత్రలను, తెలుగు, అరవం, హిందీ డ్రామాల్లో వేశానని, వేర్వేరు ప్రాంతాలు పర్యటించానని ఆ అమ్మాయి చెప్పింది.

52 వ పేజీ చూడండి


మహాలక్ష్మీ మూవీస్ వారి...
భీమాంజనేయ యుద్ధం
కథ-కవిత: తాండ్ర సుబ్రహ్మణ్యం • పాటలు: సి.నారాయణరెడ్డి, ఆరుద్ర, రాజశ్రీ
సంగీతం: టి.వి.రాజు • కెమెరా: రామచంద్రరావు • కూర్పు: జి.డి.జోషి • కళ: కుదరవల్లి.
దర్శకత్వం: ఎస్.డి.లాల్
నిర్మాతలు: దోనేపూడి కృష్ణమూర్తి • టి.రామకోటేశ్వరరావు
VIJAYA



కొత్తతార సంధ్యారాణి

'తీరా బొంబాయి వెళ్ళేసరికి ఏమ యిందుకొన్నారు ఆ వేషానికి మరెవరినో తీసుకొన్నారటండీ? ఆమాట విన్న తరువాత, నా కెంతో యేడుపొచ్చింది." అన్నది సంధ్యారాణి, ఒకనాటి తన బొంబాయి ప్రయాణం ముచ్చట చెపుతూ!

కిశోర్ సాహు పిలుపు

ఆ అమ్మాయి ఆ రోజుల్లో బి.ఎస్.సి చదువుతుండేదట ఒకనాడు హిందీ దర్శకులు కిషోర్‌సాహు గారికి "హీరోయిన్‌లు" కావాలనే ప్రకటనను, ఆ అమ్మాయి ఏదో పేపర్ లో చూచిందట మరక్షణమే, గప్ చిప్‌గా నాన్నకూ, అమ్మకూ అయినా తెలియకుండానే, అందమైన ఫొటోలతో దరఖాస్తు పంపిందట దరఖాస్తు పెట్టిన వేళ, ఆ తలపుమనసుకు తట్టిన వేళ మంచిదికాబోలు, వారం తిరిగేసరికల్లా కిషోర్‌సాహుగారి దగ్గరనుంచి పిలు పొచ్చింది ఫలానారోజు రమ్మనమని! అంతవరకు బాగానేవుంది

కాని, ఏవో కొన్ని యిబ్బందులవల్ల ఆ అమ్మాయి ఆవేళకు బొంబాయి చేరలేక పోయిందట వేచివున్న అవకాశం జారిపోయిందట ..! ఇక ఎలాగూ సంధ్య రాదనుకొన్న నిశ్చయంతో, కిషోర్‌సాహు మరో అమ్మాయికి ఆ అవకాశం యిచ్చారట !

వూహించని అదృష్టం ఎట కేలకు వూహకైనా అందకుండా పోవటంతో, సంధ్యారాణి తన మనస్సును మరో అంశంమీద లగ్నం చేయలేకపోయింది హిందీసినిమా, కిశోర్ సాహు, బొంబాయి అంతా ఒక పగటి కలగా మారిపోయింది. కల కలగానేకల గానూ ఉండి పోతుందనే భయంతో ఆ అమ్మాయి కాలేజీనికూడా కొంతకాలం మరిచిపోయిందట

పలువురిలో నలుపురు

కాని, ఆ కల నిజమయేరోజులు రావటం, బాబూ మూవీస్‌వారికి కొత్తవారితో చిత్రాతీయాలనేఅభిప్రాయంరావటం రెండు ఒకేసారి జరిగాయి పలువురిలో నెగ్గిన నలుపురిలో సంధ్యారాణి కూడా ఒకరై కావటంతో, ఆ అమ్మాయి జీవిత గమనం లక్ష్యం వైపుకు మళ్ళింది

సినిమాలో చేరాలని, తానూ అలాగే ఆడాలని, అలాగే పాడాలని సంధ్యారాణికి చిన్నతనంలోనే వూహ కలిగిందట కొత్తలో "దేవదాసు"ను చూసి మురిసిపోయిందట

ఎలాగయితేనేం, తనకూ అంతో, అంతలో కొంతో అయేందుకు బాబూ మూవీస్‌వారు అవకాశం యిచ్చారు ఈ అవకాశం రాగానే గుంటూరులోని ఉమెన్స్ కళాశాలలో ఒకే మారు ట్రాన్స్‌ఫర్ సరిఫికేట్ పుచ్చుకొని సంధ్యారాణి బాబూమూవీస్ కాలేజీలో చేరింది అప్పటినుంచి కొత్త అధ్యాయం ప్రారంభమయింది. ఈ అధ్యాయానికి అధినేత బాబూమూవీస్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారే!

కాన్వెంట్ ...!

కళాభ్యాసం 'బాబూ మూవీస్'వారితో ఆరంభమయినా, విద్యాభ్యాసం అంతకు క్రితం విజయవాడ కాన్వెంట్‌లోనే ఆరంభమయిందట "కాన్వెంట్"లో ఆరవ తరగతివరకు చదువుకొన్న సంధ్య ప్రతి ఏడాదీ ఒక్కో తరగతి చదువుకో బుద్ధి కాలేదేమో—ఒకే



'తేనెమనసులు'తో సినిమారంగానికి పరిచయం...!

మీరు మెట్రిక్‌కు చదివి, దాని సాధించారు పి యు సి, బి ఎస్ సి లను గుంటూరు మహిళా కళాశాలలోనే ముగించారు

*   *   *

తేనెమనసులలో— మా పాఠకులకు యింకా గుర్తుండే ఉండాలి— సంధ్యవేసిన పాత్రపేరు 'సీత' అందమైన చెలికాణ్ణి పొందినా, ఆ చెలికాడు అమెరికా వెళ్లిన అనంతరం, ప్రియురాలికి కొంతకాలం దూరం కావటం జరుగుతుంది ఎట్టకేలకు అతగాణ్ణి తనవేపు తిప్పుకొన గలుగుతుంది సీత— ఉరఫ్ సంధ్యారాణి

"నాకు భయం"

"అయ్యబాబోయ్, సినిమా 'షూటింగ్' అనేసరికి మొదట్లో 'గుండె' మని భయం వేసింది. కెమెరాలో మన బొమ్మలు పడిపోతాయ్ కాబోసు" అనుకున్న సంధ్యారాణికి ఆ భయం, ఆ ఆశ్చర్యం మాయమవటానికి అట్టే సేపు పట్ట లేదు అందుకు వారి డైరెక్టరుగారి కృషి, ట్రుపదల కారణాలని కుమారి సంధ్యారాణిపలంటారు

"తేనెమనసులలో మీరు ప్రదర్శించిన నటనలో కొన్ని లోపాలున్నాయి. అవి మీకూ తెలుసా?"— ప్రశ్న

"తెలుసు నేనూ గమనించాను" —ఆ అమ్మాయి జవాబు

"వాటిని సరిదిద్దు కోటానికి, అంతకంటె ఉత్తమమైన నటన ప్రదర్శించటానికి మీరేమైనా కృషి చేశారా?"

"చేస్తున్నాను మంచి కృషే చేస్తున్నాను 'తేనె మనసులు' మా తొలి చిత్రం గనుక, కొద్ది లోపాలుండి ఉండవచ్చు వాటిని సహృదయతతో స్వీకరించిన తెలుగు ప్రేక్షకులకు నా ధన్యవాదాలు" అంటుంది సంధ్యారాణి

అదృష్టం పండాలి

సంధ్యారాణి అసలు సినిమా రంగానికే కొత్త ఇందులో ఎన్నో లోటుపాట్లున్నాయి అడుగడుగునా ప్రతిబంధకాలుంటాయి వీటికితోడు 'నటన' ఒక ముఖ్యావసరం. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని, ఒక లక్ష్యాన్ని, స్థిర యించుకొని, దాని మీదనే దృష్టి నికేంద్రీకరిస్తూ, ముందుకువెళ్తే సంధ్యారాణి ఒక మంచి నటి కావాలి! ఆరోజు ఎంత త్వరలోవస్తే, ఆదురి వారి అదృష్టం అంత త్వరలో పండుతుంది ఆయనకీర్తి చిరస్థాయి, విశ్వ లమూ అవుతుంది.

—ప్రకాశం



'తేనెమనసులు'కు అంజలీదేవి బహుమతి ప్రదానం



కన్నీటి జల్లులు

(42వ పేజీ తరువాయి)

మీ విశ్లేషణకి.

అవకాశాలు కొందరికి అసలు రావు. వచ్చిన అవకాశాలు కొందరికి పూర్తిగా రావు. అథవా వచ్చినా గాలి మేడలో, నీటి బుడగలో, ఎండమావులో అవుతాయి. అలాగే యమునను కూడా పెద్ద డైరెక్టర్లు కొందరు చూశారు. తమిళంలో ఒక సంస్థవారు ఆమెను మంచి పాత్రకే ఎన్నుకొన్నారు. ఆ చిత్రం 14 రీళ్లు పూర్తయింది. మిగతాది పూర్తి కావటానికి, యమున భవిష్యత్తుకూ అవినాభావ సంబంధం ఉన్నది సినిమాలమీదనే ఆశతో ఆ అమ్మాయి డ్రామాలలో నటించటం కూడా తగ్గించింది. తమిళం, హిందీ బాగా నేర్చుకొంటు న్నది.

* * *

అయితే, యిలాంటివారు ఎందరున్నారు?

ఈనాడు సినిమారంగం చుట్టూనే ఆశతో పరిభ్రమిస్తూ, ఉజ్జ్వల భవిష్యత్తు కోసం అర్రులుచాచి, కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తూవున్నవారు అసంఖ్యాకులు.

ఒక అంచనా ప్రకారం ప్రతి సంవత్సరమూ యీ నగరానికి 'సినిమా' అవకాశాల కోసంగాను దాదాపు 1000 మంది వస్తుంటారు. వీరిలో అధిక సంఖ్యాకులు తెలుగువారు, మలయాళీలు. ఈ 1000 మందిలో దాదాపు నాలుగు వందల మంది తెలుగువారు, మూడువందల మందిదాకా మలయాళీలు ఉంటారు. కన్నడులు మూరు కంటె ఉండరు. మిగిలినవారంతా తమిళులు.

ఇప్పుడు యిక్కడ ఉన్నవారు 12 వేల మంది కంటే ఎక్కువే. వీరిలో అందరూ అవకాశాలకోసమే ఎదురు చూస్తున్నా, వీరిలో ప్రతి మూడు వందల మందిలో 298 మందికి జీవనాధారం యిదే. మిగిలిన వారు శ్రీమంతులు. అసలేమీ చేయకపోయినా యీ శ్రీమంతుల బిడ్డలకు కాలం వెళ్లిపోతుంది.

ఇక యిలాంటి జీవితం గడిపే వారంతా కేవలం సినిమా వేషాల మీదనే బ్రతుకుతున్నారా? ఇది అసంభవం! 'స్వైరం' రాజ్యంచేసే యీ సినిమారాజ్యంలో వీరందరికీ 'సినిమా' అవకాశాలురావు. ప్రతి మూరు మందిలో 73 మంది దారితప్పిన జీవితాలను గడుపుతుంటారు. అయితే యీ 73 మంది తమ యిళ్ళవదనేవుంటే చాలా వరకు వీరికి యీ పరిస్థితి వచ్చివుండేది కాదు.

తతిమా 27 మందిలో నిజంగా గర్వించదగినవారున్నారు. ఈమధ్యనే ఒక సంఘటన విన్నాను. (తరువాత ధృవపరచుకొన్నాను కూడా.) ఒక అమ్మాయి సినిమాలో చాలా చిన్న వేషాలు వేస్తుంది. ఒకసారి కొంచెం పెద్ద వేషం వచ్చింది. ఆ వచ్చిన వేషం కూడా మరీ పెద్దదికాదు—దాసీవేషం! ఆ అమ్మాయి ఆ వేషం వేసింది. ఒకరోజుకు 25 రూపాయలొచ్చాయి. కాని, అకస్మాత్తుగా ఆ అమ్మాయి పెద్ద ఎక్స్‌షియన్ ఒకరి దృష్టిలో పడిందట. ఆయన ఆ అమ్మాయికి కబురంపారట(?). ఆ అమ్మాయి చెప్పిందట: "ఆ పని నన్ను చేయలేకనే కదా, యీ దాసీ వేషాలు వేయటం. క్షమించండి" అని సమాధానం చెప్పిందట.....తరువాత ఆ అమ్మాయి పరిస్థితి విచారిస్తే తెలిసింది. తల్లి, తండ్రి అసహాయులై యున్న ఆ ఇల్లు యావత్తు యీ అమ్మాయి సంపాదన మీదనే జీవించాలట.


* * *

ఇలా ఉంటాయ్ సినిమా ప్రపంచంలో వ్యవహారాలు. లోతుకు వెళితే, అన్నీ అతుకులు బొతుకులే.

* * *

కాని, యీ పరిస్థితులు సమస్యలుగా పరిణమించటానికి వీల్లేదు. అందువల్ల ఎందరి జీవితాలో నాశనమై పోతాయి. కొందరికి యీ సమస్యలకు పరిష్కారాలు సులభంగా లభిస్తాయి. యమునకూడా లభించాయి. వివరాలు వచ్చేవారం.

(సశేషం)


కథ, మాటలు, పాటలు:
పింగళి నాగేంద్రరావు
స్క్రీన్‌ప్లే: డి. చౌదరి
సంగీతం: పెండ్యాల
కళ: తోట
కెమేరా: యు. రాజగోపాల్
ఎడిటింగ్: మాణిక్యం
నృత్యం: ఎ.కె. చోప్రా
ప్రొడక్షన్: ఆర్. రంగరాజన్
శ్రీకాకుళ
ఆంధ్రమహావిష్ణు కథ
నిర్మాత:
దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి,
దర్శకత్వం:
ఎ.కె. శేఖర్
VIJAYA

పుస్తకాలు

తిమూర్ అతని దళమూ

రష్యన్ మూలం: శ్రీ ఆర్కాదీ గైదార్ తెలుగు అనువాదం: శ్రీ ఉప్పల లక్ష్మణరావు 84 పేజీలు. వెల: రు. 1—10 పై.లు. ప్రచురణ: ప్రగతి ప్రచురణాలయం, మాస్కో.

పిల్లలకోసం రూపొందించే నవలల్లో కార్యదీక్షను, అంకితభావాన్ని పెంపొందింపజేసే ప్రక్రియ అవసరం. తుంటరులు చేసే అల్లరి చేష్టలను అరికట్టడానికి మార్గాలను ఈ పుస్తకంలో చక్కగా సూచించారు. తిమూర్ దళము ఆకతాయి కొక్విన్ ముఠా చేసే అల్లరి చిల్లర పనులకు ఆటంకాలు కల్పించడం, దళమంతా కలసి కట్టుగా సంఘ క్షేమం కోసం పాటుబడటం కథలో చక్కగా చిత్రించారు. రచయిత. ఇలాంటి రచనలు పిల్లల లేత మనస్సులపై బాగా పని చేసి భావిలో వారిని ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దటానికి మార్గదర్శకాలు అవుతయి. అనువాదకుల తెలుగుసేత కూడా చక్కగా బాల బాలికలకు సులభంగా అర్థమయ్యే రీతిలో సాగింది. పుస్తకంలో కథను ఉదహరించే చిత్రాలు చక్కగా ఉన్నాయి. చక్కని కాగితంపై అందమైన ముద్రణ, ఆకర్షణీయమైన ముఖచిత్రం పుస్తకానికి మరింత అందాన్ని తెచ్చాయి.

మాయగుర్రం - మేటిగుర్రం

రష్యాదేశపు జానపదగాథ. పునః కథనం: శ్రీ ఎం. బులాతోవ్. అనువాదం: శ్రీ ఉప్పల లక్ష్మణరావు. చిత్రాలు: శ్రీ మాత్రివిన. 20 పేజీలు. వెల నలభై పైసలు. ప్రచురణ: ప్రగతి ప్రచురణాలయం, మాస్కో.

మన జానపద గాథలలోలాగే రాకుమార్తెను వివాహమాడటంకోసం ఓ సామాన్య యువకుడు మానవాతీతమైన అద్భుత శక్తుల సహాయంతో పోటీలో నెగ్గటం రష్యా జానపద గాథ 'మాయ గుర్రం మేటి గుర్రం'లో గమనించవచ్చు. అమాయకపేద యువకుడు ఇవానుష్క మాయ గుర్రాన్ని లొంగ తీసుకొని దాని సాయంతో కోట పై భాగంలో కిటికీవద్ద కూర్చున్న రాకుమారి వ్రజపు ఉంగరాన్ని స్వీకరిస్తూ ఎగిరి అందుకోడం, తర్వాత ఆమెకు వివాహం చేసుకోడం యిందులోని కథాంశం.

కథ చక్కగా, ఆసక్తికరంగా సాగింది. చక్కని కథా సంవిధానానికితోడు ఆకర్షణీయమైన రంగుల చిత్రాలు, అందమైన ముఖ చిత్రం పాఠకులను మరింత ఆకట్టుకోగలవనటంలో సందేహంలేదు. తెలుగుసేత కూడా చక్కని సరళిలో నడిచింది.

ఏడురంగుల పువ్వు

రష్యన్ మూలం: శ్రీ వలెంటిన్ కతాయెవ్. అనువాదం: శ్రీ ఉప్పల లక్ష్మణరావు, చిత్రాలు శ్రీ వి.లోసెవ్. ప్రచురణ: ప్రగతి ప్రచురణాలయం, మాస్కో. వెల: నలభై పైసలు. 24 పేజీలు.

బాలబాలికలకు పనికివచ్చే బొమ్మల పుస్తకాలను రష్యన్ భాషనుంచి తెనిగించి ఆంధ్రబాలబాలికలకు అందించడానికి ప్రగతి ప్రచురణాలయం చేస్తున్న ప్రయత్నంలో వెలువడిన కుసుమాల్లో ఒకటి ఈ "ఏడురంగుల పువ్వు". చిన్నపిల్లలుగా ఉన్నప్పుడే వారి మనస్సుల్లో ఆదర్శప్రాయమైన భావాలను ప్రవేశపెట్టాలి. అప్పుడే వారు భవిష్యత్తులో ఆదర్శ యువతీ యువకులుగా రూపొందటానికి అవకాశం బాగా ఉంటుంది. ఉన్నతమైన భావాలు, నిస్వార్థ గుణం పిల్లలకు మనస్సుల్లో నాటుకుపోలాచేయడానికి బాలసాహిత్యం చక్కని సాధనం. మంచి ఆదర్శాలను చాటే కథలు వినటం వల్ల, చదవటం వల్ల వారిమనస్సులో మంచి భావాలు ఆవిర్భవించి భావిలో ఆదర్శమూర్తులు కావడానికి అంకురార్పణ జరుగుతుంది. పిల్లలను బాగా ఆకర్షించడానికి కథను ఉదహరిస్తూ వేసిన రంగుల బొమ్మలు తోడ్పడతాయి. కథలో జేన్య సంపాదించుకున్న అద్భుతశక్తులు గల ఏడురంగుల పువ్వులోని ఆరు రెక్కలు తమాషాగా ఉపయోగించుకున్నా ఏడో దాన్ని అవిటివాడైన వీతకాలు బాగుచేయటానికి వినియోగిస్తుంది. పరోపకారబుద్ధిని పిల్లలలో పెంపొందించే విధంగా ఉందికథ. ముఖచిత్రం, లోపల కథనుదహరిస్తూ వేసిన రంగుల బొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నయి. ఇలాంటి పుస్తకాలు పిల్లల పఠనాసక్తిని, చిత్రకళపై ఆసురక్తిని పెంపొందింపడానికి కూడా ఉపయోగి పడ్తాయి.

— మాధవ్

అరబ్ అబ్జర్వర్ అండ్ ది స్క్రైబ్

మొహమ్మద్ హసనైన్ హైకల్ (?) — మార్సి సాద్ ఎల్—దిన్ (ముఖ్య) సంపాదకత్వంలో వెలువడిన అరబ్ 'అబ్జర్వర్ అండ్ ది స్క్రైబ్' యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విశేషాలన్నింటిని ప్రతిబింబించే వారపత్రిక. అరబ్ దేశాలపురోగతి, వివిధ రంగాల్లో ముందంజ వేయడానికి ఆయాదేశాలు చేస్తున్న కృషిని ఈపత్రిక చక్కగా వివరిస్తుంది. వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచ దేశాలతో అరబ్ రిపబ్లిక్ సంబంధ బాంధవ్యాలు చక్కగా విశదీకరింప బడినాయి. విషయాన్ని వివరంగా తెలిపే ఫోటోలతో చక్కని గెటప్‌తో అందమైన ముద్రణతో వెలువడిన అరబ్ అబ్జర్వర్ అండ్ ది స్క్రైబ్ 20.12.65—17.1 66—24. 1. 66 సంచికలు మాకార్యాలయం చేరినవి. దేశకాలపరిస్థితులను ప్రతిబింబించే రీతిలో రూపొందింపబడిన ఈపత్రిక పాఠకులకు మంచి సమాచారాన్ని అందిస్తుందనటంలో సందేహంలేదు.

జర్మనీ—వేదాస్ సెకండ్ హోం

ఆంగ్లం, రచన శ్రీ విల్ ఫ్రెడ్ నోల్. పుటలు: డెమీ 46. వెల తెలియదు. ప్రాప్తిస్థానం: కాన్సలేట్ జనరల్ కార్యాలయం, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, పోస్టుబాక్సు నంబరు 3759, మద్రాసు—2.

జర్మనీలో రెండు వారాల కొకసారి రేడియోలో సంస్కృతంలోను, వార్తా ప్రసారం చేయటం మొదలుపెట్టారని పత్రికలలో చదివి చాలమందికి ఆశ్చర్యం కలుగుతుంది. కాని, నిజానికి ఆశ్చర్యపడవలసిందేమీలేదు. పశ్చిమ దేశాలతో భారతదేశానికి సన్నిహితత్వం కలిగినప్పటినుంచి భారతీయసాహిత్యం —ముఖ్యంగా వైదిక, ఐతిహాసిక సాహిత్యం పాశ్చాత్య మేధావులనందరినీ ఆకర్షించింది; జర్మనీ ప్రజలను ముగ్ధులను చేసింది. వారు సంస్కృతాన్ని స్వీయభాషగా ప్రేమించసాగారు. 18, 19 శతాబ్దాల కవులు, తత్వవేత్తలు భారతీయ ఉపనిషదాది తత్వగ్రంథాలను, బౌద్ధ, జైన గ్రంథాలను అధ్యయనం చేయటమేకాక వాటిని అనుసరించి, అనువదించి రచనలు చేశారు. తులనాత్మక భాషాశాస్త్రం అభివృద్ధి చెందటంతో సంస్కృతం తక్కిన పాశ్చాత్య భాషల మూల భాషకు భిన్నం కాదనే సిద్ధాంత విశ్వాసాలు కలిగాయి. తర్వాత ఎంతో పరిశోధన, పెక్కు పుస్తకాల ప్రచురణ జరిగాయి. వేదాలు, లలిత విస్తరం వంటి అపూర్వ గ్రంథాలు ప్రచురించినందుకు మనం జర్మనీ వారికి ఎంతో కృతజ్ఞులమై ఉండకతప్పదు.

శ్రీ విల్ ఫ్రెడ్ నోల్ ఈ చిన్న పుస్తకంలో ఐదు ప్రకరణాలలో జర్మనీలో జరిగిన, జరుగుతున్న సంస్కృతాధ్యయన పరిశోధన గ్రంథ ప్రచురణలను వివరించారు. ఈయన వంగదేశ సంప్రదాయం అనుసరించడంవల్ల కాబోలు వాల్మీకికి బాలమీకి అని, నలోదయకు నలోదజ అని, సత్యవాన్‌కు సత్యావాహన్ అని వ్రాశారు.

ఈ పుస్తకం సంస్కృతాభిమానులకు, ముఖ్యంగా మనకు తప్పక ఆదరణీయం.


—టి. ఆర్.

జమీన్‌రైతు పరాభవ ఉగాది సంచిక

జమీన్‌రైతు పరాభవ ఉగాదిసంచిక మాకార్యాలయం చేరినది.

ఆకర్షణీయమైన ముఖచిత్రంతో చక్కని గెటప్, ముద్రణలతో వెలువడిన ఈసంచికలో చక్కని కథలు, వ్యాసాలు, గేయాలు, చిత్రపరిశ్రమకు సంబంధించిన వ్యాసాలు కార్టూన్‌లు, ఛాయా చిత్రాలు నిండుగా ఉన్నాయి.

154 పేజీలుగల ఈసంచిక వెల ఒకరూపాయి. కాపీలకు జమీన్‌రైతు కార్యాలయం, నెల్లూరుకు వ్రాయాలి.



అర్జంటు ఆఫీసుపని...కాని రామారావుకు తలనొప్పి
ఈ ఫైళ్ళన్నీ యీ రోజే పూర్తి చెయ్యాలి. నాకేమో తలనొప్పి విపరీతముగా వుంది.
ఇదిగో, రామారావ్, ఒక సారిడన్ వేసుకో. వెంటనే నీ తలనొప్పి మాయమవుతుంది. తరవాత హాయిగా పనిచేసుకోవచ్చు.
రామారావు ఒక సారిడన్ వేసుకొనును
తరువాత...
అద్భుతం! నా తలనొప్పి మటుమాయమైంది!
ఒకే ఒక సారిడన్ 'రోష్'
నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును
ఒకే ఒక సారిడన్ బిళ్ళ చాలును

న్యూఢిల్లీ లేఖ

(8 వ పేజీ తరువాయి

నాయి. బెంగాల్ వెలుపలి ప్రాంతాలలో నివసించటానికి యిష్టపడని—పాకిస్తాన్‌నుంచి వలస వచ్చిన—వారికి దండకారణ్యం రాత్రికి రాత్రే కొట్టి వేయబడి పునరావాసాలు కల్పించబడ్డాయి. ఈ విధానాలవల్ల ఈ జాతుల మార్పిడి ఏమైనా జరిగిందా? అలా జరిగినపక్షంలో వారికి పునరావాసాలు ఏవిధంగా కల్పించబడినయి?

న్యాయసూత్రాలకు సంబంధించిన సమస్యలకంటే మానవ సమస్యలకే ప్రాధాన్యత యివ్వాలి. మానవజాతికి సంబంధించిన సమస్యగా దాన్ని పరిశీలించినప్పుడే పరిష్కారం సాధ్యపడుతుంది. ఇండియన్ ఎడ్మినిస్ట్రేషన్ సర్వీస్‌లోని ప్రతి సభ్యుని ముఖ్యోద్దేశం కేంద్ర సచివాలయంలో చోటు చేసుకోవాలని. అలాకానిపక్షంలో ప్రభుత్వరంగంలోని ఏదో ఒక సంస్థలో స్థానం కల్పించుకోవాలని. అసలు ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఎన్ని దుష్ఫలితాలను సృష్టించిందన్నది కూడా ప్రశ్నించదగ్గ విషయం.

హిందూమత ప్రచార సంఘాలు ఈ ప్రాంతాలలో పని చేసిఉన్నట్లయితే అవి ఆ జాతులవారిని అంటరానివారినిగా తయారు చేయటంలో ఘన విజయాన్ని సాధించినయి. ఈ జాతులవారికి విద్యావకాశాలు కల్పించి, సంఘంలో వారికి ఉన్నతమైన స్థానాన్ని కల్పించటానికి ప్రయత్నించిన క్రిస్టియన్ సంఘాలు దూషణకు గురయినాయి. చివరికి మద్యనిషేధం విధానం ఎంత అసంతృప్తిని కలిగించిందన్న విషయం చెప్పటం కాంగ్రెస్ ఆదర్శాలలో మద్యనిషేధం ఒక భాగంగా ఉన్నంతకాలం సాధ్యం కాదు.

కీర్తిశేషులైన నెహ్రూ ఈ సమస్యను గురించి తీవ్రంగానే ఆలోచించారు. ఒకానొక సందర్భంలో మాట్లాడుతూ, "మనం వారి జీవిత ప్రమాణాన్ని, క్రమ శిక్షణను, రూపుమాపటంలో బాగా కృతకృత్యులం కాగలం. దానికి బదులుగా మనం వారికేమీ యివ్వలేము. వాళ్లన్నా, వాళ్ల ప్రజలన్నా సిగ్గు పడేట్లు చేసి, అసంతృప్తిని, దుఃఖాన్ని ప్రబలేట్లు చేయగలం" అన్నారు.

మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కులూలోయ దర్శించిన తర్వాత "ఈ లోయలోని ఆకర్షణీయమైన ప్రజలకు కొత్త జీవితాన్ని ప్రసాదించటం ఎలా?" అని తమను తామే ప్రశ్నించుకున్నారు.

ఈ జాతి ప్రజలలో భారతదేశం పై ప్రేమాభిమానాలు ఏర్పడేట్లు చేయటం నెహ్రూగారి ముఖ్యాశయం. అందుకే ఆయన వారి రక్షణకు ఒక విధానాన్ని సూచించారు. "బయటివారెవ్వరూ ఆ ప్రాంతాలలోని భూములను గానీ, అడవులనుగాని వారిని సంప్రదించకుండా ఆక్రమించుకోకూడదు. వారితో ఏ రకమైన ప్రమేయమూ కల్పించుకోకూడదు" అన్న నియమాన్ని పెట్టారు.

శ్రీయుతులు కృష్ణమీనన్, కె. డి. మాలవ్యాలు నెహ్రూగారి విధానాలను మార్చడానికి వీలేదని పెద్దగా నినాదాలు చేశారు. అయితే ఈ తెగలవారి విషయంలో నెహ్రూగారి విధానాల సంగతేమిటి? బెంగాల్‌లో శాంతి స్థాపనకు దేశీయ వ్యవహారాలమంత్రి హుటాహుటి కలకత్తా వెళ్ళారుకదా! అంత తంచనుగా ఆయన బస్తర్ వెళ్ళారా? వెళ్ళకపోతే ఎందుకు వెళ్ళ వెళ్ళలేదు? ●

ఫామిలీ ఇన్ హేపినెస్

"ఫామిలీ ఇన్‌హేపినెస్" ప్రచురణ : లండన్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మద్రాసు—43.

ఈ చిన్న పుస్తకం కుటుంబ నియంత్రణ సాధనాలు తయారుచేసే కంపెనీ ఒకటి ప్రచురించినది. కుటుంబ నియంత్రణ అవసరాన్ని మేధావులందరూ గుర్తిస్తారు కాని దానిని దేశం మొత్తం మీద ఆచరణకి తీసుకురావటం కష్టం. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ప్రయత్నాలు ఏమాత్రం చాలవనటంలో అతిశయోక్తి లేదు.

పై పుస్తకంలో జనాభా సంఖ్య ఎలా పెరిగిపోతున్నదో, దానిని అరికట్టే పద్ధతులేమిటో, ఈ పద్ధతుల అమలులో లండన్ రబ్బర్ కంపెనీ పాత్ర ఏమిటో టూకీగా చెప్పటం జరిగింది.

(ఓ. న.)

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambu chetty Street, Madras-1. Phones Editorial, 21747; Other depts : 29766. Chief Editor: S Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



కాంచన

అందమైన ముఖవర్చస్సునకు
ఎక్కువకాలం నిలిచే పరిమళమునకు

రెమి ®

టాల్కమ్ పౌడరు